

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**రాజధానిలో మరో ఆరు సంస్థలకు భూములు**

- గతంలో నాలుగింటికి ఇచ్చిన భూములపై మార్పులు
- రెండు సంస్థలకు ఇచ్చినవి రద్దు
- ఇప్పటివరకూ 74 సంస్థలకు భూకేటాయింపులు
- మంత్రి నారాయణ వెల్లడి

12

# పొలిటికల్ గవర్నెన్స్‌తోనే ప్రగతి

- ❑ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కదలాలి
- ❑ నియోజకవర్గాల బాధ్యత ఎమ్మెల్యేలు, ఎంపీలదే..
- ❑ యోగాడే స్ఫూర్తితో ముందుకు సాగుదాం
- ❑ మనందరి ఉమ్మడి టార్గెట్ 2029, 2047 కావాలి
- ❑ ఐఏఎస్‌లు 'బంగారు కుటుంబాలు'ను దత్తత తీసుకోవాలి
- ❑ 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

2





## మాట నిలబెట్టుకున్నాం!

- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదు
- వచ్చే నాలుగేళ్లలో అందరికీ ఇళ్లు ఖాయం
- వృద్ధి రేటులో అనూహ్య పెరుగుదల చూస్తున్నాం
- 'సుపరిపాలనలో తొలిఅడుగు' సభలో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- ప్రజాప్రతినిధులు, అధికారులతో తొలిసారి వినూత్న సదస్సు
- యోగాడే సక్సెస్ చేసిన అధికారులు, ఉద్యోగులకు సన్మానం

- వివరాలు 3,4లో...



## ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు

- ◆ రక్షణ రంగంలో భారీగా పెట్టుబడుల ఆకర్షణ
- ◆ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 4.0పై సీఎం సమీక్ష
- ◆ క్లస్టర్ల వారీగా ఆయా రంగాల పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు
- ◆ ఎంఎస్ఎంఈ ఉత్పత్తులకు నాణ్యత బెంచ్‌మార్క్, బ్రాండింగ్
- ◆ అధికారులకు దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు

6

## గెలిచింది కూటమికాదు... ప్రజలు!

- ❑ విధ్వంసపాలనపై ప్రజా తిరుగుబాటు
- ❑ 5ఏళ్లలో సాధించలేనిది ఏడాదిలోనే
- ❑ ఉద్యోగులే ప్రభుత్వానికి గుండెకాయ
- ❑ ప్రజలకు చేరువగా వెళ్లి సేవలందించండి
- ❑ సుపరిపాలన - తొలిఅడుగు సభలో మంత్రి నారా లోకేష్

5



## విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలి



- విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి
- తల్లులను గౌరవించాలి, ఇల్లు దాటే ముందు వారి ఆశీర్వాదం తీసుకోవాలి
- మనల్ని రక్షించే సైనికులను గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉంది
- ఇంకొల్లులో డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి లోకేష్
- నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో సైనిక్ స్కూల్ ఏర్పాటుచేయడం ఆనందంగా ఉందని వ్యాఖ్య

8

## ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతులకు నిధులు

- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రి లోకేష్ కృతజ్ఞతలు

7

## యోగాపైనా వైకాపా నిందలా?


జగన్ బాబా 40 దొంగల ముఠాను మించినోళ్లు ప్రపంచంలో లేరు. అందుకే -2014లో ఐక్యరాజ్య సమితిలోని 175 దేశాలు ఆమోదించిన 'అంతర్జాతీయ యోగా డే' తీర్మానం ఎందుకూ పనికిరానిదిగా కనిపిస్తోంది వాళ్ల కళ్లకు! అవినీతిలో గిన్నీస్‌ను మించిన రికార్డులు సృష్టించిన దొంగలముఠా కళ్లకు.. చంద్రబాబు పాలనలో గిన్నీస్ బుక్ రికార్డులు సాధించడం నచ్చడం లేదు. అవినీతి విషపుత్రిక సాక్షి అందుకు సాక్షి! శుభం పలకాల్సిన కార్యక్రమాలకూ అశుభాలు వల్లించడం అలవాటైన జగన్ బాబా 40 దొంగల ముఠా ఒక్క విషయం గుర్తెరగాలి -దుర్యోధనుడు నాశనమైందీ అసూయ ద్వేషాలతోనేనని.

3

చైతన్యరథం

# పొలిటికల్ గవర్నెన్స్‌తోనే ప్రగతి

అమరావతి (చైతన్య రథం): పొలిటికల్ గవర్నెన్స్ తోనే రాష్ట్రంలో నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇందుకోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వ యంతో పనిచేయాలని సూచించారు.యోగా డే స్ఫూర్తి తో హెల్దీ, వెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దామని, మనందరి ఉమ్మడి లక్ష్యం 2029, 2047 కావాలని పిలుపునిచ్చారు. ఐఏఎస్ అధికారులు 'బంగారు కుటుంబాలు'ను దత్తత తీసుకుని.. వాళ్ల ఉన్నతికి కృషి చేయాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లో 15శాతం వృద్ధి రేటు సాధించాలని పిలుపునిచ్చారు.నిర్దుష్ట లక్ష్యాలతో.. వినూత్నంగా ఆలోచిస్తేనే ఆశయాలు నెరవేరతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తైన సందర్భంగా సోమ వారం అమరావతి సచివాలయం సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'సుపరిపాలన తొలిఅడుగు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.



- అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కదలాలి
- నియోజకవర్గాల బాధ్యత ఎమ్మెల్యేలు, ఎంపీలదే..
- యోగాడే స్ఫూర్తితో ముందుకు సాగుదాం
- మనందరి ఉమ్మడి టార్గెట్ 2029, 2047 కావాలి
- ఐఏఎస్‌లు 'బంగారు కుటుంబాలు'ను దత్తత తీసుకోవాలి
- 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

## డబుల్ ఇంజిన్ సర్కార్ ఎలా ఉంటుందో చూపిస్తున్నాం

'స్వాతంత్ర్యం వచ్చి 2047నాటికి 100 ఏళ్లు పూర్తవుతుంది. అప్పటికి దేశ ముఖచిత్రాన్ని మార్చేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ వికసిత్ భారత్-2047 రూపొందించారు. మనం కూడా రాష్ట్రం కోసం స్వర్ణాంధ్ర విజన్-2047 రూపకల్పన చేశాం. ప్రజలు అధికారం ఇవ్వబట్టే ఈనాడు మనం ఇక్కడ సమావేశమయ్యాం. ఎన్నికల సమయంలో కూటమిని ప్రజలు ఆదరించి ఓట్లేయడంతో 94శాతం స్ట్రైక్ రేట్‌తో ఎన్డీయే విజయం సాధించింది. మాపై ప్రజలు పెట్టుకున్న నమ్మకంతో ఈ విజయం సాధ్యమైంది. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం, ప్రజాప్రతినిధులపై ఉంది. డబుల్ ఇంజిన్ సర్కారుతో ఎంత అభివృద్ధి జరుగుతుందో చేసి చూపిస్తున్నాం. కేంద్రం సహకారం లేకుంటే ఊపిరి కూడా పీల్చుకోలేని పరిస్థితి నెలకొంది. విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడుతామని, పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు ప్రజలకు మాటిచ్చాం. ఏడాదిలోనే అన్నీ చేశామని మేం చెప్పడం లేదు. కానీ ఊహించిన దానికంటే ఎక్కువే చేశాం.

నేను 4వసారి సీఎం అయ్యాను. పదవి నాకు కొత్త కాదు. కానీ క్లిష్టమైన సమయంలో ముఖ్యమంత్రి అయ్యాను. 1995లో కూడా ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా ఉండి జీతాలివ్వలేని పరిస్థితి ఉన్నా ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడిపించాను. 2014లో రాష్ట్ర విభజన జరిగి కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా లేదు. బస్సులో ఉండి పాలన చేసి 13.5 శాతం గ్రోత్‌రేట్ సాధించాం. మన ప్రయాణం ఎక్కడ ప్రారంభమైంది, ఇప్పటి వరకు ఏంచేశాం... ఇంకా ఏం చేస్తామో సమీక్షించుకోవడానికి 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## సమన్వయంతో మూడు పార్టీలు ముందుకు

ఓటు విభజన జరగకూడదని నేను, పవన్ కళ్యాణ్ చెప్పాం. గెలుపు మా కోసం కాదు, రాష్ట్ర భవిష్యత్ కోసమని పిలుపునిచ్చి టీడీపీ, జనసేన, బీజేపీ ముందుకెళ్లాయి. అధికారంలో మూడు పార్టీలు మిళత మైవున్నా ఎక్కడా సమస్యలు లేకుండా ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్నాం. దీనికి సహకారం అందిస్తో న్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి, కేంద్రానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నా. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తే ఏదైనా సాధ్యమవుతుంది. ప్రభుత్వ ఫలితాలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. మనపైవున్న బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలంటే నిత్యం కొత్త విషయాలను తెలుసుకోవాలి. ప్రజల సమస్యల్ని అధ్యయనం చేయాలి. వారి అభీష్టం మేర కు మనం పని చేయాలని అధికార యంత్రాంగాన్ని, ప్రజాప్రతినిధులను కోరుతున్నా' అని సీఎం ఉద్ఘాటించారు.

## ఐదేళ్లు మూడు ముక్కలాటాడారు!

'ప్రజలు పెట్టుకున్న ఆకాంక్షల నుంచి అభివృద్ధి దిశగా పయనిస్తున్నాం. కూటమి ప్రభుత్వంపై ప్రజల ఆశలు చాలా ఉన్నాయి. కానీ మనకు అనేక ఇబ్బం దులూ ఉన్నాయి.అయినప్పటికీ ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు ఎన్డీయే కూటమి పని చేస్తోంది. సూపర్-6తోపాటు మరికొన్ని ఎన్నికల హామీలిచ్చాం. వీటి అమలుపై సమీక్ష చేసుకుంటున్నాం. ఎన్నికల ముందు పార్టీలు హామీలిస్తాయి.అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం, అధికార యంత్రాంగంపై వాటిని అమలు చేసే బాధ్యత ఉంటుంది.దీన్నే 'పొలికటికల్ గవర్నెన్స్' అనేది. గత ప్రభుత్వం చేసిన విధ్వంసంవల్ల రాష్ట్రం నుంచి పెట్టుబడిదారులు వెళ్లిపోయారు. రాష్ట్రంపై పారిశ్రామికవేత్తల్లో నమ్మకం పోయింది. యువతకు ఉద్యోగాలు లేకుండా చేశారు. శాంతి భద్రతలు దెబ్బ తీశారు. మూడు రాజధానులంటూ ఐదేళ్లూ మూడు ముక్కలాడారు' అంటూ జగన్ పాలనలో సీఎం చంద్రబాబు విమర్శలు గుప్పించారు.

## సంపద సృష్టిస్తేనే ఖర్చు చేసే హక్కు

పోలవరం ప్రాజెక్టు పూర్తైతే చాలావరకు సమస్యలు పరిష్కారమవుతాయి. ఏపీకి చాలావరకు నీటి సమస్య తీరుతుంది. దక్షిణ భారతదేశంలో నీటి సౌలభ్యం అధికంగా ఉన్న రాష్ట్రం ఏపీ. నదులు అనుసంధానిస్తే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి డయాఫ్రం వాల్ కొట్టుకు పోయేలా చేసింది. రాష్ట్రంలో పాలన ఉందా? అనే అనుమానాన్ని కలిగించారు. ఎక్కడ చూసినా వేధింపు లు, అణగదొక్కే ధోరణిలే కనిపించాయి.పాలన ప్రజల కోసం చేయాలన్న ఆలోచనే నాటి పాలకులకు లేదు. ఒక ప్రణాళిక లేకుండా వ్యవహరించారు. రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారు. సంపద సృష్టించి ఆదాయం పెంచితే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టే అర్హత ఉంటుంది. ఆదాయం పెంచకుండా అప్పులు తెచ్చి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తానంటే ఎక్కడినుంచి డబ్బులు వస్తాయి.? ఆదాయాన్ని పెంచుకుని అభివృద్ధి చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలి. గత ప్రభుత్వం చేసిన అప్పులు చూసి 2022-2023లో అప్పులు చేసే అవకాశం లేదని నీతి ఆయోగ్ రిపోర్టు కూడా ఇచ్చింది. తెచ్చిన అప్పు లు చెల్లించాలి, అప్పులకు వడ్డీలు కట్టాలి... సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలి. అన్ని వ్యవస్థలనూ కుదేలు చేసి వెళ్లిపోయారు. ఒక్క మైనింగ్ శాఖలోనే రూ.10వేల కోట్ల ఆదాయం పోయింది. ఒప్పందం చేసుకున్న సోలార్ విద్యుత్‌ను వాడకపోవడంతో రూ.9 వేల కోట్లను అప్పనంగా చెల్లించాల్సి వచ్చింది. నిధుల్ని ఇబ్బడిముబ్బడిగా దారిమళ్లించారు. కేంద్ర పథకాలకు వచ్చే నిధులనూ మళ్లించారు. సంక్షేమం సాధికారత, పెట్టుబడుల సాధన, సంపద సృష్టి, ఆదాయం పెంచడం.. ఈ నాలుగింటిని సమానంగా తీసుకెళ్తేనే ఆర్థిక వ్యవస్థ మనుగడ సాధిస్తుంది. కేంద్రంలో నరేంద్ర మోదీ సుస్థిర ఆర్థిక వ్యవస్థకు నాంది పలికారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడంతో పాటు తలసరి ఆదాయాన్ని పెంచారు' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

## పట్టుదలతో పనిచేసి ప్రజలకు న్యాయం చేయాలి

అధికారంలోకి రాగానే 4 కీలక హామీలపై సంతకాలు చేశాను. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంతకం పెట్టాను. వీటికి పరీక్షలు కూడా జరుగుతున్నాయి. గత ప్రభుత్వం ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలేదు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేసి యాంటీ ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని తెచ్చాం. మాకు ప్రజలనుంచి వచ్చే వినతుల్లో 80శాతం రెవెన్యూకి సంబంధించినవే. పట్టుదలతో పని చేసి ఏడాదిలో అర్హులకు న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. పింఛన్లు దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా అందిస్తున్నాం. గత ప్రభుత్వం మూసేసిన అన్న క్యాంటీన్లను అధికారంలోకి రాగానే 203 ప్రారంభించాం. ఇప్పటివరకు 4 కోట్ల మందికిపైగా భోజనాలు అందించాం. రాష్ట్రానికి కేంద్రం సాయం అందిస్తోంది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్రం రూ.11,440 కోట్లు, రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్లు ఇచ్చింది. అమరావతి పనులు చేపట్టి రాజధానిని పట్టాలెక్కించాం. పోలవరానికి రూ.12,500 కోట్లు అందించింది. దీన్ని 2027కి పూర్తి చేసేలా లక్ష్యం విధించుకున్నాం. ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కులకు రూ.5 వేల కోట్లు ఇచ్చింది. విశాఖ రైల్వేజోన్ పనులు కూడా సాగుతున్నాయి' అని సీఎం చంద్రబాబు వివరించారు.





# మాట నిలబెట్టుకున్నాం!



- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదు
- వచ్చే నాలుగేళ్లలో అందరికీ ఇళ్లు ఖాయం
- వృద్ధి రేటులో అనూహ్య పెరుగుదల చూస్తున్నాం
- 'సుపరిపాలనలో తొలిఅడుగు' సభలో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- ప్రజాప్రతినిధులు, అధికారులతో తొలిసారి వినూత్న సదస్సు
- యోగాడే సక్సెస్ చేసిన అధికారులు, ఉద్యోగులకు సన్మానం

అమరావతి (చైతన్య రథం): 'ఎన్నికల ముందు.. ఎంతమంది పిల్లలున్నా తల్లికివందనం ఇస్తామని చెప్పాం. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ అందరికీ డబ్బులు వేశాం. మహిళలకు ఉచిత బస్సును ఆగస్టు 15నుంచి అమలు చేస్తాం. గౌడలకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చాం. మత్స్యకార సేవలో భాగంగా ఒక్కో కుటుంబానికి రూ.20 వేలు వేట నిషేధ భృతిని అందించాం. 90శాతం సబ్సీడీతో రైతులకు డ్రిప్ ఇస్తున్నాం. 20 లక్షల ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసేందుకు సంకల్పం తీసుకున్నాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నాం. 3 కిలోవాట్లకు బీసీలకు రూ.98 వేలు సబ్సీడీ ఇస్తున్నాం. దీన్ని పూర్తి చేసే బాధ్యత అధికారులు తీసుకోవాలి. చేనేతలకు మరమగ్గం ఉంటే 500 యూనిట్లు, మగ్గం ఉన్నవారికి 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. భోగాపురం విమానాశ్రయాన్ని శరవేగంగా పూర్తి చేస్తున్నాం. వచ్చే ఏడాదికి దీన్ని అందుబాటులోకి తెస్తాం. ఒకే ఏడాదిలో రూ.3,800 కోట్లతో హంద్రీనీవా పనులు చేపట్టాం. పోలవరం ఎడమ కాల్వను పూర్తి చేసి అనకాపల్లికి నీళ్లు అందిస్తాం. సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం. రాష్ట్రంలోని రోడ్లపై గుంతలు పూడ్చి పాత్ హోల్ ఫ్రీ రోడ్లుగా మార్చాం. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. 33 పెట్టుబడి పాలసీలు తీసుకొచ్చిన ఏకైక ప్రభుత్వం మన ఏపీయే. నియోజకవర్గాలకు పెట్టుబడులు తీసుకొచ్చే బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులు తీసుకోవాలి' అని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తైన సందర్భంగా సోమవారం అమరావతి సచివాలయం సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'సుపరిపాలన తొలిఅడుగు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

విజయవాడ, విశాఖపట్నంలో మెట్రో నిర్మాణానికి కేంద్రం కూడా ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వం 95 కేంద్ర ప్రాయోజిత పథకాలు రద్దు చేస్తే.. మనం అధికారంలోకి వచ్చాక 82 పథకాలు తిరిగి ప్రారంభించాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తీసుకొచ్చాం. పెట్టుబడిదారుల నుంచి ఏ అభ్యర్థన వచ్చినా ఆలస్యం చేయకుండా అనుమతులు ఇచ్చి ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. ల్యాండ్ రికార్డులను సరిచేయాలి. అర్హులకు న్యాయం జరిగేలా చూడాలి. ఎమ్మార్వోలు. ఆర్డీవోలు ఇక్కడే ఉన్నారు. దీన్ని కచ్చితంగా చేసి తీరాలి అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

### గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదు

'గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు ఇబ్బంది ఉండదు. తెలుగు రాష్ట్రాలు బాగుపడాలంటే గోదావరి నీళ్లను రెండు రాష్ట్రాలు వాడుకోవాలి. 3000 టీఎంసీ నీళ్లు వృధాగా సముద్రంలోకి పోతున్నాయి. ఇందులో కొంత మొత్తం వాడుకున్నా.. తెలుగు రాష్ట్రాలకు ఉపయోగకరంగా ఉంటుంది. ధాన్యం కొనుగోలును గతానికంటే పెంచాం. పాడి రైతులకు గోకుల్ షెడ్లు ఇచ్చాం. హంద్రీనీవా కోసం రూ.3800 కోట్లు ఖర్చు పెట్టాం. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల కోసం కొత్త పాలసీ తెచ్చాం. ఆక్వా రైతులకు పవర్ సబ్సిడీ ఇచ్చాం. అన్ని గ్రామాల్లో గ్రామసభలు పెట్టిన ఘనత పవన్ కళ్యాణ్‌కు దక్కింది. అన్ని స్కూళ్లల్లో మెగా పేరెంట్ టీచర్ల మీటింగులు పెట్టారు మంత్రి నారా లోకేష్. వైద్యరంగం అభివృద్ధికి పని చేస్తున్నాం. ప్రతి నియోజకవర్గంలో కనీసం 100 పడకల ఆస్పత్రుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం. దీనికి ఎమ్మెల్యేలు చొరవ తీసుకోవాలి. సంక్షేమ పథకాలు దీపం, తల్లికివందనం, పెన్షన్లువంటివి అమలు చేస్తున్నాం. పీ-4 ద్వారా పేద కుటుంబాలను ఆదుకుంటున్నాం. ఇప్పటి వరకు 87,226 బంగారు కుటుంబాలను గుర్తించి వారి అభివృద్ధి బాధ్యతను 7,867మంది మార్గదర్శకులకు అప్పజెప్పాం. ఆర్థిక అసమానతలను తగ్గించేందుకే పీ-4 విధానం. పేదలను ఆదుకునే బాధ్యతను ప్రభుత్వంతో పాటు.. సంపన్నులు తీసుకోవాలి. సమాజంలోని వనరులను ఉపయోగించుకుని అభివృద్ధి చెందినవారు పేదలను ఆదుకునే బాధ్యత తీసుకోవాలి. అంబేద్కర్‌కు బరోడా మహారాజు సహకరించారు. ఓ మేధావిని దేశానికి అందించారు. ఆగస్టు 15నాటికి

- (మిగతా వివరాలు 4లో)



# యోగాపైనా వైకాపా నిందలా?

- యూఎన్‌లో 175 దేశాలు ఆమోదించిన యోగాను హేళన చేస్తున్న జగన్ ముఠా
- హెల్త్ ఈజ్ వెల్త్ కాని.. మితిమీరిన దోపిడీ దుడ్డు హెల్త్‌ను పాడు చేస్తుంది
- తొలి ఏడాది జగన్ పాలనలో 10శాతమే హామీల అమలు.. కూటమి పాలనలో 70శాతం అమలు
- జగన్ పాలనలో విద్యా ప్రమాణాలు 3వ స్థానం నుంచి 19వ స్థానానికి దిగజారాయి
- యోగాంధ్ర రికార్డులపై అక్కసు వెళ్లగక్కిన వర్ధెల్లి మురళి కుతంత్రం -24

కాదేదీ కవితకు అనర్హం అన్నాడు శ్రీశ్రీ. కాదేదీ నిందలకు అతీతం అంటున్నారు జగన్ బాబా 40 దొంగల ముఠా. 22-06-2025వ తేదీ ఆదివారం అవినీతి విషపుత్రిక సాక్షిలో తన యజమాని జగన్ కళ్లలో ఆనందం చూడడానికి యోగాంధ్ర కార్యక్రమాన్ని హేళన చేస్తూ,వక్రీకరిస్తూ వర్ధెల్లి మురళి మరో భారీ వ్యాసం రాశారు. యోగా నిరుపయోగ కార్యక్రమమైతే.. 2014లో ఐక్యరాజ్య సమితిలోని 175 దేశాల ఆమోదంతో అంతర్జాతీయ యోగా డే తీర్మానం ఎందుకు ఆమోదించబడింది? జగన్ బాబా 40 దొంగల ముఠాకు ఉన్నంత జ్ఞాన సంపద 175 దేశాలకు లేదా? గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డులు ఆంధ్రులకు వస్తే ఎందుకు సహించలేకపోతున్నారు? గిన్నీస్ రికార్డులను కూడా హేళన చేసే నీచస్థితికి ఎందుకు దిగజారారు? దుర్యోధనుడు నాశనమైంది.. అసూయ ద్వేషాలతోనేనని గుర్తిస్తే మంచిది.

కూటమి ప్రభుత్వ తొలి ఏడాది పాలనా వైఫల్యాల డైవర్షన్ కోసమే యోగ నిర్వహించారని వక్రీకరించారు. హెల్దీ... వెల్దీ... హ్యాపీ ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే చంద్రబాబు లక్ష్యం.

హెల్త్ ఈజ్ వెల్త్ -అనేది విజ్ఞుల సందేశం. ఆరోగ్యంలేని సంపదెందుకు? ఆరోగ్య సంపదకన్నా దోపిడీ నోట్లకట్టల సంపదే సంపదని జగన్ బాబా 40 దొంగల ముఠా భావిస్తున్నదా? అందుకే ఆరోగ్యాలు పాడు చేసుకొని సైకోలుగా, శాడిస్టులుగా మారుతున్నారా?

ఆరోగ్యాన్ని పెంపొందించుకునే మార్గాలలో యోగా కూడా ఒక మార్గం. కూటమి ప్రభుత్వం యోగా గొప్పగా నిర్వహించడంతోపాటు డిఎస్సీ ద్వారా జరిగే 16,347 ఉపాధ్యాయ నియామకాలలో క్రీడాకారులకు 3శాతం రిజర్వేషన్‌ను ప్రవేశపెట్టారు మన విద్యాశాఖామాత్యులు నారా లోకేష్. విద్యా ప్రమాణాలు పెంపొందించే చర్యలతోపాటు పాఠశాలలు, కళాశాలల్లో క్రీడలను ప్రోత్సహిస్తున్నారు. ఇవన్నీ హెల్దీ, వెల్దీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యాలలో భాగాలే. జగన్ పాలనలో ఒక్క డిఎస్సీ కూడా నిర్వహించలేదు. ఒక్క డ్రిల్ టీచర్‌ను కూడా నియమించలేదు. విద్యా ప్రమాణాలలో 2019నాటికి చంద్రబాబు పాలనలో దేశంలో 3వ స్థానంలోవున్న ఏపీ.. జగన్ పాలనలో 19వ స్థానానికి దిగజారిపోయింది. 12 లక్షలమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుండి డ్రాపవుట్ అయ్యారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రద్దు చేశారు. ఉపాధ్యాయ నియామకాలు చేపట్టలేదు. అంబేద్కర్ విదేశీ విద్య రద్దు చేశారు. ఎయిడెడ్ పాఠశాలలన్నింటినీ నిర్వీర్యం చేశారు. యూనివర్సిటీల్ని వైకాపా కార్యాలయాలుగా మార్చి ప్రమాణాల్ని పతనం చేశారు. జగన్ పాలనలో పట్టభద్రుల నిరుద్యోగం 24శాతం పెరిగి దేశంలో మొదటిస్థానంలో చేరింది. చంద్రబాబు ప్రభుత్వం 6 లక్షలమందికి నిరుద్యోగ భృతి ఇవ్వగా... దాన్ని జగన్ రద్దు చేశారు. ఏపీపీఎస్సీని అవినీతి అంగడి చేశారు. దాదాపు 1200మంది నిరుద్యోగులు జగన్ పాలనలో ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇది వాస్తవ స్థితి కాగా.. జగన్ పాలనలో విద్యావ్యవస్థ వెలిగిపోయినట్టు పదేపదే అబద్ధపు రాతలు రాస్తున్నారు. బైజూస్ ఒక కుంభకోణం. కుంభకోణం కోసమే పాఠశాలలకు వైకాపా జెండా రంగులు వేయడానికి, తీయడానికి రూ.3వేల కోట్లు తగలేశారు. రంగులు చూపించి విద్యావ్యవస్థ వెలిగిపోయినట్టు అబద్ధపు ప్రచారాలు చేసుకున్నారు. అబద్ధాలు ఎక్కువ కాలం నిలవవు. నేడున్న విద్యా సంస్థల్లో సింహభాగం టీడీపీ పాలనలో స్థాపించబడినవే. ఉపాధ్యాయులు, లెక్చరర్ల నియామకాలు అత్యధిక భాగం చేసింది చంద్రబాబు ప్రభుత్వమే. విద్యా ప్రమాణాల్ని అత్యున్నత స్థాయికి చేర్చేది నారా లోకేష్ మాత్రమే.

తొలి ఏడాది జగన్ ప్రభుత్వం 10శాతం మాత్రమే మేనిఫెస్టో హామీల్ని నెరవేరిస్తే... కూటమి ప్రభుత్వం 70శాతానికి పైగా అమలు చేసింది. మద్యనిషేదం హామీపై జగన్ మాట తప్పి మడమ తిప్పాడు. కరెంట్ చార్జీలు తగ్గిస్తామన్న హామీపై మాట తప్పడమేకాక 9సార్లు పెంచి రూ.32వేల కోట్ల భారం మోపాడు. మెగా డిఎస్సీపై మాట తప్పాడు. ఇద్దరు పిల్లలకు అమ్మఒడిపై మాట తప్పాడు. జనవరిలో జాబ్ క్యాలెండర్‌పై మడమ తిప్పాడు. సీపీఎస్ రద్దుపై మడమ తిప్పాడు. ఇలా 85 శాతం హామీలు అమలు చేయలేదు. దీనివల్ల ప్రతి లబ్దిదారుడుకి జగన్ లక్షల్లో ఎగనామం పెట్టాడు.



- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# మాట నిలబెట్టుకున్నాం!

*(3వ పేజీ తరువాయి)*

15 లక్షల బంగారు కుటుంబాలను పీ-4 పరిధి లోకి తేవాలి' అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

## వచ్చే నాలుగేళ్లలో అందరికీ ఇళ్లు

ఇప్పటి వరకు రూ.9.34 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చు కున్నాం. 8.5లక్షల మందికి ఉపాధి రానుంది. నియోజకవర్గాల్లో పెట్టుబడులు పెట్టడానికి ఎవరైనా ముందుకు వస్తారేమోననే దిశగా ఎమ్మెల్యేలు కూడా ఆలోచన చేయాలి. వెనుకబడిన నియోజకవర్గాల్లో ఎవరైనా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తే.. వారికి మరిన్ని ప్రోత్సహకాలిస్తాం. విజన్ 2047 లక్ష్యంతో పని చేస్తున్నాం. విశాఖ యోగా డే కార్యక్రమాన్ని లక్షలమందితో నిర్వహించాం. మొదట్లో ఇది సాధ్యం కాదన్నారు. కానీ మంచి ప్రణాళికతో కార్యక్రమాన్ని జయప్రదం చేశాం. 200మందితో కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ భావిస్తే.. అదే కలెక్టరుతో 3లక్షల మందితో యోగా డే కార్యక్రమాన్ని నిర్వహించేలా చేశాం. 2047 విజన్ సాధనకు పది సూత్రాలను రూపొందించుకున్నాం. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఎలాంటి లోటులేకుండా.. అన్ని రకాల సౌకర్యాలు.. అన్ని వసతులు కల్పించేలా విజన్ రూపొందించాం. ప్రతి ఒక్కరికీ ఇంటి జాగాను వచ్చే నాలుగేళ్లల్లో ఇస్తాం. వచ్చే నాలుగేళ్లల్లో అందరికీ ఇళ్లు కట్టిస్తాం. కేంద్ర ప్రభుత్వ పథకం జల్ జీవన్ మిషన్ పథకాన్ని గత ప్రభుత్వం సరిగా వినియోగించుకోలేదు. నేను, పవన్ కళ్యాణ్ కేంద్రం మీద ఒత్తిడి తెస్తే.. జల్ జీవన్ మిషన్ పథకాన్ని మన రాష్ట్రంలో అమలు చేసుకునేందుకు మరో రెండేళ్ల గడువు పొడిగించారు. జనాభా తగ్గుదల అనేది చాలా దేశాల్లో అతి పెద్ద సమస్యగా ఉంది. యువకులు తగ్గిపోతున్నారు. ముసలి వాళ్లు పెరిగిపోతున్నారు. కొన్ని దేశాలు యువతను దత్తతను తీసుకునే పరిస్థితికి చేరుకున్నాయి. ఈ పరిస్థితుల్లో మనం ముందు చూపుతో ఆలోచన చేయాలి. ప్రస్తుత లెక్కల ప్రకారం దేశంలో జనాభా భారీగా తగ్గనుంది. దీన్ని నివారించాల్సిన అవసరం ఉంది. దీని కోసం ప్రత్యేక చర్యలు చేపట్టనున్నాం. ఒకప్పుడు ఇద్దరు పిల్లలకంటే ఎక్కువ ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులుగా చేశాం. ఇప్పుడు ఆ నిబంధనను తప్పించాం. పెద్ద కుటుంబాలకు.. మరిన్ని ప్రోత్సహకాలు ఇచ్చేలా ఆలోచనలు చేయాల్సిన అవసరం ఉంది' అని చంద్రబాబు నాయుడు విశ్లేషించారు.

## వృద్ధి రేటులో అనూహ్య పెరుగుదల

2024-25 ఆర్థిక సంవత్సరానికి జీఎస్డీపీలో 12.02 శాతం వృద్ధి రేటు సాధించి రూ.15.93 లక్షల కోట్లు నమోదు చేశాం. ఇదే సమయానికి దేశంలో వృద్ధి 9.8 శాతమే ఉంది. 2014-15 నుంచి 2018-19 మధ్య కాలంలో సగటు వృద్ధి 13.49 శాతం సాధిస్తే... ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో సగటున 10.32 శాతం వృద్ధి మాత్రమే నమోదు చేసింది. గత ప్రభుత్వంలో వృద్ధి రేటు పడిపోవడంతో రూ.76,195 కోట్లు నష్ట పోయాం. 2024-25లో వ్యవసాయరంగంలో 15.41 శాతం, పరిశ్రమల రంగంలో 6.41 శాతం, సేవల రంగంలో 11.82 శాతం నమోదు చేశాం. 2024-25 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం 11.89 శాతం పెరిగింది. రూ.2,37,951 నుంచి రూ.2,66,240కు పెంచగలిగాం. 2029నాటికి రాష్ట్ర జీఎస్డీపీ రూ.29.29 లక్షల కోట్లు, తలసరి ఆదాయం రూ.5.42 లక్షలు నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 2047నాటికి రాష్ట్ర జీఎస్డీపీ రూ.308 లక్షల కోట్లు, తలసరి ఆదాయం రూ.55 లక్షలు నమోదు చేయాలని లక్ష్యం నిర్దేశించుకున్నాం. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిలో మైక్రో- మాక్రో విజన్ ప్లానింగ్ అమలు చేస్తున్నాం. పొలిటికల్ గవర్నెన్స్ అనుసరిస్తున్నాం. 9 థీమాటిక్ విజన్ ప్లాన్లు, 10 సెక్టొరల్ విజన్ ప్లాన్లు రూపొందించాం. ఇందులో ఎంపీలను, ఎమ్మెల్యేలను, కలెక్టర్లను, జిల్లాస్థాయి అధికారులను భాగస్వామ్యం చేశాం. రాష్ట్రస్థాయి నుంచి గ్రామ, వార్డు సచివాలయాల వరకు ప్రణాళిక అమలు బృందాలు ఏర్పాటు చేస్తున్నాం. విశాఖపట్నం, అమరావతి, రాయలసీమను 3 స్ట్రాటజిక్ రీజియన్ హబ్‌లుగా అభివృద్ధి చేస్తున్నాం. రాయలసీమను గ్రీన్ ఎనర్జీ కేంద్రంగా చేస్తాం. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధిస్తాం. సర్క్యులర్ ఎకానమీకి ప్రాధాన్యత ఇస్తున్నాం. విశాఖలో యోగా డే విజయవంతంగా నిర్వహించడంతో కేంద్రం మనల్ని ప్రశంసించింది. ఏదైనా సాధించే శక్తిసామర్థ్యాలు మనకున్నాయి. రియల్ టైమ్ డేటా ఇంటిగ్రేట్ చేస్తున్నాం. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్‌పై దృష్టి పెట్టాం. అమరావతిని క్వాంటం వ్యాలీగా తీర్చిదిద్దుతాం. ఏఐ యూనివర్సిటీ నెలకొల్పుతాం. విశాఖపట్నం మెడ్‌టెక్ జోన్, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. ప్రస్తుతం వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర ద్వారా 503 సేవలు అందిస్తున్నాం. ఆగస్ట్ 15నాటికి ఈ సేవలను 703కి పెంచుతాం. ఇప్పటివరకు 25 డిజిటల్ క్యాబినెట్లు నిర్వహించాం. యోగాంధ్ర- యోగాడే కార్యక్రమాలతో రికార్డులు సృష్టించాం. 21 వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులు, 2 గిన్నిస్ వరల్డ్ రికార్డులతో ఏపీని చరిత్రలో నిలిపాం. 3.03 లక్షలమంది ఒకేచోట యోగాలో పాల్గొనడం, అలాగే 22,122 మంది గిరిజన విద్యార్థులు సూర్యనమస్కారాలు చేయడం మరెవ్వరికీ సాధ్యం కాదు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అంతర్జాతీయ యోగాడే సక్సెస్ చేసిన వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, ఉద్యోగులను సీఎం చంద్రబాబు, డెప్యూటీ సీఎం సన్మానించారు. లోకేష్ నేతృత్వంలో యోగా డే కోసం ఏర్పడిన కెబినెట్ సబ్ కమిటీలోని మంత్రులను సీఎం, డిప్యూటీ సీఎంలు అభినందించారు.













# గెలిచింది కూటమికాదు... ప్రజలు!



- విధ్వంసపాలనపై ప్రజా తిరుగుబాటు
- 5ఏళ్లలో సాధించలేనిది ఏడాదిలోనే
- ఉద్యోగులే ప్రభుత్వానికి గుండెకాయ
- ప్రజలకు చేరువగా వెళ్లి సేవలందించండి
- సుపరిపాలన - తొలిఅడుగు సభలో మంత్రి నారా లోకేష్

అమరావతి (చైతన్యరథం): జూన్ 4.. రాష్ట్ర చరిత్రను మార్చిన రోజు.. ప్రజాస్వామ్యం గెలిచిన రోజు.. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం గొప్పతనం ఏంటో మరోసారి తెలిసిన రోజు అని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సుపరిపాలన – తొలిఅడుగు సందర్భంగా రాష్ట్ర సచివాలయం సమీపంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో లోకేష్ మాట్లాడుతూ... అందరూ కూటమి గెలిచింది, టీడీపీ గెలిచింది, జనసేన గెలిచింది, బీజేపీ గెలిచింది అంటున్నారు.. గెలిచింది కూటమి కాదు గెలిచింది ప్రజలు అని స్పష్టం చేశారు. 94 శాతం స్ట్రైక్ రేట్.. 164 అవుట్ ఆఫ్ 175. ప్రజలు రికార్డులు బద్దలు కొట్టారు. చరిత్రను తిరగరాసారు. ఇది ప్రజా విజయమని అన్నారు.

## కంపెనీలను తరిమేశారు

రాజ్యాంగం ఎంత గొప్పదైనా దానిని అమలు చేసేవారు చెడ్డవారు అయితే చెడ్డ ఫలితాలే వస్తాయని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. వైసీపీ హయాంలో ఐదేళ్లు విధ్వంస పాలన మనం చూసాం. రూ.10 లక్షల కోట్లు అప్పు చేసారు. ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ప్రదేశ్‌గా మార్చేసారు. ఒక్క కొత్త కంపెనీ తీసుకు రాలేదు.. ఉన్న కంపెనీలు తరిమేశారు. దేశంలో ఎక్కడైనా పెట్టుబడులు పెడతాం ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పెట్టుబడులు పెట్టం అని ఒక పెద్ద కంపెనీ అధినేత ప్రకటించారు. ఆ రోజు పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో చెప్పడానికి అదో ఉదాహరణ అని మంత్రి లోకేష్ వివరించారు.

## రోడ్లపై గోతులు కూడా పూడ్చలేదు

అయిదేళ్లలో ఒక్క రోడ్డు వెయ్యలేదు.. కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేదు. ఒక్క సాగునీటి ప్రాజెక్టు కట్టలేదు.. రాయలసీమకు వరంలా ఉన్న డ్రిప్ ఇరిగేషన్‌ను కూడా రద్దు చేసారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితం ఇచ్చారు. కప్పుడు నీళ్లు పోసి కుప్పంకు నీరు ఇచ్చాం అన్నారు. కడప స్టీల్ ప్లాంట్‌కు రెండుసార్లు శంకుస్థాపన చేసారే తప్ప ఒక్క ఇటుక కూడా పెట్టలేదు. విశాఖపట్నంలో రూ.700కోట్లతో రాయల్ ప్యాలస్ కట్టుకున్నారే తప్ప రైల్వే జోన్, విశాఖ ఉక్కు గురించి పట్టించుకోలేదని మంత్రి లోకేష్ దుయ్యబట్టారు.

## అరాచకపాలనపై తిరుగుబాటు

ఐదేళ్లు అరాచక పాలన సాగింది. దళిత బిడ్డల్ని చంపి డోర్ డెలివరీ చేసారు. మాస్క్ అడిగినందుకు దళిత డాక్టర్ సుధాకర్‌ను వేటాడి, వెంటాడి చంపేసారు. అక్కను వేధించిన వారిని ప్రశ్నించినందుకు బీసీ బిడ్డ అమర్నాథ్ గౌడ్‌పై పెట్రోల్ పోసి తగలబెట్టి చంపేసారు. ప్రశ్నిస్తే లాఠీ దెబ్బలు, కేసులు,అరెస్టులు. విధ్వంస పాలనపై ప్రజలు తిరగబడి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నారని మంత్రి లోకేష్ తెలిపారు.

## ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది

సుపరిపాలనలో మనం తొలి అడుగు వేసాం. ఐదేళ్లు రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వారు.. ప్రజా ప్రభుత్వం ఏడాదిలో ఏం సాధించింది అని అడుగుతున్నారు. నేను వారికి సూటిగా సమాధానం చెప్పాలి అనుకుంటున్నా. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు ప్రశాంతత వచ్చింది. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజల మొఖంలో చిరునవ్వు వచ్చింది. ప్రజా సంఘాలకు ప్రశ్నించే హక్కు వచ్చింది. నియంత పాలన నుండి ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చిందని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## 5ఏళ్లలో సాధించలేనిది ఏడాదిలోనే

వాళ్లు ఐదేళ్లలో సాధించలేనిది మనం ఏడాదిలో సాధించాం. అన్ని సమస్యలు పరిష్కరించేసాం అని నేను చెప్పడం లేదు. ఇంకా చెయ్యాల్సింది ఎంతో ఉంది. గత ప్రభుత్వానికి వెయ్యి రూపాయల పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు పట్టింది. మన చంద్రన్న కేవలం ఒకే ఒక్క సంతకంతో పెన్షన్ వెయ్యి రూపాయలు ఒకేసారి పెంచారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా రూ.4 వేల పెన్షన్ ఇవ్వడం లేదు. దివ్యాంగులకు రూ.6 వేలు, పూర్తిగా మంచానికే పరిమితం అయితే రూ.15 వేలు ఇస్తున్నాం. 67,27,164 మంది విద్యార్థులకు తల్లికి వందనం అమలు చేసాం. రూ.8,745 కోట్లు తల్లుల ఖాతాల్లో వేసాం. మొదటి తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులకు త్వరలోనే పథకాన్ని అమలు చేస్తామని మంత్రి లోకేష్ వెల్లడించారు.

## ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్

గత ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు మూసేసింది. ప్రజా ప్రభుత్వం వచ్చాక 203 అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించింది. దీపం పథకం ద్వారా కోటి సిలిండర్లు ఉచితంగా మహిళలకు అందజేశాం. గత ప్రభుత్వం ఒక్క డీఎస్సీ పోస్టు కూడా భర్తీ చెయ్యలేదు. ప్రజా ప్రభుత్వంలో 16,347 ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేస్తూ మెగా డీఎస్సీ నిర్వహిస్తున్నాం. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుచేస్తాం. గత పాలకులు ప్రజల ఆస్తులు కొట్టేయడానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొస్తే దానిని మన ప్రజా ప్రభుత్వం రద్దు చేసింది. గత ప్రభుత్వం చెత్త మీద పన్ను వేస్తే మన ప్రజా ప్రభుత్వం చెత్త పన్ను ఎత్తేసిందని మంత్రి లోకేష్ తెలిపారు.

## పేదరికంలేని సమాజం బాబు లక్ష్యం

పేదరికం లేని సమాజం చూడాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యం. అందుకోసమే పీ4 కాన్సెప్ట్ తీసుకొచ్చారు. సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వడమే పీ4 ముఖ్యోద్దేశం. బంగారు కుటుంబాలకు చేయూత అందిస్తున్న మార్గదర్శులకు నా ధన్యవాదాలు. పవనన్న ఆధ్వర్యంలో పంచాయతీలకు స్వాతంత్ర్యం వచ్చింది. పంచాయితీలకు వెయ్యి కోట్ల రూపాయల నిధులు విడుదల చేసాం. రైతుల నుండి 56 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాం, రూ.13,600 కోట్లు చెల్లించాం. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో పెట్టిన రూ.1700 కోట్ల బకాయిలు కూడా మనమే తీర్చాము. పొగాకు, మిర్చి, కోకో రైతులకు మద్దతు ధర ఇచ్చి ప్రజా ప్రభుత్వం ఆదుకుంటోందని మంత్రి లోకేష్ తెలిపారు.

## అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండా

అభివృద్ధి వికేంద్రీకరణ ప్రజా ప్రభుత్వం ఎజెండా. కేవలం ఏడాదిలోనే రూ.9.5లక్షల కోట్ల పెట్టుబడులు, 8.5 లక్షల ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు చేసుకున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపిస్తున్నాం. రాయలసీమను ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, రెన్యూవబుల్ ఎనర్జీ, హార్టీ కల్చర్ హబ్‌గా తయారు చేస్తున్నాం. ఎల్జీ ఎలక్ట్రానిక్స్, రెన్యూ లాంటి కంపెనీలు వచ్చాయి. ప్రకాశంజిల్లాలో రిలయన్స్ సీబీజీ ప్లాంట్లు. ఉభయ గోదావరి జిల్లాల్లో ఆక్వా. ఉత్తరాంధ్రలో ఐటీ, ఫార్మా, మెడికల్ ఎక్విప్మెంట్ తయారీ, ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, టీసీఎస్ లాంటి కంపెనీలు వస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

## డబుల్ ఇంజన్ సర్కార్ పవర్

డబుల్ ఇంజిన్ సర్కార్ మన పవర్. రాష్ట్రం అడిగిన ప్రతి కోరిక ప్రధాని నరేంద్ర మోదీ తీరుస్తున్నారు. గత ప్రభుత్వం నాశనం చేయాలనుకున్న అమరావతిని డబుల్ స్పీడ్‌తో పట్టాలెక్కించాం, రూ.60వేల కోట్ల విలువైన పనులు ప్రారంభించాం. రాజధానికి రూ.15వేల కోట్లు, పోలవరానికి రూ.12వేల కోట్లు ప్రధాని ఇచ్చారు. ఏడాదిలోనే పోలవరం పనులు 8శాతం పూర్తిచేశాం, విశాఖ స్టీల్ ప్లాంట్‌కి రూ.11,500కోట్లు సాయం అందించారు. ఓర్వకల్లు, కొప్పర్తి నోడ్‌ల అభివృద్ధికి రూ.5వేల కోట్లు ప్రకటించారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు సహకరించారు. కర్నూలులో హై కోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరిస్తున్నారు. ఐదేళ్లలో గత ప్రభుత్వం సాధించలేనివి ప్రజా ప్రభుత్వం ఏడాదిలో సాధించింది. డబుల్ ఇంజన్ సర్కారు వల్లే ఇవన్నీ సాధ్యమయ్యాయని మంత్రి లోకేష్ వివరించారు.

## విద్యాశాఖలో సంస్కరణలు

విద్యాశాఖ మంత్రిగా నా శాఖలో సంస్కరణలు తెస్తున్నా. రాజకీయాలకు అతీతంగా విద్యా వ్యవస్థ ఉండాలనేది ప్రజా ప్రభుత్వం లక్ష్యం. గత పాలకుల ఫోటోలు, రంగుల పిచ్చి మీరంతా చూసారు. యూనిఫామ్ దగ్గర నుండి చిక్కీ వరకూ పార్టీ రంగులు, ఫోటోలే. ఫీజు రీయింబర్స్‌మెంట్ నుండి చిక్కీల వరకూ రూ.6500 కోట్ల బకాయిలు నా నెత్తి మీద పెట్టి పోయారు. బకాయిలన్నీ క్రమపద్ధతిలో చెల్లిస్తున్నాం. మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టాం. స్టూడెంట్ కిట్‌కి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు పెట్టాం. గత ప్రభుత్వ పాలనలో 1200 స్కూళ్లు వన్ క్లాస్ ... వన్ టీచర్ ఉంటే ఇప్పుడు వన్ క్లాస్... వన్ టీచర్ స్కూళ్ల సంఖ్యను 9800కి పెంచామని మంత్రి లోకేష్ తెలిపారు.

## కరిక్యులమ్‌లో మార్పులు

కేజీ నుండి పీజీ వరకూ కరిక్యులం మారుస్తున్నాం. పుస్తకాల బ్యాగ్ బరువు తగ్గించడానికి సెమిస్టర్ వారీగా విభజించి పుస్తకాలు సిద్ధం చేసాం. పుస్తకాల దగ్గర నుండి చిక్కీ వరకూ ఎక్కడ పార్టీల రంగులు లేవు, నాయకుల,ముఖ్యమంత్రి ఫోటోలు, నా ఫోటోలు లేవు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచేందుకు ఆధ్యాత్మిక ప్రవచనకారుడు చాగంటి కోటేశ్వరరావుని సలహాదారునిగా నియమించాం. ఆయన నైతిక విలువలపై చక్కటి వీడియోలు, పుస్తకాలు సిద్ధం చేసారు. మహిళల్ని గౌరవించాలి అనే భావనను విద్యార్థి దశ నుండే నేర్పిస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

## ఉద్యోగులకు హ్యాట్సాఫ్

ఉద్యోగులు ప్రభుత్వానికి గుండెకాయ. సీఎస్ దగ్గర నుండి క్షేత్ర స్థాయిలో పనిచేసే చిన్న ఉద్యోగి వరకూ గత ఏడాది కాలం కష్టపడి పనిచేసారు. ప్రభుత్వ ఉద్యోగులందరికీ హ్యాట్సాఫ్. ముఖ్యంగా నా టీచర్లు పూర్తిస్థాయిలో నాకు సహకారం అందించారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులను ఎలా అవమానించారో అందరూ చూసాం. ఉపాధ్యాయులను మద్యం షాపుల ముందు క్యూ లైన్ కంట్రోల్ చేసేందుకు నిలబెట్టారు. జీతం ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి. అనేక హామీలు ఇచ్చి ఉద్యోగులను గత ప్రభుత్వం మోసం చేసింది. ఇప్పుడు ఏదైనా సమస్య వస్తే కూర్చొని మాట్లాడుకుంటున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

## ప్రజలకు చేరువగా ఉండండి

దేవుడు కూడా అన్ని సమస్యలు తీర్చలేడు. అవకాశం ఉన్నంత వరకూ సమస్యలు పరిష్కరిస్తున్నాం. గత ప్రభుత్వం పెట్టి పోయిన బకాయిలు చెల్లిస్తున్నాం. ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగుల సహకారం ఎంతో అవసరం. నేను 65 ప్రజా దర్బార్లు నిర్వహించాను. ప్రతి రోజు ప్రజల్ని కలుస్తున్నాను. ఆ ఫైల్స్ అన్నీ మంత్రులకు ఇచ్చి రిక్వెస్ట్ చేస్తున్నాను. ప్రభుత్వ అధికారులు కూడా ప్రజలకు మరింత దగ్గర అవ్వాలి. అనేక సమస్యలతో వారు మీ దగ్గరకు వస్తారు. వారిని ఆప్యాయంగా పలకరించి సమస్య పరిష్కారం కోసం కృషి చేయండి. ఉద్యోగులు తలుచుకుంటే స్వర్ణాంధ్ర కచ్చితంగా సాధ్యం అవుతుంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు ఒకటి గుర్తుపెట్టుకోవాలి. గత పాలకుల అహంకారం, అరాచకంతో 151–11 అయింది. కాలర్ ఎగరేసి తిరగడం కాదు, ఒళ్లు దగ్గర పెట్టుకొని ప్రజల కోసం నిరంతరం పనిచేయాలని మంత్రి లోకేష్ హితవు పలికారు.



# ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు

- రక్షణ రంగంలో భారీగా పెట్టుబడుల ఆకర్షణ
- ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 4.0పై సీఎం సమీక్ష
- క్లస్టర్ల వారీగా ఆయా రంగాల పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు
- ఎంఎస్ఎంఈ ఉత్పత్తులకు నాణ్యత బెంచ్‌మార్క్, బ్రాండింగ్
- అధికారులకు దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి(చైతన్య రథం): రక్షణ, అంతరిక్ష రంగంలో రాష్ట్రం భారీగా పెట్టుబడులు సాధించేలా ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ ఉండాలని సీఎం చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. నూతనంగా తీసుకొచ్చే పాలసీ ద్వారా వచ్చే ఐదేళ్లలో రూ.50వేల కోట్లనుంచి రూ.లక్ష కోట్ల పెట్టుబడులు ఆకర్షించాలన్న లక్ష్యాన్ని నిర్దేశించారు. క్లస్టర్ల వారీగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఏరోస్పేస్, డిఫెన్స్ పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు రచించాలని ఆదేశించారు. ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 4.0పై సచివాలయంలో ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రక్షణ, ఏరోస్పేస్ రంగంలో నూతన సాంకేతికత, నవీన ఆవిష్కరణలకు రాష్ట్రం కేంద్ర బిందువుగా మారేలా ప్రయత్నించాలన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భారతదేశం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించిందని, రానున్న రోజుల్లో టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయ పడ్డారు. ఈ తరహా సాంకేతికతను రక్షణపరంగా వాడుకోవడంతోపాటు వాణిజ్యస్థాయిలో ఉత్పత్తి చేసి.. దైనందిన జీవితంలో కూడా ఉపయోగపడేలా తీర్చి దిద్దాలని సూచించారు. ఏరోస్పేస్, అండ్ డిఫెన్స్ సలహాదారు సతీశ్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షకు హాజరై పలు సూచనలు చేశారు. ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్ సలహాదారు సతీష్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షకు హాజరై పలు సూచనలు చేశారు.

## ఎంఎస్ఎంఈ ఉత్పత్తులకు నాణ్యతా బెంచ్‌మార్క్

మిగతా రాష్ట్రాలకంటే ఈ రంగంలోని ఎంఎస్ఎంఈలను ప్రత్యేకంగా ప్రోత్సహించాలని సీఎం స్పష్టం చేశారు. ఇందుకోసం ఏడాదికి ప్రత్యేకం గా రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయడంతోపాటు, లాజిస్టిక్స్ సబ్సిడీవంటివి నూతన పాలసీలో పొందుపర్చాలని సూచించారు. 'ఎంఎస్ఎంఈలను బలోపేతం చేయాలి. అనుబంధ పరిశ్రమలలో ఉత్పత్తుల నాణ్యతలో బెంచ్‌మార్క్ ఉండేలా చూడాలి. అలాగే విలువ జోడింపు జరగాలి. మార్కెటింగ్, బ్రాండింగ్ ముఖ్యం. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ ఆశయం సాకారం కావాలి' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## ప్రాంతాలవారీగా డిఫెన్స్, ఏరోస్పేస్ పరిశ్రమలు

విశాఖపట్నం- శ్రీకాకుళంలో నావల్ క్లస్టర్; జగ్గయ్యపేట- దొనకొండ ప్రాంతంలో మిస్సైల్, ఆయుధాల ఉత్పత్తులు; కర్నూలు- ఓర్వకల్లులో మానవరహిత విమానాలు, డ్రోన్ల తయారీ; లేపాక్షి- మడకశిర క్లస్టర్‌లో ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తిరుపతిని రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలని, అలాగే డీఆర్డీవో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నెలకొల్పాలని ముఖ్యమంత్రి సూచించారు. మరోవైపు మడకశిర క్లస్టర్‌లో భారత్ ఫోర్జ్, ఎంఎండబ్ల్యు సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని, త్వరలోనే శంకుస్థాపన చేయనున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

## రాష్ట్రంలో రూ.22 వేల కోట్ల పెట్టుబడులు పెట్టిన 23 సంస్థలు

జాతీయ రక్షణ ఉత్పత్తుల విలువ ఏడాదికి రూ.1.27 లక్షల కోట్లుఉండగా, ఇందులో రక్షణ రంగానికి చెందిన ప్రభుత్వ రంగ సంస్థల వాటా 73 శాతం కలిగి ఉన్నాయి. 21 శాతం విలువైన ఉత్పత్తులు ప్రైవేట్‌రంగం నుంచి వస్తున్నాయి. మిగిలిన 7 శాతం ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో ఉత్పత్తి అవుతున్నాయి. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్ క్లస్టర్‌లో 23 సంస్థలు రూ.22 వేల కోట్ల పెట్టుబడులు పెట్టాయి. దీంతో 17 వేలమందికి ఉపాధి లభించింది. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, టీజీ భరత్, వాణిజ్య, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ పాల్గొన్నారు.
















## సుపరిపాలన - తొలి అడుగులో

# మంత్రి లోకేష్ ఆత్మీయ పలకరింపు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలన - తొలి అడుగు పేరిట సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ ప్రతి ఒక్క టేబుల్ దగ్గరకు వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. రాష్ట్రంలో ప్రజలంతా గత ఏడాది కాలంగా స్వేచ్ఛాయుత వాతావణంలో జీవిస్తున్నారు, ప్రజా ప్రభుత్వంలో అందరూ ప్రశాంతంగా జీవించాలన్నదే తమ లక్ష్యమని లోకేష్ చెప్పారు.



















# ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతులకు నిధులు

**- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రి లోకేష్ కృతజ్ఞతలు**

అమరావతి (చైతన్యరథం): హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ పునరుద్ధరణ పనులపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాదం.. తెలుగుజాతి వెలుగు సంతకం.. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు-మహా నాయకుడు ఎన్టీఆర్ ఘాట్‌కు రూ.1.35 కోట్ల వ్యయంతో హెచ్ఎండీఏ మరమ్మతులు చేపట్టడం చాలా సంతోషం అన్నారు. ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతులకు నిధులు విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రి లోకేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలి



- విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి
- తల్లులను గౌరవించాలి, ఇల్లు దాటే ముందు వారి ఆశీర్వాదం తీసుకోవాలి
- మనల్ని రక్షించే సైనికులను గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉంది
- ఇంకొల్లులో డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి లోకేష్
- నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో సైనిక్ స్కూల్‌ను ఏర్పాటుచేయడం ఆనందంగా ఉందని వ్యాఖ్య

ఇంకొల్లు (చైతన్యరథం): బాగా చదువుకున్నవారు రాజకీయాల్లోకి రావాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా ఇంకొల్లు – గంగవరం రోడ్డులో మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావుఆధ్వర్యంలో నూతనంగా నెలకొల్పిన డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను మంత్రి లోకేష్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా సైనిక్ స్కూల్ ప్రధాన భవనంతో పాటు కంప్యూటర్ సైన్స్ ల్యాబ్, బాలబాలికల వసతి సముదాయం, క్యాంటీన్, మెస్ భవనాలను డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్‌తో కలిసి మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన దగ్గుబాటి చెంచురామయ్య, దగ్గుబాటి నీలమోహన్ విగ్రహాలను మంత్రి ఆవిష్కరించారు.

**గురువులను దేవుడితో సమానంగా గౌరవించాలి**

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. గురుబ్రహ్మ, గురువిష్ణు, గురుదేవో, మహేశ్వరహ అంటారు.. పుట్టిన దగ్గర నుంచి చనిపోయే వరకు మన జీవితంలో గురువులు కీలకపాత్ర వహిస్తారు.. నేను పదో తరగతి వరకు భారతీయ విద్యాభవన్‌లో చదివాను.. ఆనాడు ఉన్న మా ఉపాధ్యాయులు కానివ్వండి, ఇంటర్ లిటిల్ ఫ్లవర్‌లో చదివినప్పుడు ఆనాడు ఉన్న అధ్యాపకులు కానివ్వండి.. మా గురువుగా ఉన్న ప్రొఫెసర్ రాజ్ రెడ్డి కానివ్వండి..ఇప్పుడు కూడా నా జీవిత ప్రయాణంలో ఎంతోమంది గురువులు నాకు సలహాలు, సూచనలు ఇస్తుంటారు.. అందుకే గురువులను దేవుడితో సమానంగా గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉంటుందని ఉద్బోధించారు.

**తల్లులను గౌరవించాలి**

మన జీవితంలో అన్ కండిషనల్‌గా మనల్ని ప్రేమించేది మన తల్లి. ఈ రోజు పెద్దలు డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు..సుందర్ పిచాయ్ గురించి చెప్పారు. నేను నిజంగానే ఆశ్చర్యపోయా. సుందర్ పిచాయ్ కోసం ఆయన తల్లి ఎన్నో త్యాగాలు చేశారు. తల్లుల త్యాగాల వల్ల మనం చదువుకోగలుగుతున్నాం. తల్లుల త్యాగాల వల్ల మనం ఈ రోజు ఈ స్థాయికి వస్తున్నాం. అందుకే మనం తల్లులను గౌరవించాలి. ఇల్లు దాటే ముందు తప్పనిసరిగా తల్లి ఆశీర్వాదం తీసుకుని బయలుదేరాలని ఇక్కడ ఉన్న పిల్లలను కోరుతున్నానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

**విద్యతోటే భవిష్యత్**

ఈ రోజు నాకు చాలా ఆనందంగా ఉంది. పెద్దలు డాక్టర్ వెంకటేశ్వరరావు నాయకత్వంలో ఈ రోజు ఈ సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేసి మారుమూల ప్రాంతానికి ఏకంగా ఒక సైనిక్ స్కూల్‌ను తీసుకువచ్చారు. నేను బలంగా నమ్మేది ఒకటే. పేదరికం నుంచి బయటకు రావాలంటే అద్భుతమైన విద్యను అందించాల్సిన అవసరం ఉంది. విద్య వల్లే మన జీవితాల్లో అద్భుతమైన మార్పులు వస్తాయి. ఆనాడు విజనరీ వ్యక్తి దగ్గుబాటి వెంకటేశ్వరరావు తండ్రి దగ్గుబాటి చెంచురామయ్య విద్య శక్తి ఏంటో తెలుసుకుని 1980ల్లోనే అద్భుతమైన విద్యాసంస్థలను ఏర్పాటుచేశారు.

ఇంటర్, డిగ్రీ, పీజీ కాలేజీలను ఏర్పాటుచేసి నిరుపేద కుటుంబాల పిల్లలకు ఆనాడు నాణ్యమైన విద్యను అందించారు. ఈ రోజు ఆయన వారసత్వాన్ని కొనసాగించేందుకు మా పెదనాన్న దగ్గుబాటి వెంకటేశ్వరరావు, పెద్దమ్మ దగ్గుబాటి పురందేశ్వరి, తమ్ముడు హితేష్, చెల్లి నివేదిత పేరిట అద్భుతమైన స్కూల్స్‌ను ఏర్పాటుచేశారు. కేజీ నుంచి పీజీ వరకు అద్భుతమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ కుటుంబం పనిచేస్తోంది. ఈ ఏడాది నుంచి సైనిక్ స్కూల్ ను ప్రారంభించారని మంత్రి లోకేష్ తెలిపారు.

**నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో..**

పెదనాన్న అధికారంలో ఉన్నా, లేకపోయినా అహర్నిశలు ప్రజల కోసం పనిచేయాలన్న మంచి ఆలోచనతో సైనిక్ స్కూల్‌ను ఏర్పాటుచేశారు.. గతంలో ఆయన ఎంపీగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ రోజు సైనిక్ స్కూల్ ను ఏర్పాటుచేయడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఇప్పుడు మూడో తరం కూడా వచ్చింది. ఆ మూడో తరం పేరే హితేష్. తాత, తండ్రి ఆలోచనలను ముందుకు తీసుకెళు న్నారు. నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో హితేష్ పనిచేస్తుండటం చాలా ఆనందంగా ఉంది. మీకు అండగా నిలబడతాం. ప్రభుత్వ పరంగా సహకరిస్తాం. ఈ పవిత్రమైన కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని మంత్రి లోకేష్ కోరారు.

**సైనికులకు గౌరవంగా సెల్యూట్ కొట్టాలి**

సైనిక్ స్కూల్ గురించి మాట్లాడినప్పుడు నాకు గుర్తుకువచ్చేది పహల్గాం ఉగ్రదాడి ఘటన. శత్రువులను ప్రధాని నరేంద్ర మోదీ దీటుగా ఎదుర్కొన్నారు. వారికి సరైన గుణపాఠం చెప్పారు. మన సైనికులు మనకోసం నిలబడుతున్నారు. మనకోసం పోరాడుతూ రాష్ట్రానికి చెందిన జవాన్ మురళీనాయక్ చనిపోయారు. మురళీ నాయక్ తల్లిదండ్రులను నేను పరామర్శించాను.

ఆ కుటుంబానికి ఆయన ఒక్కరే బిడ్డ. ఆర్మీలోకి వెళ్లవద్దని తల్లిదండ్రులు చెప్పినా దేశానికి సేవ చేస్తానని వెళ్లాడు. ఒకవేళ చనిపోతే దేశం మొత్తం కుటుంబానికి అండగా నిలుస్తుందని చెప్పిన వ్యక్తి మురళీ నాయక్. సైనికుల త్యాగాల వల్లే నేడు మనం సురక్షితంగా ఉండగలుగుతున్నాం. ఇలాంటి అద్భుతమైన సైనికులను అందించేందుకే సైనిక్ స్కూల్‌ను ఏర్పాటుచేశారు. మన ప్రాంతాల నుంచి వెళ్లిన సైనికులు తిరిగివచ్చినప్పుడు వారిని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. సైనికులకు గౌరవంగా సెల్యూట్ కొట్టాల్సిన బాధ్యత మనపై ఉంది. ఇది మరువకూడదని మంత్రి లోకేష్ ఉద్బోధించారు.

**విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి**

ఇక్కడ పిల్లలను చూస్తుంటే మా అబ్బాయి దేవాన్ష్ గుర్తుకువస్తున్నాడు. దేవుడు మనకు పరీక్షలు పెడతాడు. ఆ పరీక్షలు జయించే శక్తి కూడా ఇస్తాడు. విద్యార్థులు ఒక్క ఎగ్జామ్‌లో ఫెయిల్ అయితే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మనం భయపడాల్సిన అవసరం లేదు. జీవిత ప్రయాణంలో మనం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటాం. మనందరం కష్టమైన మార్గమైనా దానినే ఎంచుకోవాలి. 40 ఏళ్లుగా గెలవని మంగళగిరిని ఎంచుకుని నేను పోటీచేశా. మొదటిసారి ఓడిపోయాను. రెండోసారి కసితో పనిచేసి రాష్ట్రంలో మూడో అత్యధిక మెజార్టీతో విజయం సాధించాను. నన్ను ఎంతో ఎగతాళి చేశారు. గెలుపే లక్ష్యంగా పెట్టుకుని పనిచేశా. పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

**బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి**

నేను తీసుకున్న రెండో సాహసోపేత నిర్ణయం విద్యాశాఖ తీసుకోవడం. చాలామంది వద్దన్నారు. ఛాలెంజ్‌లు అంటే నాకు చాలా ఇష్టం. ఆ ఛాలెంజ్ లు స్వీకరిస్తా. ఏపీలో ప్రభుత్వ విద్య ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని చెప్పాను. విద్యాశాఖలో సంస్కరణలు తీసుకువచ్చాం. దేశం మొత్తం రాష్ట్రం వైపు చూసేలా విద్యావ్యవస్థను తీర్చిదిద్దే బాధ్యత మన ప్రభుత్వం తీసుకుంటుంది. పిల్లలు ఛాలెంజ్‌లను నవ్వుతూ స్వీకరించాలి. విశాఖలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో 3 లక్షల మందికి పైగా యోగసనాలు వేసి గిన్నీస్ రికార్డ్ సాధించాం. ఇందుకు మంత్రులందరం ఛాలెంజ్‌గా తీసుకుని పనిచేశాం. యువతకు ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. అనేక పెట్టుబడులు తీసుకువస్తున్నాం. బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి. దేశంలో మార్పు కోసం కష్టపడాలి. రాజకీయాల ద్వారా ఆ మార్పు తీసుకురావాలి. బాగా చదవండి. జీవితంలో సెటిల్ అయి దేశానికి సేవ చేసేందుకు తిరిగి రాజకీయాల్లోకి రావాలని మంత్రి లోకేష్ సూచించారు.

అంతకుముందు కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్ తదితరులు ఘనస్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్ల ఎమ్మెల్యే వి.నరేంద్ర వర్మ, చీరాల ఎమ్మెల్యే ఎంఎమ్ కొండయ్య, మాజీ ఎమ్మెల్యే గరటయ్య, బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళీ, బాపట్ల ఎస్పీ తుషార్ డూడీ, తదితరులు పాల్గొన్నారు.










# బాపట్ల జిల్లాలో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం





బాపట్ల (చైతన్యరథం): ఇంకొల్లు పట్టణంలో మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నూతనంగా నెలకొల్పిన డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను ప్రారంభించేందుకు వెళుతున్న విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు బాపట్ల జిల్లాలో సోమవారం పార్టీ నేతలు, కార్యకర్తలు, సామాన్య ప్రజానీకం ఘనస్వాగతం పలికారు. మంత్రి లోకేష్‌కు అడుగడుగునా నీరాజనాలు పలికారు. జిల్లా సరిహద్దుల్లో మార్టూరు మండలం దేగరమూడిలో పార్టీ నేతలు, శ్రేణులు ఘనంగా స్వాగతం పలకగా, మంత్రి లోకేష్ కాన్వాయ్ ను ఆపి ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. మార్టూరులో మంత్రి లోకేష్‌కు గజమాలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. దారంతా పూలు జల్లుతూ పెద్దఎత్తున పార్టీ నినాదాలతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు సందడి చేశారు. మంత్రి లోకేష్‌ను కలిసేందుకు పెద్దఎత్తున సామాన్య ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. కాన్వాయ్‌ను ఆపి ప్రతిఒక్కరికి అభివాదం చేసి మంత్రి లోకేష్ ముందుకు సాగారు. ముప్పవరం బైపాస్ వద్ద మంత్రి లోకేష్‌కు పార్టీ నేతలు, కార్యకర్తలు అపూర్వ రీతిలో స్వాగతం పలికారు.

















# మంత్రి లోకేష్‌కు నీరాజనాలు

బాపట్ల (చైతన్యరథం): బాపట్ల జిల్లా పంగులూరు, ఇంకొల్లు మండలాల్లో విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌కు సోమవారం టీడీపీ నాయకులు, శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి లోకేష్‌కు అడుగడుగునా అపూర్వ రీతిలో స్వాగతం పలికారు. జె.పంగులూరు, ఆరికట్లవారిపాలెం, గంగవరం గ్రామాల్లో మంత్రి లోకేష్‌కు జనం నీరాజనాలు పలికారు. పుష్పగుచ్ఛాలు, పూలమాలలతో మంత్రి లోకేష్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ప్లకార్డులు, ఫ్లెక్సీలతో పాటు బాణసంచా కాల్చుతూ పార్టీ శ్రేణులు సంబరాలు చేశారు. మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించుకుని దారిపొడవునా మహిళలు ఘనస్వాగతం పలికారు. ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ మంత్రి లోకేష్ ముందుకు సాగారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.



















# మంచి ఆర్మీ అధికారులుగా విద్యార్థులను తీర్చిదిద్దుతాం



- ఫీల్డ్ మార్షల్ మానెక్ షా లాంటి వారు కొంతమందైనా తయారుకావాలి
- పిల్లల చదువుల కోసం తల్లిదండ్రుల త్యాగాలు మరువలేనివి
- మిలటరీ ట్రైనింగ్, క్రమశిక్షణ నేర్పటం సైనిక్ స్కూల్ లక్ష్యం
- ఎందరు పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే
- ఇంకొల్లులో డాక్టర్ డీవీఆర్ స్కూల్ ప్రారంభోత్సవంలో నేతల ఉద్ఘాటన


ఇంకొల్లు (చైతన్యరథ): ఫీల్డ్ మార్షల్ మానెక్ షా లాంటి వారు కొంతమందైనా తయారు కావాలనే లక్ష్యంతో సైనిక్ స్కూల్‌ను ఏర్పాటుచేసినట్లు మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బాపట్ల జిల్లా ఇంకొల్లు -గంగవరం రోడ్డులో సోమవారం డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ ప్రారంభించిన అనంతరం ఏర్పాటుచేసిన సభలో పలువురు నేతలు ప్రసంగించారు. ముందుగా డీవీఆర్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్ మాట్లాడుతూ.. నాన్న పేరుతో సైనిక్ స్కూల్‌ను ప్రారంభించడం చాలా గర్వంగా ఉందన్నారు. స్కూల్‌కు నాన్న పేరు పెట్టడం, మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభించడం చాలా ఆనందంగా ఉంది. ఏపీలో మూడో సైనిక స్కూల్ ఇది. విద్యార్థులను మిలటరీ ఆఫీసర్స్ స్థాయికి తీసుకెళ్లడమే మా లక్ష్యం. మిలటరీ ట్రైనింగ్, ఫిజికల్ ఎడ్యుకేషన్‌తో పాటు వ్యక్తిత్వం, క్రమశిక్షణ నేర్పుతాం. మన దేశానికి సేవ చేసే గొప్ప అవకాశం ఈ స్కూల్ ద్వారా వస్తుందని నమ్ముతున్నానన్నారు.

**మంచి ఆర్మీ అధికారులు తయారుకావాలి**




డీవీఆర్ స్కూల్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ ప్రాంతంతో నాలుగు దశాబ్దాలుగా ప్రయాణం చేస్తున్నానన్నారు. ఆనాడు ప్రజలతో మమేకమైనప్పుడు లిఫ్ట్ ఇరిగేషన్ నా ప్రియమైన కార్యక్రమం. ఈ ప్రాంతంలో దాదాపు 50 లిఫ్ట్ ఇరిగేషన్ కార్యక్రమాలు చేపట్టాం. తర్వాత మంచినీటి పథకాలు. నెదర్లాండ్ స్కీమ్ ద్వారా దాదాపు 70 గ్రామాలకు తాగునీరు అందించాం. ఇళ్లు, రహదారులు, పాఠశాలలు నిర్మించాం. అనంతరం ఏర్పాటుచేసిన నివేదిత స్కూల్ తృప్తినిచ్చింది. నేను, చంద్రబాబునాయుడు ఇంగ్లీష్ మీడియంలో చదవలేదు. మా తర్వాత తరం ఇంగ్లీష్ మీడియంలో చదివారు. ఇక్కడి వారికి ఇంగ్లీష్ మీడియంలో చదివే అవకాశం కల్పించాలని నివేదిత స్కూల్ ఏర్పాటు చేశాం. విజయవంతంగా నడుస్తోంది. ఇప్పుడు జాతీయ స్థాయి ప్రమాణాలతో సైనిక్ స్కూల్‌ను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉంది. ఇక్కడ 16 గంటలపాటు యాక్టివిటీ ఉంటుంది. ఇవన్నీ ఇష్టంతో, కసితో చేస్తున్నాం. ఈ స్కూల్ ద్వారా 1971 యుద్ధంలో భారత్ కు అతిపెద్ద విజయాన్ని సాధించిపెట్టిన ఫీల్డ్ మార్షల్ మానెక్ షా లాంటి వారు కొంతమందైనా తయారైతే అదే సంతృప్తి. గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ చదువు కోసం ఆయన తల్లి ఎన్నో త్యాగాలు చేశారు. తన బంగారం మొత్తం విక్రయించి సుందర్ పిచాయ్‌ను చదివించారు. దేశానికి కీర్తిప్రతిష్ఠతలు తెచ్చిన వారిని సన్మానించేప్పుడు ముందుగా ప్రధాని మోదీ..సుందర్ పిచాయ్ తల్లి కాళ్లకు నమస్కారం చేశారు. పిల్లల చదువుల కోసం తల్లిదండ్రుల త్యాగాలు మరువలేనిది. సుందర్ పిచాయ్ మాదిరిగా ఇక్కడి పిల్లలు ఎదగాలనే కాంక్షతో ఈ స్కూల్ ను నెలకొల్పాం. ఇక్కడ చదివిన విద్యార్థులు మంచి ఆర్మీ అధికారులు కావాలని దగ్గుబాటి ఆకాంక్షించారు.

**సైనిక్ స్కూల్ సక్సెస్ కావాలి: ఎమ్మెల్యే ఏలూరి**




పరుచూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ.. మనది పూర్తిగా గ్రామీణ ప్రాంతం అన్నారు. ఇక్కడ శ్రమను నమ్ముకుని ఎంతోమంది ఉన్నతస్థాయికి ఎదిగారు. ప్రతి గ్రామం నుంచి ఇంజనీర్లు, డాక్టర్లు, సైనికులుగా ఎదిగినవారు ఉన్నారు. ఈ ప్రాంతంలో సైనిక్ స్కూల్‌ను ఏర్పాటుచేయడం అభినందనీయం. పర్చూరు నియోజకవర్గానికి ఏ అవసరం వచ్చినా మంత్రి నారా లోకేష్ అండగా నిలుస్తారు. పొగాకు రైతుల సమస్యను పరిష్కరించారు. సమర్థులైన వ్యక్తులకు సముచిత స్థానం కల్పించినప్పుడు పేదలకు న్యాయం జరుగుతుంది. సైనిక్ స్కూల్ సక్సెస్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

**ఆ ఘనత కూటమి ప్రభుత్వానిదే: మంత్రి అనగాని**




మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. డీవీఆర్ సైనిక్ స్కూల్ ఏర్పాటుచేసిన దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎంపీ పురందేశ్వరి, హితేష్ చెంచురామ్‌కు అభినందనలు తెలుపుతున్నానన్నారు. వెనుకబడిన ప్రాంతంలో సైనిక్ స్కూల్ ఏర్పాటుచేయడం అభినందనీయం. వెన్నుచూపని వీరత్వం సైనికుల సొంతం. ఇలాంటి అవకాశాన్ని ఈ ప్రాంత వాసులు సద్వినియోగం చేసుకోవాలి. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా మార్చేందుకు ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటోంది. వైసీపీ పాలనలో విద్యారంగం 19వ స్థానానికి దిగజారింది. ఇప్పుడు సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యార్థి మిత్ర కిట్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అందజేస్తున్నాం. పేరెంట్స్-టీచర్ మీటింగ్‌లు ఏర్పాటుచేస్తున్నాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. తండ్రికి తగ్గ తనయుడిగా నిలిచిన నారా లోకేష్‌ను అందరూ బలపరచాలని మంత్రి అనగాని పిలుపు ఇచ్చారు.

**తల్లికి వందనం కింద రూ.10వేల కోట్లు ఇవ్వడం చరిత్ర: మంత్రి గొట్టిపాటి**





మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. మేం అందరం తెలుగుమీడియంలో చదువుకుని పిల్లలను ఇంగ్లీష్ మీడియంలో చదివిస్తున్నాం. సైనిక్ స్కూల్ ద్వారా మంచి అధికారులను తయారుచేయాలనే లక్ష్యం నెరవేరాలని కోరుకుంటున్నాను. దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఒక్కరోజే తల్లికి వందనం పథకం కింద తల్లుల ఖాతాల్లో రూ.10వేల కోట్లు జమచేశాం. గతంలో ఎంతమంది పిల్లలు ఉన్నా ఒక్కరికే ఇచ్చారు. ఇద్దరు పిల్లల్లో ఎవర్ని చదివించుకుంటారో తేల్చుకో అంటూ తల్లులకు పరీక్ష పెట్టారు. ఇప్పుడు ఎంతమంది ఉన్నా అందర్నీ కూటమి ప్రభుత్వం చదివిస్తోందని మంత్రి గొట్టిపాటి అన్నారు.

**సమాజంలో రుగ్మతలను తొలగించేదే నిజమైన విద్య: ఎంపీ పురందేశ్వరి**




ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ.. విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే ధృడసంకల్పంతో సైనిక్ స్కూల్‌ను ఏర్పాటుచేశాం. సమాజంలో రుగ్మతలను తొలగించేదే నిజమైన విద్య. ఇక్కడ శారీరక, మానసిక ధృడత్వంతో పాటు దేశభక్తిని పెంపొందించే విద్యను అందిస్తాం. తల్లికి వందనం ద్వారా నేడు అందరికీ సాయం అందిస్తున్నాం. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అందరి భాగస్వామ్యం అవసరమని ఎంపీ పురందేశ్వరి అన్నారు.

చైతన్యరథం

# రాజధానిలో మరో ఆరు సంస్థలకు భూములు

- గతంలో నాలుగింటికి ఇచ్చిన భూములపై మార్పులు
- రెండు సంస్థలకు ఇచ్చినవి రద్దు చేస్తూ నిర్ణయం
- ఇప్పటివరకూ 74 సంస్థలకు భూకేటాయింపులు
- గత ప్రభుత్వ నిర్వాకంతో సంస్థలు వెళ్లిపోయాయి
- మొత్తం 16 అంశాల్లో 12 అంశాలకు ఆమోదం
- మంత్రివర్గ ఉపసంఘం తర్వాత మంత్రి నారాయణ



అమరావతి (చైతన్యరథం): గత ప్రభుత్వ నిర్వాకం, మూడు రాజధానుల దెబ్బకు కొన్ని సంస్థలు భయపడి రాష్ట్రం నుంచి వెళ్లి పోయాయని మంత్రి పొంగూరి నారాయణ విమర్శించారు. గతం లో భూకేటాయింపులు చేసిన సంస్థలు ఇప్పుడు సరిగా స్పందించ డం లేదని పేర్కొన్న ఆయన..తాజాగా అమరావతిలో కొత్తగా 10 సంస్థలకు భూకేటాయింపులు చేస్తూ మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. మొత్తం నాలుగు సంస్థలకు గతంలో చేసిన కేటాయింపుల్లో మార్పులు చేయగా..కొత్తగా ఆరు సంస్థలకు సబ్‌కమిటీ కేటాయింపులు చేసినట్లు తెలిపారు. గతంలో కేటాయించిన రెండు సంస్థలకు భూముల కేటాయింపులు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకునట్లు తెలిపారు. సచివాల యంలో జరిగిన భూ కేటాయింపుల మంత్రివర్గ ఉపసంఘం సమావేశా నికి మంత్రు లు నారాయణ, టీజీ భరత్ హాజరయ్యారు. మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ వర్చువల్‌గా హాజరయ్యారు. సమావేశం ముగిసిన తర్వాత మంత్రి నారాయణ మీడియాకు వివరాలు వెల్ల డించారు. రాజధాని భూకేటాయింపుల సబ్‌కమిటీ 18వ సమావే శం జరిగినట్లు తెలిపారు. మొత్తం 16 అంశాల్లో 12 అంశాలకు సబ్ కమిటీ ఆమోదం తెలిపింది. వీటిలో 2014-19 మధ్య కాలం లో భూములు కేటాయించిన పలు సంస్థలకు తిరిగి కేటాయింపు ల్లో మార్పులు చేస్తూ సబ్ కమిటీ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(సీబీఐ)కు రెండు ఎకరాలు, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు రెండు ఎకరాలు, స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు ఐదు ఎకరాలు, ఏపీ కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌కు మూడు ఎకరాలు కేటాయింపులను కొనసాగిస్తూ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ఈ నాలుగు సంస్థలకు గతంలో కేటాయించిన భూ కేటాయింపులను రివైజ్ చేసి ఆమోదం తెలిపి నట్లు వివరించారు. అలాగే 2014-19లో కేటాయించిన రెండు సంస్థలకు భూ కేటాయింపులను రద్దు చేసినట్లు చెప్పారు. గెయిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, అంబికా అగర్ బత్తి సంస్థకు చేసిన కేటాయింపులు రద్దు చేస్తూ కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం తీసు కున్నట్లు వివరించారు. కొత్తగా మరో ఆరు సంస్థలకు భూ కేటా యింపులు చేసినట్లు తెలిపారు. ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు రెండు ఎకరాలు, ఏపీ గ్రామీణ బ్యాంక్‌కు రెండు ఎకరాలు, సెంట్ర ల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 0.4 ఎకరాలు, ఇంటెలిజెన్స్ బ్యూరోకి 0.5 ఎకరాలు, బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్‌కి 0.5 ఎకరాలు, బీజేపీ కార్యాలయానికి రెండు ఎకరాల చొప్పున కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. 2014-19 మధ్య కాలంలో 130 సంస్థలకు 1270 ఎకరాలు కేటా యించగా గత ప్రభుత్వ నిర్వాకం, మూడు ముక్కలాటతో పలు సంస్థలు భయపడి వెనక్కి వెళ్లిపోయాయి. ఆయా సంస్థలతో సంప్రదింపులు జరిపి తిరిగి కేటాయింపుల విషయంలో నిర్ణయం తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటివర కూ 64 సంస్థలకు 884 ఎకరాలు కేటాయించగా.. నేడు మరో 10 సంస్థలకు కేటాయింపులు పూర్తి చేశామన్నారు. భూకేటా యింపులు చేసిన సంస్థలు వీలైనంత త్వరగా నిర్మాణాలు ప్రారం భిస్తాయని పేర్కొన్నారు. అమరావతిలో ఇప్పటికే 10 వేల మందికి పైగా కార్మికులు పనుల్లో నిమగ్నమయ్యారు. వర్షాలు తగ్గుముఖం పట్టే నాటికి మొత్తం 20 వేల మంది కార్మికులతో పనులు శరవే గంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# గోదావరికి పర్యాటక సొబగులు

- 26న అఖండ ప్రాజెక్టుకు శంకుస్థాపన
- అతిథిగా కేంద్ర పర్యాటక మంత్రి షెకావత్
- రూ.94.44 కోట్ల వ్యయంతో పనులకు శ్రీకారం
- హేవలాక్ వంతెన, పుష్కర్ ఘాట్ అభివృద్ధికి చర్యలు
- పర్యాటక కేంద్రాలుగా బ్రిడ్జిలంక, కడియం నర్సరీ
- మారనున్న కోట సత్తెమ్మ ఆలయం రూపురేఖలు
- 2027 గోదావరి పుష్కరాల నాటికి పనులు పూర్తి
- కేంద్ర నిధులు రూ.375 కోట్లతో టూరిజం అభివృద్ధి
- రుషికొండ ప్యాలెస్‌పై త్వరలో నిర్ణయం తీసుకుంటాం
- త్వరలో సమగ్ర విధానంతో ఫిల్మ్ పాలసీకి రూపకల్పన
- పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



రాజమండ్రి(చైతన్యరథం): అఖండ గోదావరి పర్యాటక ప్రాజె క్టుకు జూన్ 26న ఉదయం 10 గంటలకు కేంద్ర పర్యాటక, సాం స్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరి శంకుస్థాపన చేస్తారని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. సోమవారం నగరంలోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమా వేశంలో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు, కేంద్రం ద్వారా రాష్ట్ర పర్యాటకానికి వచ్చిన నిధులు, యోగాంధ్ర-2025 విజ యం, తమిళనాడు మురగన్ సదస్సు, తాజా రాజకీయ అంశా లు, సినిమా పాలసీ తదితర అంశాలపై కూలంకషంగా వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోత్సాహంతో కేంద్రం ద్వారా రాష్ట్రాని కి దాదాపు రూ.375 కోట్ల నిధులు పర్యాటక అభివృద్ధి కార్యక్ర మాలకు మంజూరయ్యాయని తెలిపారు. అఖండ గోదావరి ప్రా జెక్టుకు శంకుస్థాపన కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి పనులన్నీ పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తెస్తామ న్నారు. తద్వారా ఏటా దాదాపు 15-20 లక్షల మంది పర్యాటకు లు వచ్చే అవకాశముందని, 8 వేల మందికి పైగా ఉపాధి అవకా శాలు కలుగుతాయన్నారు.

### హేవలాక్ వంతెన పునర్నిర్మాణం

కేంద్ర ప్రభుత్వ పథకం శాస్కి (స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్‌మెంట్) స్కీమ్ ద్వారా దాదాపు రూ.94.44 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన అఖండ గోదావరి ప్రాజెక్టుతో గోదావరి పరివాహక ప్రాంతాలు కొత్త శోభ సంతరించుకోనున్నా యని వెల్లడించారు. ఈ నిధులతో 127 ఏళ్ల చరిత్ర గలిగి వారస త్వ సంపద హేవలాక్ వంతెన పునర్నిర్మించి చారిత్రక, సాంస్కృతి క, వినోద కార్యక్రమాలకు వేదికగా చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అందులో భాగంగా 2.7 కి.మీ వంతెనపై 54 స్పాన్‌లు ఉన్నాయని, వీటిలో 25 స్పాన్‌లను అభివృద్ధి చేయాలని నిర్ణయిం చినట్లు వెల్లడించారు. సందర్శకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు 10 బఫర్ స్పేస్‌లు ఏర్పాటు చేయనున్నామని తెలి పారు. ఉపయోగంలో లేని బ్రిడ్జిని కూల్చేద్దామని రైల్వే శాఖ భావిం చినప్పుడు ఉభయ గోదావరి జిల్లాల ప్రజల సెంటిమెంట్ ను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు.

### పుష్కర్ ఘాట్ అభివృద్ధి..బ్రిడ్జిలంకలో టెంట్ సిటీ

18వ స్పాన్ అనంతరం 120 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బ్రిడ్జి లంకలో టెంట్ సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గోదావరి నది వెంట ఘాట్‌లకు వెళ్లేలా బ్రిడ్జిలంక వద్ద బోటింగ్ సౌకర్యం అందు బాటులోకి తీసుకొస్తామని తెలిపారు. గేమింగ్ జోన్ ఏర్పాటు చేసి పర్యాటకులకు ఆహ్లాదం కల్పిస్తామని తెలిపారు. అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టులో భాగంగా హేవలాక్ వంతెన పక్కనే ఉన్న పుష్కర్ ఘాట్ల అభివృద్ధికి ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, తొలుత పుష్కర్ ఘాట్ సుందరీకరణ పనులు ప్రారంభిస్తామని వివరించారు. అధ్యాత్మిక గమ్యస్థానంగా పుష్కర్ ఘాట్‌ను తీర్చిది ద్దుతామని తెలిపారు. హేవలాక్ వంతెన, పుష్కర్ ఘాట్ రెండింటిని అనుసంధానించి డైనమిక్ టూరిస్ట్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు చెప్పారు.

### కడియం నర్సరీ, సత్తెమ్మ ఆలయం, నిడదవోలు

దేశంలో అతి పెద్ద నర్సరీలో ఒకటైన కడియం నర్సరీలను ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌గా అభివృద్ధి చేస్తామని చెప్పారు. నిడద వోలు మండలం తిమ్మరాజుపాలెంలో కోట సత్తమ్మ దేవాలయాన్ని అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా అదనపు యాత్రికుల వసతి గృహాలు ఏర్పాటు చేసి ఆలయ రాజగోపురం ఆధునికీకరించను న్నట్లు తెలిపారు. డీపీఆర్‌లో అంతర్భాగం చేసి ఆలయంలో అవస రమైన మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. దేశం లో రెండవ పొడవైన నదిగా పేరుగాంచిన గోదావరి కాలువను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది గోదావరి హారతి ఘాట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శాస్కి (స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్‌మెంట్) స్కీమ్ ద్వారా రూ.94.44 కోట్లతో అఖండ గోదావరి, రూ.75.91 కోట్లతో గండికోట ప్రాజెక్టుల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రసాద్ స్కీమ్, స్వదేశీ దర్శన్ -2 నిధుల ద్వారా రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి చర్యలు తీసుకుంటు న్నామని వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అమరావతి, నాగార్జున కొండ, తొట్లకొండ, బావికొండ, ఆదుర్రు, ఘంటసాల తదితర బౌద్ధ ప్రాంతాలను బుద్ధిస్ట్ సర్క్యూట్‌గా అభివృ ద్ధి చేస్తామని తెలిపారు. అఖండ గోదావరి ప్రాజెక్టు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తే ఏటా దాదాపు 15 -20 లక్షల మంది పర్యాటకులు వచ్చే అవకాశముందని, తద్వారా 8 వేల మందికి పైగా యువతకు ఉపాధి కలిగి, ఆర్థిక అభివృద్ధి జరుగు తుందని భావిస్తున్నట్లు తెలిపారు.

### 2027 గోదావరి పుష్కరాల నాటికి పూర్తి

గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టు పనులు పూర్తిచేయనున్న ట్లు తెలిపారు. రాష్ట్రంలో ఒబెరాయ్ గ్రూప్ 5 ప్రాంతాల్లో తమ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందని వివరించారు. పిచ్చుకలంకలో రిసార్ట్‌లు ఏర్పాటు చేసేందుకు వారి బోర్డు తీర్మా నించిందని తెలిపారు. త్వరలో పిచ్చుకలంక పర్యటనకు ఒబెరాయ్ గ్రూప్ వస్తుందన్నారు. ఆ పర్యటన తర్వాత ప్రాజెక్టు పట్టాలెక్కు తుందని తెలిపారు. తమిళనాడులో మురగన్ భక్తవరగళ్ మానా డులో పవన్‌కళ్యాణ్ పాల్గొని అద్భుతంగా ప్రసంగించారని తెలిపారు.

### సమగ్ర విధానంతో ఫిల్మ్ పాలసీ

రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందాలని భావించి సీఎం, డిప్యూటీ సీఎంలు అందరికీ ఉపయోగడపడేలా సమగ్ర విధానంతో కూడిన ఫిల్మ్ పాలసీ రూపకల్పనకు చర్యలు చేపట్టిన ట్లు వెల్లడించారు. సినిమారంగానికి చెందిన అందరితో చర్చించి పాలసీపై తగు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ప్రతి సిని మా విడుదల సమయంలో తరచూ కొన్ని సమస్యలు ఎదురవు తుంటాయని..వాటికి చెక్ పెడతామని చెప్పారు. ఏ కొందరికో ఉపయోగడేలా కాకుండా అందరికీ ఉపయోగపడేలా సమగ్ర విధానంతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. విశాఖలో అంతర్జాతీయ యోగా విజయవంతం కావడం ఆనందంగా ఉంది. యోగాను జీవితాంతం కొనసాగించాలన్నదే సీఎం చంద్ర బాబు ఉద్దేశం. మోదీ ఆమోదంతో ప్రభుత్వ పాఠశాలల్లో యోగా ను ఒక కార్యక్రమంగా, పాఠ్యాంశంగా తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిపారు.

### రుషికొండ ప్యాలెస్‌పై త్వరలో నిర్ణయం

గతంలో ఉన్న పర్యాటక రిసార్ట్‌ల స్థానంలో గత ప్రభుత్వం రుషికొండ ప్యాలెస్ నిర్మాణం చేపట్టడం వల్ల పర్యాటక శాఖకు వచ్చే ఆదాయం కోల్పోయింది. ప్రస్తుతం ప్యాలెస్ మెయింటెనెన్స్ కు విపరీతంగా ఖర్చవుతోంది. దాన్ని అప్పు చేసి కట్టాల్సి పరిస్థి తి దాపురించింది. దాన్ని ప్రజలకు ఉపయోగపడేలా సీఎం ఆలో చిస్తున్నారు..త్వరలో స్పష్టమైన నిర్ణయం తీసుకుంటారు.

### జగన్ వ్యాఖ్యలు దేనికి సంకేతం?

బాధ్యత కలిగిన నాయకులు రపా రపా .. అంటూ సినిమా డైలాగులు బహిరంగంగా వాడి ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టడం సరికాదని ఆగ్రహించారు. అలాంటి వాళ్ల మీద ఉక్కుపాదం మోపేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. అలాంటి వ్యక్తులను రాజకీయాల నుంచి బహి ష్కరించేలా ప్రజలు తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.

# గతం మరిచి
# జగన్ నంగనాచి కబుర్లు

- ఐదేళ్ల పాలనలో ప్రతిపక్షనేతలను రోడ్లపైకి రానిచ్చారా
- ఎక్కడికక్కడ నిర్బంధాలు, అక్రమ అరెస్టులు, కేసులు
- రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడు జగన్
- కారుకింద పడి దళితుడు గాయపడితే పక్కకు లాగేసి వెళ్లిపోతారా
- వెంటనే ఆసుపత్రికి తీసుకెళితే సింగయ్య బతికేవాడేమో
- రాజకీయం తప్ప మనుషుల ప్రాణాలంటే లెక్కలేదా
- జగన్‌పై తీవ్రంగా మండిపడ్డ హోంమంత్రి అనిత




అమరావతి (చైతన్యరథం): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. వైసీపీని చూస్తుంటే రాజకీయాలు దిగజారిపోయాయన్న ఆవేదన కలుగుతోందన్నారు. జగన్‌కు మానవత్వం లేదు.. హింసను ప్రేరేపిస్తున్నారని మండిపడ్డారు. సోమవారం ఏపీ సచివాలయంలో హోంమంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. జగన్‌కు సత్తెనపల్లి పర్యటన సందర్భంగా జడ్‌ప్లస్ సెక్యూరిటీ కల్పించామని స్పష్టం చేశారు. పరామర్శకు వెళ్తూ జగన్ రోడ్‌షో చేశారని ధ్వజమెత్తారు. ఉదయం పదిన్నరకు తాడేపల్లి నుంచి బయల్దేరిన జగన్.. సాయంత్రం 4 గంటలకు రెంటపాళ్ల చేరుకున్నారని తెలిపారు. జగన్ కావాలనే బలప్రదర్శన చేసుకుంటూ వెళ్లారని తప్పుబట్టారు. జగన్ వాహనం కింద ఓ వ్యక్తి పడినా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. కారు కింద పార్టీ కార్యకర్త పడినా గుర్తించకపోవడం దారుణం. గాయపడిన వ్యక్తిని దయ, జాలి లేకుండా పక్కకు లాగి ముళ్లపొదల్లో పడేశారు. సకాలంలో ఆస్పత్రికి తీసుకెళ్తే ఆ వ్యక్తి బతికేవారేమో. జగన్‌కు రాజకీయ లబ్ధి తప్పించి.. మనుషుల ప్రాణాలంటే లెక్కలేదా? రోడ్డు ప్రమాదాల సమయంలో బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులు సాయం చేస్తారు. గాయపడిన వారిని దగ్గరుండి ఆస్పత్రికి చేరుకునేలా సాయం చేస్తారు. అవేవీ చేయకపోగా.. ఇద్దరు వ్యక్తులు చనిపోయినా జగన్ తన పర్యటన కొనసాగించారని మంత్రి అనిత తప్పుబట్టారు..

దళితుడు సింగయ్య..జగన్ కారు టైర్ కింద నలిగిపోయినా పట్టించుకోలేదని మండిపడ్డారు. బెట్టింగ్‌లో అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్న వ్యక్తికి విగ్రహం పెట్టించారని విమర్శించారు. జగన్ వాహనం కిందపడే సింగయ్య నలిగిపోయినట్లు వీడియో ఉందని అన్నారు. సింగయ్య మృతిని వైసీపీ నేతలు నిస్సిగ్గుగా సమర్థిస్తున్నారని. జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడని ఆరోపించారు. జగన్ కావాలనే విద్వేషాలు రెచ్చగొడుతున్నారని హోంమంత్రి అనిత ధ్వజమెత్తారు.

### హింసను సమర్థించుకుంటున్నారు

నాయకులు అనే వారు ఎంతో బాధ్యతగా ఉండాలి. రాజకీయ పరిస్థితులు జగన్ వచ్చాక ఇంతగా దిగజారిపోయాయా అనిపిస్తోంది. హింసను జగన్ సమర్థించుకుంటున్నారు. బెట్టింగ్లో ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి కుటుంబాన్ని ఏడాది తర్వాత పరామర్శిస్తారా? చేసిన తప్పును సమర్థించుకోవడం మరీ దారుణం. రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడు జగన్. గతంలో సత్యసాయి జిల్లాకు వెళ్లినప్పుడు కూడా రచ్చరచ్చ చేశారు. పొదిలి వెళ్ళినప్పుడు కూడా మహిళలు, పోలీసులపై రాళ్ల దాడి చేశారు. ఆ వెంటనే రెంటపాళ్ల వెళ్తాం అన్నారు. అనుమతించిన సంఖ్యలోనే నాయకులను తీసుకువెళ్లాలని చెప్పాం. పోలీసులు మరీమరీ చెప్పారు. అయినా వినిపించుకోలేదు. ఆ గ్రామంలో ఇరుకు రహదారులు ఉన్నాయని, అందువల్ల కేవలం మీ కాన్వాయ్ తో పాటు, మూడు వాహనాలు, వంద మంది పార్టీ కార్యకర్తలు, నేతలు మాత్రమే రావాలని పోలీసులు ఇచ్చిన నోటీసులను ఉల్లంఘించి జగన్ ఎలా వస్తారని హోంమంత్రి నిలదీశారు. పరామర్శకు వెళ్లినప్పుడు ఎలా వెళ్లాలో కూడా జగన్‌కు తెలియాదా? బలప్రదర్శన చేయడానికే జగన్ బయటకు వచ్చినట్లుంది. రప్పా రప్పా నరుకుతాం అంటే తప్పేంటని అడగడం జగన్ మానసిక స్థితిని తెలియజేస్తోంది. పరామర్శకు వెళ్లే వ్యక్తి రోడ్ షో చేశారు. జగన్ నిర్లక్ష్యం కారణంగా ఇద్దరు వ్యక్తుల చనిపోయారు. అయినప్పటికీ ఇంకా సమర్థించుకోవడం దారుణం. జగన్ వాహనం కింద సింగయ్య పడిపోయినట్లు వీడియో బయటకు వస్తే.. అది మార్ఫింగ్ అని కూడా వైసీపీ నేతలు అంటున్నారు. ఇంత దారుణమా. మంత్రి నారా లోకేష్ పరామర్శకు వెళ్తే కనీసం ఫొటో కూడా తీసుకోనివ్వరు... అది ఆయన రాజకీయ పరిణతి. పరామర్శకు వెళ్లే వ్యక్తికి 7గంటల పాటు రోడ్ షో అవసరమా? పరామర్శను బలప్రదర్శనగా మార్చుకుంటారా? జగన్, అతని మనుషులు రాజకీయాలను దిగజారుస్తున్నారు. మానవత్వం లేకుండా హింసను ప్రేరేపిస్తున్న రాజకీయ నాయకులను ఏమనాలో కూడా అర్థం కావట్లేదు. సమాజంలో జగన్ లాంటి మనుషులు ఉండటం అవసరమా అని ప్రతీ ఒక్కరూ ఆలోచించాలని హోంమంత్రి అనిత హితవు పలికారు.

### గతం మరిచి అసత్యాలు

జగన్ నంగనాచిలా ఇంట్లో కూర్చుని అసత్య ట్వీట్‌లు పెడితే ప్రజలు నమ్మేస్తారనుకుంటున్నాడా? సింగయ్య మృతితో నాకేంటి సంబంధం అంటూ జగన్ దిగజారి మాట్లాడుతున్నాడు. ప్రాథమిక సమాచారం ఆధారంగానే ఆ రోజు ఎస్పీ వేరే వాహనం ఢీ కొట్టిందని చెప్పారు. ఆధారాలు దొరికాక అదే ఎస్పీ కేసును ముందుకు తీసుకెళ్లారు. గతంలో చంద్రబాబు పర్యటనలకు మేం ఆంక్షలు విధించామా అని జగన్ ఎదురు ప్రశ్నిస్తున్నారు. మీరు చేసినవన్నీ మర్చిపోయి ఇప్పుడు మాట్లాడటం దారుణం. ఐదేళ్లపాటు ప్రతిపక్షనేతలను రోడ్లమీదకు రానిచ్చారా. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పల్నాడు జిల్లా ఆత్మకూరులో తెలుగుదేశం కార్యకర్తలు, నేతలను ఊరు నుంచి తరిమేస్తే వారిని పరామర్శించేందుకు బయలుదేరిన చంద్రబాబును ఇంటి నుంచి బయటకు రానివ్వకుండా గేట్లను తాళ్లతో కట్టేసిన విషయం జగన్ మరిచిపోతే ఎలా. విశాఖపట్నంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను పరామర్శించేందుకు వెళ్లగా ఎయిర్‌పోర్టులో చంద్రబాబును ఉదయం నుంచీ సాయంత్రం వరకు నిలిపివేయడంతో పాటు, ఆయన పైనే ఎదురు కేసు పెట్టిన విషయం గుర్తులేదా. తిరుపతిలో స్థానిక సంస్థల ఎన్నికలలో జరుగుతున్న అరాచకాన్ని, దాడులకు గురైన కార్యకర్తలను పరామర్శించేందుకు వెళ్లగా, అక్కడ టీడీపీ అధినేత చంద్రబాబును ఎయిర్‌పోర్టులో నిలిపివేస్తే, ఆయన ఎయిర్‌పోర్టులోనే నేలపై కూర్చుని నిరసన వ్యక్తం చేసిన విషయం జగన్ ఎలా మరచిపోయారని ప్రశ్నించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను విశాఖపట్నంలో నోవాటెల్ హోటల్ లో నిర్బంధించిన వైనాన్ని, విజయవాడకు వస్తున్న పవన్ కళ్యాణ్‌ను జగ్గయ్యపేట వద్ద జాతీయ రహదారి వద్ద అడ్డుకుంటే, ఆయన రహదారిపైనే బైటాయించిన విషయాన్ని జగన్ మరచిపోయారా అని హోంమంత్రి అనిత నిలదీశారు. లోకేష్ యువగళం పాదయాత్రలో మైకు, స్టూలు కూడా లాక్కుని పారిపోలేదా? జడ్ ప్లస్ భద్రతలో భాగంగా జగన్‌కు ఎలాంటి భద్రత కల్పించాలో అదే స్థాయిలో కల్పిస్తున్నాం. గతంలో కందుకూరులో తొక్కిసలాట జరిగి తెలుగుదేశం కార్యకర్తలు చనిపోతే చంద్రబాబు వెంటనే మీటింగ్ రద్దు చేశారు. ఆస్పత్రికి వెళ్లి వెంటనే క్షతగాత్రులను పరామర్శించారు. మరుసటి రోజే బాధిత కుటుంబాల ఇంటికి వెళ్లి పరామర్శించారని హోంమంత్రి అనిత గుర్తు చేశారు.

# మాస్టర్‌ప్లాన్ ప్రకారం దుర్గమ్మ ఆలయ అభివృద్ధి

## - దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడి

విజయవాడ (చైతన్యరథం): భక్తుల అవసరాలకు తగ్గట్లుగా మాస్టర్‌ప్లాన్ ప్రకారం విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన కనకదుర్గమ్మ ఆలయ అభివృద్ధి పనులు చేపడతామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. అభివృద్ధి పనులు మరింత త్వరగా చేసేందుకు నగర మున్సిపల్ కమిషనర్‌తోపాటు ఎంపీ, ఎమ్మెల్యేలంతా కలిసి సమష్టి నిర్ణయం తీసుకున్నామన్నారు. అందుకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సైతం అధికారులు ఇచ్చారన్నారు. అమ్మవారి ఆలయనికి వచ్చే భక్తుల పార్కింగ్ ఏర్పాట్లపై మాస్టర్ ప్లాన్ ప్రకారం ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు. స్టాండర్డ్ ఆపరేషన్ ప్రోసిజర్‌లో భాగంగా అన్న వితరణలో పూర్తి నాణ్యత ఉండే విధంగా చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే ప్రసాదాలు పూర్తి స్థాయి నాణ్యతతో ఉండాలని నిర్ణయించామన్నారు. ఇంద్రకీలాద్రిపై చెట్లను పెంచే కార్యక్రమాన్ని కూడా చేపట్టనున్నట్లు వివరించారు. భక్తులు సేద తీరేందుకు ప్రత్యేకంగా బల్లలు



సైతం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కేశ ఖండనశాలను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 28వ తేదీన మరోసారి సమావేశం కావాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సమావేశానికి పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, ఎండోమెంట్ కమిషనర్ హాజరవుతారన్నారు. ఇంజనీరింగ్ విభాగం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని.. వాటిపై అందరితో కలిసి చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

ఆలయానికి చెందిన కొన్ని స్థలాలు వివాదాల్లో ఉన్నాయని వివరించారు. వాటిలో కొన్ని తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించినవి కాగా.. మరికొన్ని ఇరిగేషన్ శాఖకు సంబంధించినవని సోదాహరణగా తెలిపారు. వీటిపై ఈ నెల 28వ తేదీన జరగనున్న సమావేశంలో సమగ్రంగా చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. మాస్టర్ ప్లాన్ రాగానే అభివృద్ధి పనులు మరింత త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారు. దసరా నవరాత్రుల అనంతరం కృష్ణా పుష్కరాల నాటికి అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. మంత్రి వర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపడతామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

# కూటమి ప్రభుత్వంతో రాష్ట్రంలో వెలుగులు

- ఏపీకి అండగా ప్రధాని మోదీ
- కుదేలైన ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతున్న సీఎం చంద్రబాబు
- పజలు గట్టిగా బుద్ధి చెప్పినా తీరు మారని వైసీపీ
- పిచ్చివేషాలు వేస్తే తొక్కి నారతీస్తాం
- సుపరిపాలనలో తొలి అడుగు సమావేశంలో ఉపముఖ్యమంత్రి పవన్



అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం విజయవంతంగా ఏడాది పాలన పూర్తి చేసుకుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తాను ఎప్పుడూ రాష్ట్రం బాగుకోసమే ఆలోచిస్తానని, 2019లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం విధ్వంస పాలన చేసిందని తెలిపారు. ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం సోమవారం ఏర్పాటు చేసిన సుపరిపాలనలో తొలి అడుగు సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. అధికారులు కూడా భయపడేవారు. ఆఖరికి చంద్రబాబును కూడా అనేక రకాలుగా వేధించారు. వైసీపీ పాలన చూశాక ఏపీకి ఎప్పటికైనా వెలుగు వస్తుందా అనుకున్నా. కుటుంబ సభ్యులతో సహా మమ్మల్ని అనేక ఇబ్బందులు పెట్టారు. సుపరిపాలన అందించాలనే లక్ష్యంతో అందరం ముందుకొచ్చాం. మా పోరాటాన్ని ప్రజలు గుర్తించి మాకు అండగా నిలిచారు. కూటమి ప్రభుత్వం రాకుంటే ఏపీ ఏమయ్యేదో అనిపిస్తోంది. ప్రధాని మోదీ రాష్ట్రానికి అండగా ఉన్నారు. కుదేలైన ఆర్థిక వ్యవస్థను సీఎం చంద్రబాబు గాడిన పెడుతున్నారు. ఏడాది కాలంలో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టాం. వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించింది. అవన్నీ సరిదిద్దుతున్నాం. గ్రామపంచాయతీలకు ఇచ్చే నిధులు పెంచాం. పల్లెపండగ ద్వారా గ్రామీణ రోడ్లకు మహర్దశ తెచ్చాం..

వైసీపీ నేతలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలే ఇప్పుడూ చేస్తున్నారు. గొంతులు కోస్తామనే బెదిరింపులకు, తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు. వైసీపీకి ప్రతిపక్ష హోదాకి కావాల్సిన సంఖ్య కూడా లేదు. ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా ప్రజలు గట్టిగా బుద్ధిచెప్పినా వైసీపీ వైఖరిలో ఏ మాత్రం మార్పు రాలేదు. శాంతిభద్రతల విషయంలో ఏమాత్రం ఉపేక్షించేది లేదు. మేం చట్టబద్ధంగా వ్యవహరించాలి కాబట్టి పద్ధతిగా ఉంటున్నాం. ఎన్నో దెబ్బలు తిని, ఇక్కడి వరకు వచ్చాం. పిచ్చివేషాలు వేస్తే తొక్కి నారతీస్తాం. ప్రజల్లో భయాందోళన కలిగించాలని చూస్తే సహించబోమని పవన్ హెచ్చరించారు.

# ఎంజేపీ ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు

- బూట్లు, నైట్ డ్రెస్‌లు కూడా...
- ఆర్ట్, క్రాఫ్ట్, సంగీత టీచర్లకు దశలవారీగా టీజీటీ స్కేల్ వర్తింపు
- బీసీ విద్యార్థులకు నీట్, ఐఐటీ శిక్షణ
- ఎంజేపీ విద్యా సంస్థల సొసైటీ బోర్డు ఆఫ్ గవర్నెన్స్ సమావేశంలో ఆమోదం
- మంత్రి సవిత అధ్యక్షతన సమావేశం



అమరావతి (చైతన్యరథం): ఎంజేపీ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఇస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. 13 ఉమ్మడి జిల్లాల్లో డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ పోస్టులు కూడా భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. ఆర్ట్, క్రాఫ్ట్, సంగీత టీచర్లకు టీజీటీ స్కేల్ వర్తింపజేయనున్నామన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవిత అధ్యక్షతన మహాత్మా జ్యోతిబా పూలే (ఎంజేపీ) బీసీ గురుకుల విద్యా సంస్థల సొసైటీ బోర్డు ఆఫ్ గవర్నెన్స్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఆర్థిక, ఆర్థికేతర సంబంధమైన 36 అంశాలపై చర్చించి, కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కొన్ని అంశాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించగా, మరికొన్ని అంశాలపై ఆమోదం తెలిపారు. ముందుగా టెన్త్, ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై సిబ్బందిని మంత్రి సవిత ప్రశంసించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలోనూ మరింత ఉత్తీర్ణత శాతం సాధించేలా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు.

ఎంజేపీ స్కూల్లో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్, ఆర్ట్, క్రాఫ్ట్, సంగీత టీచర్లకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. స్టాఫ్ నర్స్, ఆర్ట్, క్రాఫ్ట్, సంగీత టీచర్లకు దశలవారీగా టీజీటీ స్కేల్ అందజేయాలని ఎంజేపీ గురుకుల విద్యా సంస్థల సొసైటీ బోర్డు ఆఫ్ గవర్నెర్స్ సమావేశంలో ఆమోదం తెలిపారు.

**బాధిత విద్యార్థుల కుటుంబాలకు అండగా..**

ఏంజేపీ విద్యా సంస్థల్లో చదువుతూ ప్రమాదవశాత్తు ఎవరైనా విద్యార్థి మరణిస్తే బాధిత కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించారు. రూ.3 లక్షల నష్టపరిహారంతో పాటు దహన సంస్కారాలకు రూ.10 వేలు అందించాలని సమావేశంలో చర్చించారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి అనుమతులు తీసుకుంటామని మంత్రి సవిత తెలిపారు.

**ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు**

ఎంజేపీ కళాశాలల్లో చదివే బీసీ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, షూస్ అందజేయాలని సమావేశంలో నిర్ణయించారు. కళాశాల, పాఠశాల విద్యార్థులకు నైట్ డ్రెస్‌లు కూడా అందజేయనున్నారు. స్పోర్ట్స్ కిట్లు కూడా ఇవ్వడానికి గల సాధ్యాసాధ్యాలపై చర్చించారు.

**130 గెస్ట్ టీచర్ పోస్టుల భర్తీ**

2014-19 మధ్య ఏర్పాటు చేసిన 65 ఎంజేపీ విద్యా సంస్థల్లో గెస్ట్ పోస్టుల భర్తీకి బోర్డు సమావేశం నిర్ణయించింది. 65 విద్యా సంస్థల్లో 2 పోస్టుల చొప్పున 130 పోస్టులు భర్తీ చేయనున్నారు. అవరసరమైన కళాశాలల్లో అసిస్టెంట్ ప్రిన్సిపాల్ పోస్టులు భర్తీ చేయాలని సమావేశంలో ఆమోదం తెలిపారు. వాటితో పాటు కళాశాలల్లో కాంట్రాక్టు పద్ధతిలో వివిధ పోస్టుల్లో పనిచేస్తున్న 715 మంది ఉద్యోగుల పర్మినెంట్ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు.

**బీసీ విద్యార్థులకు నీట్, ఐఐటీ శిక్షణ**

ఎంజేపీలో ఇంటర్ చదివే విద్యార్థులకు నీట్, ఐఐటీలో శిక్షణివ్వాలని సమావేశంలో నిర్ణయించారు. ఇందుకుగానూ రాష్ట్రంలో రెండు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్లను ఏర్పాటుపై చర్చించారు. సీబీఎస్ఈ విద్యా బోధన సాగిస్తున్న 24 ఎంజేపీ కళాశాల్లో అవసరమైన ల్యాబ్‌లతో పాటు మౌలిక వసతుల కల్పనపైనా చర్చించారు. ఎక్కువ మంది విద్యార్థులు ఉండే ఎంజేపీల్లో రెండో పీఈటీల నియామకంపైనా, రాష్ట్రంలో రెండు బీసీ హాస్టళ్లను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయడంపైనా చర్చించారు. ఈ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో చర్చించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, ఎంజేపీ విద్యా సంస్థల కార్యదర్శి మాధవీలత, ఆర్థిక శాఖ డిప్యూటీ కార్యదర్శి యోగిరెడ్డి, సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖాధికారులు సహా పలువురు ఎంజేపీ అధికారులు పాల్గొన్నారు.

# సుపరిపాలన-తొలి అడుగు చారిత్రాత్మకం

- ఏడాదిలోనే హామీలన్నీ అమలు
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పూర్తి ఒక చారిత్రాత్మక ఘట్టమని, ఇదే స్ఫూర్తితో ప్రజారంజక పాలన ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో సాగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఏడాది పాలనపై అమరావతిలో ఏర్పాటుచేసిన సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. ఏడాదిలో అమలు చేసిన సంక్షేమంపై సమీక్ష, అభివృద్ధిపై అవలోకనం, భవిష్యత్ కార్యాచరణపై చర్చ జరిపామన్నారు. మొదటి ఏడాదిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం వివరించి రెండో ఏడాది లక్ష్యాలపై సమావేశంలో చర్చించామన్నారు. తొలిసారిగా గతానికి భిన్నంగా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులతో ఈ కార్యక్రమం జరిగిందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు సమావేశం భవిష్యత్తు కార్యాచరణ నిర్దేశించిందని మంత్రి తెలిపారు. ఏడాదిలోనే హామీల్లో అధికభాగం అమలు చేశామని తెలిపారు.



చైతన్యరథం

# విజయనగరం కోటలో టీడీపీ కార్యకర్తల రక్తదానం



విజయనగరం (చైతన్యరథం): బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన పుట్టినరోజు సందర్భంగా టీడీపీ కార్యకర్తలు, ఆయన అభిమానులు సోమవారం కోటలో రక్తదానం నిర్వహించారు. రక్తదానం చేసిన వారిని ఎమ్మెల్యే అభినందించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా సామాజిక సేవ చేయాలని సూచించారు. పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే.. ప్రభుత్వ ఆసుపత్రికి ఇన్వర్టర్ అందించారు. ఎమ్మెల్యేకి అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# 2500 ఎకరాలకు సాగునీరు విడుదల చేసిన నిమ్మక

వీరఘట్టం (చైతన్యరథం): వీరఘట్టం మండలంలోని పాలమెట్ట ఓపెన్హెడ్ ఛానల్ ఆధునికీకరణకు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పేర్కొన్నారు. ఖరీఫ్ నేపథ్యంలో ఈ ఛానల్ ద్వారా 2,500 ఎకరాలకు సాగునీరు విడుదల చేశారు. అనంతరం నీలానగరంలో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సుమారు రూ.4 కోట్ల అంచనా వ్యయంతో డీపీఆర్ తయారు చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. భవిష్యత్తులో సాగునీటి కష్టాలు రాకుండా చూస్తామన్నారు. ఈ ఏడాది రూ.11 లక్షలతో మరమ్మతులు చేశామన్నారు. కార్యక్రమంలో సుడా ఛైర్మన్ కె.రవికుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# సమగ్ర అభివృద్ధే లక్ష్యం : కూనరవికుమార్

ఆమదాలవలస (చైతన్యరథం): నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే, పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్ అన్నారు. మండలంలోని కనుగు వలస గ్రామంలో సుమారు కోటి రూపాయల నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న 18 సీసీ రహదారులను ఆయన ప్రారంభించారు. తొలుత గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే రవికుమార్‌కు సర్పంచ్, పార్టీ మండల అధ్యక్షుడు నూక అప్పల సూరనాయుడు ఘన స్వాగతం పలికి వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాజకీయాల్లో పదవులు శాశ్వతం కాదన్నారు. కొంత మంది నాయకులు గతంలో ఆమదాలవలసను అందాలవలసగా తయారు చేస్తామని ప్రగల్భాలు పలికారన్నారు. తాను వారిలా మాటల మనిషిని కాదని, చేతల మనిషిని అని అన్నారు. తాను శాసనసభ్యుడిగా పనిచేసిన ఏడాది కాలంలో రూ.500 కోట్లు నిధులు తీసుకొచ్చి నియోజకవర్గంలో అభివృద్ధి కా ర్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. సీఎస్‌పీ రహదారి నుంచి ముద్దాడపేట వరకు 13 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. తొందరిలోనే రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నట్టు తెలిపారు. ప్రతి గ్రామానికి రహదారి, తాగునీరు వం టి మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ పనిచేస్తున్నారన్నారు. కనుగులవలస గ్రామంలో ఏడాదిలోనే ఇంటింటికి తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేస్తానన్నారు. కార్యక్ర మంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నారాయణపురం ఆనక ట్టు ఛైర్మన్ సనపల ఢిల్లేశ్వరరావు, జిల్లా తెలుగు మహి ళా అధ్యక్షురాలు తమ్మినేనిసుజాత, బీజేపీ నియోజక వర్గ ఇన్‌చార్జి పేడాడ సూరపునాయుడు, రిటైర్డు డీఎస్పీ నూక సుదర్శనరావు, జన విజ్ఞాన జిల్లా గౌరవాధ్యక్షుడు బొడ్డేపల్లి జనార్దరావు తదితరులు పాల్గొన్నారు.



# 'జిందాల్' నిర్వాసితులకు ఎమ్మెల్యే లలితకుమారి హామీ

● గ్రామ సభలు పెట్టిస్తా... మీ సమస్యలు పరిష్కరిస్తామని వెల్లడి



ఎస్‌కోట (చైతన్యరథం): జిలల్లా కలెక్టర్‌ను మీ గ్రామాలకు రప్పిస్తా. గ్రామసభలు పెట్టించి మీ సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తా.'అని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి జిందాల్ నిర్వాసితులకు హామీ ఇచ్చారు. ఒకపక్క తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం, రైతు, ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో జిందాల్ నిర్వాసితులు జాతీయ రహదారిపై ఆదివారం బైఠాయించగా.. మరోపక్క తమ ప్రాంతంలో వెంటనే పరిశ్రమలు రావాలని, యువతకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువత జిందాల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే లలితకుమారి ఇరువర్గాల వద్దకు వెళ్లి మాట్లాడారు. వారం రోజుల్లో కలెక్టర్‌తో చర్చించి జిందాల్ నిర్వాసిత గ్రామాల్లో సభలు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎస్.కోట మండలంలో ఉన్న జిందాల్ భూముల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు అయితే వేలాదిమందికి ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. అలాగే, ఎమ్మెల్సీ రఘురాజు కూడా జిందాల్ నిర్వాసితులతో మాట్లాడారు. న్యాయపరంగా, శాంతియుతంగా పోరాటం చేస్తున్న జిందాల్ నిర్వాసితులను పోలీసులు అడ్డుకోవడం, వారిని గంటల తరబడి హైవేపై కట్టడి చేయడం బాధాకరమన్నారు. ఇకనుంచి నిర్వాసితుల పోరాటాన్ని తాను ముందుండి నడిపిస్తానని అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. సీపీఎం నాయకుడు తమ్మినేని సూర్యనారాయణ, ఆదివాసి సంఘ నేత అప్పలరాజుదొర, రైతుసంఘం నేత చల్లా జగన్ మాట్లాడుతూ.. జిందాల్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు. జిందాల్ బాధితులకు న్యాయం జరిగే వరకూ వారికి అండగా ఉంటామని అన్నారు.

కులం పునాదుల మీద దేనిని సాధించలేం

ఒక జాతిని, నీతిని నిర్మించలేం

- డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్



# ఇది ప్రజల విజయం... ఇది మంచి ప్రభుత్వం

● ప్రజల జీవితాలలో గుణాత్మక మార్పులకు శ్రీకారం

● సుపరిపాలనలో తొలి అడుగు సభలో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



టెక్కలి / అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీలు కూటమి ప్రభుత్వంగా ఏర్పడిన ఏడాది కాలంలో తన పనితీరుతో అన్ని వర్గాల ప్రజల విశ్వాసాన్ని పొందాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం అమరావతిలో జరిగిన సూపరుపాలనలో తొలిఅడుగు సభలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొనటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సాగించిన పాలన విమర్శకుల ప్రశంసలు అందుకుందని అన్నారు. ఈ చర్యలు రాబోయే కాలంలో మరింత సుస్థిరతకు మార్గం చూపుతాయనటంలో ఎటువంటి సందేహం లేదని, ప్రజల కోసం తీసుకున్న సంక్షేమ చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రత్యేకతను అపాదించుకున్నాయన్నారు. సంక్షేమం, వ్యవసాయం, పారిశ్రామికాభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు సామాజిక న్యాయం కోసం కృషి చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందన్నారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి చర్యలు రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపాయని, ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయం ప్రజల సంక్షేమానికి దోహదపడేలా ఉండటమే కాకుండా, వారి జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకురావడంలో విజయవంతమైందన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అనేక పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు.

## రైతుల సంక్షేమానికి పెద్దపీట

దేశానికి వెన్నెముక రైతన్న అన్న విషయాన్ని గుర్తెరిగిన సీఎం చంద్రబాబు నాయిడు రైతుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకున్నారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. రైతుల కోసం అనేక పథకాలు చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన రూ.1,674 కోట్ల ధాన్యం బకాయిలను చెల్లించడం ద్వారా రైతులకు భరోసా ఇచ్చామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 55,57,525 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, మొత్తం 8,50,342 మంది రైతులకు రూ.13,584 కోట్ల ధాన్యం కొనుగోలు సాయం అందించడం జరిగిందన్నారు. ధాన్యం రైతులకు గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1674 కోట్ల రూపాయలను కూడా అధికారంలోకి వచ్చిన రెండు నెలలో కూటమి ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతుల అభివృద్ధికి 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలను పంపిణీ చేశామని, పాడి రైతుల కోసం రూ.2 లక్షల సబ్సిడీతో పాడి షెడ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించామన్నారు. మత్స్యకారులకు ఉపాధిని దెబ్బతీసే 217 జీవో ను రద్దు చేసి , మత్స్యకారుల సేవలో పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం కింద రూ. 259 కోట్ల రూపాయలు అందచేశామని, మామిడి పంటకు ప్రభుత్వం కేజీకి 4 రూపాయలు సబ్సిడీ, కోకో పంట కేజీ కి 50 రూపాయల సబ్సిడీ ని అందచేసి రైతులకు వెన్నంటే నిలబడ్డామని తెలిపారు. మార్కెఫెడ్ ఆధ్వర్యంలో నల్ల బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మన కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పటం సగర్వంగా ఉందన్నారు. ఇప్పటికే తల్లికి వందనం పేరిట ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి 15000 రూపాయల చొప్పున నగదును జమ చేశాం. కొద్దీ రోజుల్లో రైతుల ఖాతాల్లో సుఖిభవ నగదు పడనుంది, రైతు సంక్షేమమే మా అభిమతని అన్నారు. మహిళలకు ఆగస్టు 15 నుండి ఉచిత బస్ సర్వీసులు ప్రారంభమవుతాయని, ఎన్నికల హామిలో ఇచ్చిన ప్రతి హామీని సీఎం చంద్రబాబునాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు.

# 2029లో వైసీపీ సింగిల్ డిజిటేకే పరిమితం



కాకినాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేసే సత్తా జగన్‌కు లేదని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. కాకినాడ జిల్లా అన్నవరంలోని హరిహర కన్వెన్షన్లో జరిగిన ప్రత్తిపాడు మార్కెట్ యార్డు కమిటీ పాలకమండలి ప్రమాణస్వీకారోత్సవంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పడి పాలన సాగుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిని చూడలేక జగన్ అక్రమ సంపాదనతో కుటిల ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు. 151 స్థానాల నుంచి 11కి దిగినా తీరు మారలేదని 2029లో సింగిల్ డిజిటేకే పరిమితమవుతాడన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారని వాఖ్యానించారు. వైసీపీలో జగన్ మాదిరిగా కింది స్థాయి వ్యక్తులు కూడా కుటిల మనస్తత్వం ఉంటుందని వారిని కూటమి నేతలు దూరం పెట్టాలన్నారు. కార్యక్రమంలో జగ్గంపేట, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్యప్రభ, జనసేన జిల్లా అధ్యక్షుడు, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల బాబు తదితరులు పాల్గొన్నారు.

# మీ సమస్య - నా పరిష్కారం

నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించడానికి తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వాట్సాప్ వేదిక ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో తొలిసారిగా మీ సమస్య – నా పరిష్కారం పేరుతో నియోజకవర్గస్థాయిలో ప్రజల సమస్యలు వినిపించేందుకు వాట్సాప్ ద్వారా ముందుకొచ్చారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఏడాది కాలంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆదివారం తెలిపారు. ప్రజల సమస్యలు నేరుగా తన దృష్టికి తీసుకురావడానికి, స్థానిక సమస్యలు ఫొటోతో తెలియజేయడానికి వాట్సాప్ వేదికను ప్రజలు ముందుకు తీసుకువచ్చామన్నారు. యువ నాయకుడు, మంత్రి నారా లోకేశ్ స్ఫూర్తితో వాట్సాప్ వేదికను తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే రాధాకృష్ణ వివరించారు. తాను ఏడాదిలో 365రోజులకు 294రోజులు ప్రజల మధ్యనే ఉన్నానని ఆయన తెలిపారు.

నియోజవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉంది. ఏడాదిలో అనేక సమస్యలు అధిగమించామని, మెరుగైన పాలన లక్ష్యంతో వాట్సాప్ వేదికను ప్రజల ముందుకు తీసుకొచ్చాను. వాట్సాప్ నెంబర్ 9493422222 ప్రజలకు అందుబాటులోకి తెచ్చాం. ప్రజలు వార్డులు, గ్రామాల్లో సమస్యలు ఫొటోతో సహా సమస్య తెలియజేస్తే సంబంధిత వ్యక్తి పేరుతో సహా నమోద వుతుంది. యాప్‌లో ఇంగ్లీషు, తెలుగు భాషల్లో ఉంటా యి. వాట్సాప్‌లో హాయ్ అని టైపు చేస్తే పేరు, ఊరు, వార్డు, సమస్య వంటి ఆప్షన్ల ఎంపిక ఉంటాయి. వాటిని పూరించి సమస్య, ఫొటో నమోదు చేస్తే పరిష్కారానికి కృషి చేస్తాం. వాట్సాప్ బ్రోచర్లు మునిసిపాల్టీ, తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ల వద్ద ప్రచారం నిమిత్తం ఉంచాం. నియోజకవర్గ ప్రజలంతా ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి.

# కూటమి పాలనలో చేపట్టిన సంస్కరణలు గురించి ప్రజలకు తెలియజేయాలి



రాజానగరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏడాది కాలంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేసే బాధ్యత కార్యకర్తలు, నాయకులు తీసుకోవాలని రూడా ఛైర్మన్, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి వ్యాఖ్యానించారు. సోమవారం రాజానగరంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులతో బొడ్డు వెంకటరమణ చౌదరి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. గ్రామ కమిటీలు మరియు మండల కమిటీలు త్వరగా పూర్తిచేసుకుని రాబోయే రోజుల్లో అందరూ కలిసి నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామంలోనీ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పాల్గొన్నారు.

# 18 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

● లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాజమండ్రి సిటీలో ఇంతవరకు 128 మందికి రూ.కోటి 74 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందచేశామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. ఇప్పుడు 18 మందికి ఎల్ ఓసితో కలిపి సుమారు రూ.18 లక్షలు ఇస్తున్నామని ఆయన తెలిపారు. మొత్తం 146 మందికి రూ.కోటి92 లక్షలు అందించినట్టు తెలిపారు. 42 ఫైళ్ళు పెండింగ్‌లో ఉన్నాయని, వారికి త్వరలో చెక్కుల పంపిణీ చేస్తామనీ ఆయన చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాజమండ్రిలో ఒక్కరికి కూడా సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్షలాది మందికి కూటమి ప్రభుత్వం సహకారాన్ని అందిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని వారికి సీఎం సహాయ నిధి ద్వారా ఇలా ఆర్థిక సహాయం అందేలా తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలు చేయడం జరుగుతుందన్నారు. కూటమి పాలనలో మహిళలకు రక్షణ, భద్రత కల్పిస్తున్నామని ఆయన అన్నారు.

# అఖండ గోదావరి ప్రాజెక్టుకు ఈనెల 26న శంకుస్థాపన

రాజమహేంద్రవరం (చైతన్యరథం): అఖండ గోదావరి ప్రాజెక్టుకు ఈనెల 26న శంకుస్థాపన జరగనుందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ దీనికి శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. రూ.97.44 కోట్లతో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా రాజమండ్రి హేవలాక్ బ్రిడ్జ్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఎంపీ పురందేశ్వరి పాల్గొంటారని కందుల దుర్గేష్ వెల్లడించారు. వీటితోపాటు కడియపులంక, హేవలాక్ బ్రిడ్జ్, నిడదవోలులోని కోటసత్తెమ్మతల్లి ఆలయ అభివృద్ధితోపాటు అక్కడి కెనాల్‌లో అందాలు చేకూరనున్నాయి. మరోవైపు పుష్కర ఘాట్‌లో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా తీర్చిదిద్దేందుకు పర్యాటక శాఖ ఏర్పాట్లు చేస్తోంది. కన్సల్టెన్సీ ప్రతినిధులు సిద్ధం చేసిన ఆకృతులను ప్రభుత్వం ఆమోదించడంతో సుమారు 270 మీటర్ల పొడవున్న ఘాట్ రూపురేఖలు మారనున్నాయి. అక్కడికి వచ్చేవారికి ఆహ్లాదం, ఆనందం పంచేలా పనులు చేపట్టనున్నారు. అలాగే ఇక్కడ మెరుగైన వసతులు అందుబాటులోకి రానున్నాయి. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అఖండ గోదావరి ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సహకారంతో వీటిని ముందుకు తీసుకెళ్తున్నాం. హేవలాక్ బ్రిడ్జ్?, కడియపులంక, నిడదవోలులోని కోటసత్తెమ్మతల్లి ఆలయాన్ని అభివృద్ధి చేయనున్నాం. ఇంకా కొన్ని పనులకు టెండర్లు ఖరారు కాలేదు. ముందు పుష్కర్ ఘాట్‌కు సంబంధించి టెండర్లు ఖరారయ్యాయి. ఆ పనులకు 26న శంకుస్థాపన చేసుకుంటున్నామని తెలిపారు.



# గీతకార్మికుల రాత మారుస్తాం : గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి

●ప్రతి జిల్లాలో తాటి ఉత్పత్తులకు మార్కెంగ్ సౌకర్యం కల్పిస్తాం

●సమస్యల పరిష్కారంతోపాటు గీత కార్మికుల అభివృద్ధికి పెద్దపీట వేస్తాం



నిజాంపట్నం (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గీతకార్మికు సంక్షేమానికి పాటుపడుతోందని, కూటమి ప్రభుత్వంలో కల్లుగీత కార్మికుల రాత మారుస్తామని, వారికి మెరుగైన జీవనం విధానం అందించేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి పేర్కొన్నారు. నిజాంపట్నం మండలం కళ్లిపాలెం గ్రామంలో గీత కార్మికులు తాటికల్లు నుంచి తాటిబెల్లం తయారీ విధానాన్ని అనగాని శివప్రసాద్, రాష్ట్ర ఉపాధి హామీ మండలి మాజీ సభ్యురాలు సుభాషిణి, కృష్ణాపశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరావులతో కలిసి రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. బెల్లం తయారీలో గీతకార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తయారీ దారులు తాటిబెల్లం ప్రయోజనాలను నాయకులకు వివరించారు. తాటి బెల్లంలో పోషకవిలువలు పుష్కలంగా ఉంటాయని, పలురకాల అనారోగ్యాలను దూరం చేస్తుందని, తాటిబెల్లంలోని ఖనిజలవణాలు చక్కెరతో పోలిస్తే 60 రెట్లు ఎక్కువని, టీ, కాఫీ, పండ్లరసాలకు ఈ బెల్లాన్ని వినియోగించొచ్చని, జీర్ణక్రియ ఎంజైమ్లను ఉత్తేజపరిచి అజీర్తిని దూరం చేస్తుందని, శరీరం నుంచి వ్యర్థాలను బయటకు పంపి ఆరోగ్యాన్ని పరిరక్షిస్తుంది. ఇందులోని పీచు మలబద్ధకాన్ని దూరం చేస్తుందని, ఇందులోని ఇనుము, మెగ్నీషియం రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులను పెంచుతాయని, దీంతో రక్తహీనత ఉండదని, తాటిబెల్లంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని, అయితే, దీనికి మంచి మార్కెట్ సదుపాయం లేదని, దీంతో కుటుంబమంతా కలిసి తయారు చేసిన తాటిబెల్లం అమ్ముడుకాక ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోందని వాపోయారు. దీనిపై స్పందించిన రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి మాట్లాడుతూ... ప్రతి జిల్లాలో తాటి ఉత్పత్తులకు మార్కెంగ్ సౌకర్యం కల్పిస్తామని, సమస్యల పరిష్కారంతోపాటు గీత కార్మికుల అభివృద్ధికి పెద్దపీట వేస్తామన్నారు. గీత కార్మికులు ఎదుర్కొంటున్న, బెల్లం తయారీ, మార్కెటింగ్లో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు అనగాని సత్యప్రసాద్ కొల్లు రవీంద్ర ఎస్ సవిత తోపాటు సంబంధిత మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తాటిబెల్లంకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ మార్కెట్ సదుపాయాలు కల్పించేలా కృషి చేస్తానన్నారు. అవసరమైతే ఇతర రాష్ట్రాలకు, దేశాలకు కూడా ఎగుమతి చేసేందుకు ఏవిధంగా ముందుకు వెళ్లాలన్నదానిపై అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. గీత కార్మికుల బతుకే ప్రమాదకరమని, క్షణ క్షణం భయం భయంగా ఉంటుందని, తాటిచెట్టు ఎక్కేందుకు వెళ్లిన గీతకార్మికుడు క్షేమంగా తిరిగొస్తాడో రాడో అన్న ఉత్కంఠ ఉంటుందని, నిజాం సుదీర్ఘ పాలన నాటినుంచీ ఇప్పటికీ వేదనాభరిత జీవితాలను అనుభవిస్తున్నారన్నారు. గతపాలకుల నిర్దయాలతో గీత కార్మికుల జీవితాలు రోజురోజుకు దిగజారిపోయాయని, ఆధునిక హంగుల పేరుతో తాటిచెట్లను నరికేస్తుండటంతో గ్రామాల్లో తాటి, ఈతచెట్లు అంతరించిపోతున్నాయని, అయితే తాటి చెట్ల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. గీతకార్మికులు రెక్కలు ముక్కలు చేసుకుని శరీరబాధలు అనుభవించి చేసిన కష్టానికి ప్రతిఫలం రాక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వపరంగా గీత కార్మికుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలపై సీఎంతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని, గీత కార్మికుల కుటుంబాల్లో ప్రమాదవశాత్తూ మరణాలు సంభవిస్తే ప్రభుత్వరంగా ఏవిధంగా న్యాయం చేయాలన్న దానిపైనా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి గీతకార్మికుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి అవసరమైన అన్నిచర్యలు తీసుకుంటామని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి భరోసా ఇచ్చారు.

## గీతకార్మికుడికి రూ.50 వేలు సాయం

అలాగే, తాటిచెట్టుపై నుండి ప్రమాదవశాత్తూ పడి తీవ్ర గాయాలపాలై కాలు కోల్పోయిన గీత కార్మికుడికి రూ.50 వేలు సాయమందించారు. రేపల్లి నియోజకవర్గం, నిజాంపట్నం మండలం కళ్లిపాలెం కాసాని ఏడుకొండలు ఇటీవల ప్రమాదవశాత్తూ తాటిచెట్టుపై నుంచి జారిపడిపోయాడు. ప్రమాదంలో అతను తీవ్రంగా గాయపడటంతో అతని కాలు తొలగించారు. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి, అనగాని శివప్రసాద్ తదితరులు ఏడుకొండలును పరామర్శించారు. ఈ సందర్భంగా తమవంతుగా మంత్రి అనగాని సత్యప్రసాద్ రూ.50వేలు ఆర్థికసాయం అందించారు. ప్రభుత్వపరంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్న నెట్టెం

రాజధాని వెలగపూడి సచివాలయం వెనుక ఏర్పాటు చేసిన "సుపరిపాలనలో – తొలి అడుగు" కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గానిక్ ఉత్పత్తుల ధృవీకరణ సంస్థ చైర్మన్ సావల దేవదత్‌తో, మాజీ మంత్రి కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు నష్టపోకూడదన్నదే ముఖ్యమంత్రి ఆలోచన : ప్రత్తిపాటి

●ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు.. రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తం కొనాలని చంద్రబాబు ఆదేశించారు



చిలకలూరిపేట (చైతన్యరథం): మార్క్‌ఫెడ్ కేంద్రాలకు తరలించే పొగాకు విషయంలో రైతులు నిర్దిష్ట ప్రమాణాలు తప్పక పాటించాలని, నాణ్యమైన సరుకు తీసుకొస్తే మంచి ధర లభిస్తుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. రైతులు నష్టపోకూడదనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధచూపి మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోల్లు చేపట్టాలని ఆదేశించినట్టు ప్రత్తిపాటి చెప్పారు. యడ్లపాడు మండలంలోని వంకాయలపాడు స్పైసెస్ పార్క్‌లోని మార్క్ ఫెడ్ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని రైతులు.. అధికారులతో కలిసి సోమవారం ప్రత్తిపాటి పరిశీలించారు. అమ్మకానికి వచ్చిన పొగాకు బేళ్లు పరిశీలించిన ప్రత్తిపాటి అధికారులకు కీలకసూచనలు చేసి, రైతులను ఉద్దేశించి మాట్లాడారు.

**ప్రభుత్వం కొనుగోల్లు చేపట్టకుంటే క్వింటా రూ.2, 3వేలకే అమ్మాల్సిన పరిస్థితి..**

కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే పొగాకు విషయంలో రైతులు నాణ్యత నిబంధనలు తప్పక పాటించాలని ప్రత్తిపాటి సూచించారు. మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేపట్టకముందు గ్రామాల్లో మరీ తక్కువగా క్వింటా రూ.2 నుంచి రూ.3వేలకు కొన్నారనే వాస్తవం రైతులు గ్రహించాలన్నారు. గతంలో పొగాకు రైతుల సమస్యలపై అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని, అప్పుడే ఆయన సానుకూలంగా స్పందించారని ప్రత్తిపాటి చెప్పారు. భవిష్యత్‌లో నల్లబర్లీ పొగాకు సాగు నిషేధించడమైందన్నారు. రైతులు ఇకపై పొగాకు సాగుచేపట్టాలంటే కంపెనీలతో సమస్యలు రాకుండా రాతపూర్వక ఒప్పందాలు చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. మార్క్ ఫెడ్‌కు సరైన యంత్రాంగం లేకపోయినా ముఖ్యమంత్రి. ప్రత్యేక చొరవతో వ్యాపారుల ద్వారా కొనుగోళ్లు జరిగేలా చూడాలని అధికార్లుల్ని ఆదేశించారని ప్రత్తిపాటి తెలిపారు.

**చిలకలూరిపేటలో కూడా కొనుగోళ్లు చేపట్టేలా చూస్తాను**

పల్నాడు జిల్లాలో ఈ ఏడాది పొగాకు సాగు అధికంగా చేపట్టారని, 13 మండలాలు... 72 గ్రామాల పరిధిలో 8,912 ఎకరాల్లో సాగుచేశారని ప్రత్తిపాటి చెప్పారు. జిల్లాలో చిలకలూరిపేట, యడ్లపాడు మండలాల్లో మరీ అధికంగా సాగుచేశారన్నారు. ఎక్కువ సాగుకు తోడు అధిక దిగుబడి వచ్చినప్పుడే కంపెనీలు రైతులకు అన్యాయం చేశాయన్నారు. ఇప్పటికే పొగాకు కొనుగోళ్లకు సంబంధించి కేంద్రాల్లో తమ వివరాలు నమోదు చేసుకోని రైతులు త్వరగా నమోదు చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.

# ఏర్పేడు చేరుకున్న యార్లగడ్డ అభిమానుల పాదయాత్ర

● గత 15 రోజుల్లో రోజుకు సగటున 26 కిలోమీటర్ల మేర నడక



గన్నవరం (చైతన్యరథం): గోవిందుని మొక్కులు చెల్లించుకునేందుకు యార్లగడ్డ అభిమానులు చేపట్టిన తిరుమల పాదయాత్ర సోమవారం మధ్యాహ్నానికి రేణిగుంట సమీపంలోని ఏర్పేడుకు చేరుకుంది. గన్నవరం నియోజకవర్గం నుంచి యార్లగడ్డ వెంకట్రావు ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే కాలినడకన తిరుపతి వచ్చి మొక్కులు చెల్లించుకుంటామని యార్లగడ్డ అభిమానులు ఎన్నికల ముందు శ్రీవారికి మొక్కుకున్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం వెంకట్రావు 37 వేల ఓట్ల పైచిలుకు భారీ మెజార్టీతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో వెంకట్రావ్ అభిమానులు శ్రీవారికి ముడుపుల చెల్లించుకునేందుకు గత ఏడాదికాలంగా ప్రయత్నిస్తూ ఉన్నా ఏదొక అవాంతరం ఎదురవటంతో వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈనెల తొమ్మిదో తేదీ నూతక్కి సునీల్ ఆధ్వర్యంలో ఏడుగురు సభ్యుల బృందం విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద గల వినాయకుడి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్ర గా తిరుమలకు బయలుదేరారు. గత 15 రోజుల్లో రోజుకు సగటున 26 కిలోమీటర్లు చొప్పున నడుస్తూ 400 కిలోమీటర్లు పూర్తి చేసుకుని సోమవారం మధ్యాహ్నానికి వీరి పాదయాత్ర ఏర్పేడుకు చేరుకుంది. మంగళవారం సాయంత్రం అలిపిరి చేరుకొని మెట్లమార్గంలో బుధవారం ఉదయానికి తిరుమల చేరుకుంటారు. 26వ తేదీ స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. యార్లగడ్డ అభిమానులు కూచిపూడి కిషోర్, మాదల నానీబాబు, చిగురుపాటి సుమంత్, పరుచూరి నరేష్, చింతమనేని శ్రీకృష్ణ, నూకల సందీప్‌లు పాదయాత్రలో పాల్గొన్నారు.

# రిటైనింగ్ వాల్ కరకట్ట అభివృద్ధితో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు కృషి

●కృష్ణలంక ప్రాంతంలో పర్యటించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కలెక్టర్ లక్ష్మీ శా



విజయవాడ (చైతన్యరథం): ఎన్డీయే కూటమి ప్రభుత్వం సమస్యల పరిష్కారం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుంది. తూర్పు నియోజకవర్గం కృష్ణలంక ప్రాంతంలోని ప్రజలు జాతీయ రహదారిని దాటేందుకు ప్రజల పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి కృషి చేస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. సోమవారం ఉదయం కృష్ణలంకలోని రాణిగారి తోట, సత్యం హోటల్, అమెరికన్ హాస్పటల్ వద్ద జాతీయ రహదారిని దాటేందుకు ప్రజల పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కలెక్టర్ లక్ష్మీశాతో ఎంపీ కేశినేని శివనాథ్ పర్యటించారు. ఎన్.హెచ్.ఎ.ఐ, ఇరిగేషన్, వి.ఎం.సి అధికారులతో మాట్లాడి చేపట్టాల్సిన పనుల గురించి చర్చించారు. అలాగే 21వ డివిజన్ ఆర్చి రోడ్డు చివర కరకట్ట వద్ద రిటైనింగ్ వాల్‌ను సందర్శించారు. ఆ ప్రాంతం నుంచి రామలింగేశ్వరరావునగర్ వరకు డెవలప్మెంట్ చేసి వాకింగ్ ట్రాకింగ్ నిర్మించే అంశంపై కలెక్టర్ లక్ష్మీశాతో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... తూర్పు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే గద్దె, కలెక్టర్ లక్ష్మీశా, ఎన్.హెచ్.ఎ.ఐ, ఇరిగేషన్, వి.ఎం.సి అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించటం జరిగిందన్నారు. జాతీయ రహదారి దాటేందుకు కృష్ణలంక ప్రజల పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ...

కృష్ణనది ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని, ఈ ప్రాంతంలో నివసించే వారికి రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యంతో 2014లో ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబునాయుడు నాయకత్వంలో రూ.500 కోట్ల రూపాయలతో అంచనాలతో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు మొదలైన సంగతి అందరికీ తెలిసిందే.. రక్షణ గోడ నిర్మాణం వల్ల మురుగు నీరు నిల్వ వుంటుంది. ఈ మురుగునీరు నిల్వ వుండకుండా వెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# సంక్షేమ పాలన టీడీపీతోనే సాధ్యం..

● పరిపాలన దక్షత కలిగిన గొప్ప నాయకుడు ఎమ్మెల్యే మాలకొండయ్య.

● సంక్షోభం నుంచి సంక్షేమం వైపు కొనసాగిన ఏడాది పాలన



చీరాల (చైతన్యరథం): సంక్షేమ పాలన టీడీపీతోనే సాధ్యమని చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. ఆదివారం చీరాల మండల పరిధిలోని తోటవారిపాలెం గ్రామ పంచాయతీలో టీడీపీ జెండా ఆవిష్కరించి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ... ప్రజా అవసరాలు గుర్తించి పని చెయ్యాల్సిన బాధ్యత నాయకులపై వుందని అన్నారు. పద్ధతి ప్రకారం సిస్టంలో ప్రజలను నడుపుతున్నానని నియోజకవర్గాన్ని శిఖరాగ్రంలో నిలపడమే లక్ష్యమని అన్నారు. నేడు జరిపిన సైకిల్ పోటీలలో జాతీయ స్థాయి క్రీడాకారులు పాల్గొన్నారని తద్వారా జాతీయ స్థాయిలో చీరాల నియోజకవర్గం పేరు వినబడిందని అన్నారు. గ్రామంలో వున్న సమస్యలు గుర్తించాలని వాటి పరిష్కారానికి నాయకులు కృషి చెయ్యాలని నియోజకవర్గ ప్రజలు ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జీవించాలని కోరుతున్నానని అన్నారు. మంచి పాలన అందించాలంటే మంచి అధికారులు వుండాలని ఆ విధంగా నియోజకవర్గంలోని అధికారులను నియమించామని అన్నారు. మన ప్రజా ప్రభుత్వం ఇప్పటికే తల్లికి వందనం, రాబోయే రోజులలో ఉచిత బస్సు, కార్యక్రమాలు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో రోడ్లు, ఇళ్ళు లేని పేదలకు ఉచితంగా ఇళ్ళు, కనీస ప్రజా అవసరాలు తీర్చే విధంగా పని చేస్తున్నామని అన్నారు. అధికారం వున్నప్పుడే నాయకులు జాగ్రత్తగా ఉండాలని ప్రజా సంక్షేమం కోసం పని చెయ్యాలని అన్నారు. జాబ్ మేళా నిర్వహించి నియోజక వర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించామని అన్నారు.

# సీఎంఆర్ఎఫ్... ఆరోగ్యానికి భరోసా... : ఎమ్మెల్యే నసీర్

● రూ.2.80 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



గుంటూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో అభివృద్ధి, సంక్షేమమే కాకుండా నిరుపేద కుటుంబాల ఆరోగ్యానికి కూడా భరోసాగా నిలుస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో రూ.2.80 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. నగరంలోని ఆనంద్‌పేట గంజిబజార్‌కు చెందిన పఠాన్ రఫీకి కొద్ది రోజుల క్రితం అనారోగ్యానికి గురవడంతో ప్రైవేటు వైద్యశాలలో చికిత్స తీసుకున్నారు. ఈ సమయంలో ఆయన కాలు తీసేయాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు రఫీ వైద్య ఖర్చుల కోసం అప్పులు చేశారు. అనంతరం ఈ విషయాన్ని ఎమ్మెల్యే నసీర్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయించారు. అదే విధంగా ఆర్టీసీ కాలనీకి చెందిన ఏమిరెడ్డి భారతి, 12వ వార్డుకు చెందిన సయ్యద్ షాబుద్దీన్ మూడేళ్ల చిన్నారి జువేరియా అనారోగ్యానికి గురి కావడంతో వారి కుటుంబ సభ్యులు ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించారు. వీరు నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వైద్యం కోసం అప్పుల పాలయ్యారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్‌ను సంప్రదించగా ఏమిరెడ్డి భారతికి రూ.30 వేలు, సయ్యద్ జువేరియా రూ.75 వేలు చొప్పున సీఎం రిలీఫ్‌ఫండ్ మంజూరు చేయించారు. ఈ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే నసీర్ అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచిన సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్‌కు రుణపడి ఉంటామని తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వేమూరు నియోజకవర్గం అయిదు మండలాలకు చెందిన 13 మంది అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. చికిత్స కోసం అయిన బిల్స్‌ని వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం కార్యాలయానికి పంపించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపంలో మొత్తం 13 మంది లబ్ధిదారులకు 6,68,032/-మంజూరు చేయడం జరిగింది. మంజూరైన మొత్తాన్ని వారి, వారి కుటుంబ సభ్యులకు చెక్కు రూపంలో అందజేశారు.

# ఉడ్ కాంప్లెక్స్‌ను మరింతగా అభివృద్ధిచేస్తాం

**నెరవేర్చిన కూటమి ప్రభుత్వంలో నెరవేరిన దశాబ్దాల కల, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి**

నెల్లూరు, (చైతన్యరథం): స్థానిక ఉడ్ కాంప్లెక్స్ లో 1.50 కోట్ల రూపాయలతో నిర్మించిన సీసీ డ్రైన్లను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, గిరిధర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటోనగర్‌ను ఏవిధంగా అభివృద్ధిలో తీర్చిదిద్దామో అదేతరహాలో ఉడ్ కాంప్లెక్స్‌ను అభివృద్ధి



చేస్తామన్నారు. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ఉడ్ కాంప్లెక్స్ అభివృద్ధికి సహకరించారన్నారు. త్వరలో ఉడ్ కాంప్లెక్స్‌లో రోడ్లను కూడా పూర్తిచేస్తామన్నారు. ఈ సంవత్సర కాలంలో నెల్లూరు రూరల్ అభివృద్ధికి ఎనలేని సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బూడిద సుప్రజ, క్లస్టర్ ఇంచార్జ్ మన్నెం పెంచల నాయుడు, కో క్లస్టర్ ఇంచార్జ్ ఎల్వీ కృష్ణా రెడ్డి, 26వ డివిజన్ అధ్యక్షుడు బూడిద పురుషోత్తం యాదవ్, టీడీపీ నాయకులు శివాచారి, గౌస్ బాషా, మల్లెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, జహీర్, జావీద్, మాధవి, రఫి, శంకర్, కాలేషా, ఎజాస్, కృష్ణా రెడ్డి, నరసింహ ముదిరాజ్, రాజేష్, రాజు, సర్దార్, నస్రు, జుబేర్, కుమార్, కార్తీక్, బాబు, చాంద్ బాషా, హుస్సేన్, సమీర్, సల్మాన్, నాగమణి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బంధువులు కాదు రాబందులు

**కసాయిల చేతిలో బాలికకు వాతలు**

**తీవ్రంగా పరిగణించి, చర్య తీసుకోవాలనిఅధికారులకు ఎమ్మెల్యే ప్రశాంతి ఆదేశం**

ఇందుకూరుపేట, (చైతన్యరథం): మండలం కుడితిపాలెం కాకర్లదిబ్బలో జరిగిన ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలిక చెంచమ్మకు వేమిరెడ్డి దంపతులు అండగా నిలిచారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలిక వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బాలిక పరిస్థితిని తెలుసుకున్న వెంటనే స్థానిక నాయకులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో టీడీపీ నేతలు కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పవన్ రెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ ఇంతియాజ్ తదితరులు బాలికను ఇందుకూరుపేట ప్రభుత్వ ఆసుపత్రి నుంచి అపోలో ఆసుపత్రికి తీసుకువచ్చి వైద్యసేవలు అందిస్తున్నారు. కుడితిపాలెం కాకర్లదిబ్బలో బాలికపై బంధువులు దారుణంగా దాడి చేసి వాతలు పెట్టగా.. ఈ ఘటనను ఎమ్మెల్యే ప్రశాంతమ్మ తీవ్రంగా పరిగణించారు. దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే బాలిక పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని చెప్పారు.



# డంపింగ్ యార్డులో స్క్రీనింగ్ మిషన్ ప్రారంభం

**పాల్గొన్న ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి**

మార్కాపురం, (చైతన్యరథం): మార్కాపురం పట్టణ శివారులోని డంప్ యార్డ్‌లో స్క్రీనింగ్ మిషనును శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా




ఆయన మాట్లాడుతూ మార్కాపురం పట్టణంలోని శివారులో ఉన్న డంప్‌యార్డ్‌లో గత కొన్ని సంవత్సరాల నుండి మార్కాపురం పట్టణంలో సేకరించిన చెత్త అంతా పోగు పడి ఉందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ఇక్కడ పోగుబడి ఉన్న 33 వేల టన్నుల పైగా చెత్తను రెండు కోట్ల 97 లక్షల రూపాయలతో శుభ్రం చేస్తారన్నారు. తద్వారా వచ్చే కొన్ని సంవత్సరాలలో ఈ ప్రాంతంలో ఎటువంటి ఇబ్బంది ఉండదని అన్నారు. స్క్రీనింగ్ మిషన్ ద్వారా చెత్తలోని వివిధ పదార్థాలను వేరుచేస్తారని, మట్టిని రైతులు తమ పొలాలకు వాడుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# కంచర్ల శ్రీకాంత్‌కు మాలేపాటి పరామర్శ

**రామయ్యకు ఘనంగా నివాళులు**

కందుకూరు, (చైతన్యరథం): శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య ఇటీవల మరణించిన నేపథ్యంలో సోమవారం కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో ఎమ్మెల్సీ శ్రీకాంత్‌ను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు కలిశారు. ప్రగాఢ సానుభూతిని తెలిపారు. జర్నలిస్టుగా, ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకుడిగా, విద్యావేత్తగా కంచర్ల రామయ్య అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు కందుకూరు అంటేనే కంచర్ల రామయ్య ఆతిథ్యంలో జరిగే శిక్షణ కార్యక్రమాలే గుర్తుకొస్తాయని, ఆయన లేని లోటు తీర్చలేనిదని, రామయ్యకు నివాళులు అర్పించారు.



# ఎమ్మెల్యే చొరవతో పారిశుద్ధ్య చర్యలు

**రోగవ్యాప్త నిరోధక చర్యలు తీసుకోవడంపై స్థానికుల హర్షం**

కోవూరు, (చైతన్యరథం): ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చొరవతో కొడవలూరు మండలం మానేగుంటపాడు ఎస్టీ కాలనీలో అధికారులు పారిశుధ్య చర్యలు చేపట్టారు. మానేగుంటపాడు ఎస్టీ కాలనీలో అపరిశుభ్రతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ దృష్టికి తీసుకువెళ్లారు. దాంతో వెంటనే స్పందించిన ఎంఎల్ఏ ప్రశాంతి ఎంపిడిఓ దృష్టికి తీసుకువెళ్లి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులు గ్రామానికి వెళ్లి కాలువల్లో పూడిక తీయించారు. పారిశుద్ధ్య చర్యలు తీసుకున్నారు. గ్రామాల్లో రోగాలు వ్యాప్తి చెందకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. త్వరలో కాలనీలో నూతన మురుగు కాలువలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ మేరకు అంచనాలు తయారు చేయించామని, త్వరలో కాలువల నిర్మాణం చేపడతామని వివరించారు.



## వైసీపీ నిరసన అట్టర్‌ఫ్లాప్

## నలభై మందితో ప్రదర్శన

నెల్లూరు, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వైసీపీ అధిష్టానం పిలుపు మేరకు సోమవారం నెల్లూరులో వైసీపీ కార్యకర్తలు నిరసన ర్యాలీ చేపట్టారు. నలభై మందితో కార్యక్రమం జరిగింది. పోలీసులను చూసి యువకులు చెల్లాచెదురయ్యారు.పాత జెడ్పీ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేశారు. కలెక్టరేట్ వద్ద పోలీసులు భారీ సంఖ్యలో మోహరించారు. పోలీసులను చూసి యువకులు చెల్లాచెదురయ్యారు. నలభై మందితో ఆందోళన తూతూ మంత్రంగా జరిగింది. కూటమి ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వైసీపీ కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

**ఇరిగేషన్ బోర్డు మాజీ డైరెక్టర్ రవీంద్రనాయుడు**

దగదర్తి, (చైతన్యరథం): మండలంలోని పలు గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడును కలిసి పలు సమస్యలను వివరించారు. టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ.. గ్రామాల్లోని ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా పనులు చేపడతామని ఈ సందర్భంగా వచ్చిన వారందరికీ రవీంద్రనాయుడు హామీ ఇచ్చారు. వచ్చిన వారందరికీ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీరితోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు మాలేపాటి సుధాకర్ నాయుడు, కంచర్ల కృష్ణ, వట్టిగుంట గోపాల్, వర్ధినేని కృష్ణ, పి రమణమ్మ, మన్నూరు రమణయ్య, వెంకటరమణ, రవి, మణి, హరి, ఎం కృష్ణ పెంచలయ్య తదితర గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.



# కేంద్ర ప్రాయోజిత పథకాలకు పాతరేసిన వైసీపీ

# బతికించి నిధులు సాధించిన సీఎం చంద్రబాబు

**టీడీపీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు చేజెర్ల**

కోవూరు, (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించక పోవడం వల్ల రూ.39.642 కోట్లు కేంద్ర నిధులు రాష్ట్రం నష్టపోయిందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చేందుకు కేంద్రం జలజీవన్ మిషన్ కింద ఇచ్చిన నిధులను కూడా వైసీపీ ప్రభుత్వం ఉపయోగించుకోలేక పోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కేంద్ర ప్రాయోజిత పథకాలకు ఊపిరి వచ్చిందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్ర వాటాగా రూ.14,479 కోట్లు వెచ్చించి, 82 కేంద్ర పథకాలకు పునర్జీవం పోశారని వివరించారు.కోవూరులోని తన కార్యాలయం లో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖర్ల సమావేశంలో చేజర్ల వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకాలకు కేంద్రం ఇచ్చే నిధులకు రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వాటా నిధులు విడుదల చేయవలసి ఉంటుందన్నారు. కొన్ని పథకాలకు 50:50, 60:40, 70:30, 90:10 రేషియోలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సమకూర్చ వలసి ఉంటుందన్నారు. అయితే మన రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను దారి మళ్ళించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు విడుదల చేయక పోవడం వల్ల రాష్ట్రం రూ.39,642 కోట్లు నష్టపోయిందన్నారు. దీనివల్ల 134 కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా జరగవలసిన లబ్ధి జరగక దాదాపు ఎస్సీ, ఎస్టీ మైనార్టీ, బీసీ వర్గాలకు చెందిన 1.83 కోట్ల మంది లబ్ధిదారులు



నష్టపోయారన్నారు. మహిళలకూ, శిశువులకూ, గర్భిణులకు చెందిన అనేక పథకాలు ఆగిపోయి, వారు ఇబ్బంది పడ్డారన్నారు. గ్రామాల్లో జరగవలసిన అభివృద్ధి ఆగిపోయిందన్నారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం క్రింద రహదారులు నిర్మాణం కోసం రాష్ట్ర వాటా నిధులు విడుదల చేయక పోవడం వల్ల నాటి వైసిపి ప్రభుత్వంలో 916 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం స్తంభించి పోయిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మ్యాచింగ్ నిధులు విడుదల చేయడంతో ఈ ఏడాదిలో 435 కిలోమీటర్ల రహదారుల నిర్మాణం పూర్తి అయిందన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వాటా నిధులు విడుదల చేయకపోవడంతో, సమగ్ర శిక్షా అభియాన్ పథకం కింద పనులు సవ్యంగా జరగలేదన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మ్యాచింగ్ నిధులు విడుదల చేయడంతో రూ. 1893 కోట్లు వెచ్చించి 35 లక్షల మంది విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించామన్నారు. పిల్లలకు , గర్భిణులకు, బాలింతలకు పోషకాహారం అందించేందుకు ఉద్దేశించిన పోషణ 2.0 పథకంలో కూడా నాటి వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా లబ్దిదారులకు పోషకాహారం అందలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పథకాన్ని కూడా గాడిన పెట్టిందన్నారు. కేంద్ర నిధులు తీసుకొని రాష్ట్ర వాటా నిధులు కలిపి మొత్తం రూ 1260 కోట్లు ఖర్చు చేసి 21.39 లక్షల మందికి ప్రయోజనం కల్పించిందన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్‌లో గర్భిణీలకు, నవజాత శిశువులు, పిల్లలు ఆరోగ్యం కోసం అమలు చేసే కార్యక్రమాలు కూడా వైసీపీ ప్రభుత్వంలో ఆగిపోతే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్ర నిధులతో కలిపి రూ 1691.22 కోట్లు వెచ్చించి ఈ పథకాన్ని అమలు చేసిందని చేజెర్ల వివరించారు.

# పార్టీ పటిష్టత కోసమే సంస్థాగత ఎన్నికలు

**చంద్రబాబు నాయకత్వంలో పరిటాల శ్రీరామ్ సారథ్యంలో కోటి సభ్యత్వాలతో రికార్డు సృష్టించాం**

**పట్టణ తెదేపా ఎన్నికల పరిశీలకులు రంగేపల్లి వెంకటరమణ**

ధర్మవరం, (చైతన్యరథం): ధర్మవరం నియోజకవర్గానికి రాష్ట్రంలోనే ఒక ప్రత్యేకత ఉందని ఎక్కడ లేని విధంగా గత ప్రభుత్వాల హయాంలో ధర్మవరంలో హత్యలు, దౌర్జన్యాలు దొమ్మీలు జరిగాయని వాటిని ఎదుర్కొన్న ఏకైక నాయకుడు పరిటాల రవీంద్ర అని ఇటువంటి నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీని మరింత బలోపేతం కావాలని తెలుగుదేశం పార్టీ పట్టణ పరిశీలకులు రంగేపల్లి వెంకటరమణ అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ సూచనల మేరకు ధర్మవరం పట్టణంలోగల గాంధీనగర్ సర్కిల్ లో ఉన్న తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పట్టణ పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పట్టణ పార్టీ పరిశీలకులు రంగేపల్లి వెంకటరమణ హాజరయ్యారు. అదే విధంగా ధర్మవరం పట్టణంలో గల 40 వార్డుల్లో ఉన్నటువంటి వార్డుల అధ్యక్షులు, వార్డు కమిటీ మెంబర్లు,క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇంచార్జులు, సెక్షన్ ఇన్చార్జులు కుటుంబ సాధికారిక సారథులు, బూత్ కన్వీనర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ, ధర్మవరం పట్టణంలో గల 40 వార్డుల్లో వార్డు కమిటీలను, పట్టణ కమిటీలను, పట్టణ అనుబంధ సంఘాల కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని, వార్డులలో కష్టపడి పనిచేసిన వారికి వార్డు కమిటీలలో పదవులకు ఎంపిక చేసి తగిన గుర్తింపునిచ్చి ప్రోత్సహించాలని తెదేపా నాయకులు వార్డు టీడీపీ నాయకులకు సూచించారు. పార్టీలో పదవులు రానివారు నిరుత్సాహ పడకూడదన్నారు. వార్డులలో పదవులు పొందలేని వారు నియోజకవర్గ పార్టీ అనుబంధ సంఘాల్లోనూ, పట్టణ పార్టీ అనుబంధ సంఘాల్లోనూ పదవులు పొందే అవకాశం ఉందని ఈ సందర్భంగా పార్టీ నాయకులు అన్నారు. పార్టీ ఎన్నికల పరిశీలకులు రంగేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కలిసికట్టుగా పనిచేద్దామని అందుకు తగ్గట్టుగా ధర్మవరం పట్టణ, వార్డ్ కమిటీల ఎన్నికలు నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని ఆయన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు తెలియజేశారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ముఖ్యమంత్రి చంద్రబాబుకు, పరిటాల శ్రీరామ్‌కు లబ్ధిదారుల కృతజ్ఞతలు**

ధర్మవరం, (చైతన్యరథం): ధర్మవరం నియోజకవర్గంలో పలు రకాల వ్యాధులతో బాధపడుతూ, ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొంది వైద్యం కోసం ఖర్చు చేసుకున్నవారు పలువురు సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా నియోజకవర్గంలో 7 మందికి 4,60,656 రూ"లు మంజూరు అయ్యింది. సంబంధిత లబ్ధిదారులకు ధర్మవరం తెలుగుదేశంపార్టీ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ, వైద్యం కోసం ఖర్చు చేసుకున్న డబ్బులను సీఎంఆర్ఎఫ్ ద్వారా తిరిగి ఇవ్వడం ఆనందదాయకమని, డబ్బులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకు, మంజూరు చేయించిన పరిటాల శ్రీరామ్‌కు ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



**ధర్మవరం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం**

# బాధ్యతల స్వీకరణ



ధర్మవరం, (చైతన్యరథం): భారత ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆశీర్వాదం, మార్గదర్శకత మరియు బలమైన సహకారంతో ధర్మవరం మార్కెట్ యార్డు నూతన పాలకవర్గం సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించింది. ఈ కార్యక్రమంలో బీజేపీ తరఫున మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అరుణశ్రీ, తెలుగుదేశం పార్టీ తరఫున వైస్ చైర్మన్‌గా అయ్యప్ప మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా సాకే ఓబులేశు కొంక నాగార్జున బాధ్యతలు చేపట్టారు. ఇతర నూతన పాలకవర్గ సభ్యులు కూడా ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, మరియు బీజేపీ అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ ధర్మవరం మార్కెట్ యార్డు కొత్త పాలకవర్గం కృషితో రైతులకు నూతన ఆశలు, అభివృద్ధికి మద్దతు లభిస్తుందని, రాజకీయాలకంటే ప్రజాసేవకే అధిక ప్రాధాన్యత ఇచ్చే బృందంగా ఇది నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతు సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విడవలూరు టీడీపీ అబ్జర్వర్ నియామకం

విడవలూరు, (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్, సూచనలు మేరకు కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ నియామకం జరిగింది.



అబ్జర్వర్ కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె సూచనలు తీసుకున్నారు. సోమవారం విడవలూరు మండలానికి వెళ్లి, పార్టీ ఆదేశాల మేరకు మండల కమిటీ ఏర్పాటుకు మండలంలోని అన్ని గ్రామాల నాయకులను మండల నాయకులను తెలుగుదేశం పార్టీ నాయకులను ఆహ్వానించి వారి అభిప్రాయాలు తీసుకున్నారు. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా గ్రామ నాయకులకు మండల నాయకులకు తెలుగుదేశం పార్టీ మండల కమిటీ విధివిధానాలను తెలియజేశారు. అనంతరం విడవలూరు మండల అధ్యక్షుడు, గ్రామ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు ప్రతిపాదనలు తీసుకున్నారు. వాటిని బలపరిచారు. అంతేకాకుండా అనుబంధ సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను ప్రతిపాదించడం బలపరిచారు. ఈ కార్యక్రమానికి కొడవలూరు మండల ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి, ప్రెసిడెంట్ ఏటూరి హరి రెడ్డి హాజరయ్యారు.

# దేశభక్తికి ప్రతిరూపం డాక్టర్ ముఖర్జీ

**వర్ధంతి సందర్భంగా ధర్మవరం నేతల ఘన నివాళులు**

ధర్మవరం, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, భారతరత్న డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకుని ధర్మవరం పట్టణంలోని మంత్రి కార్యాలయంలో బీజేపీ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, ధర్మవరం బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, పాల్గొని డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాల మౌనప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా సందిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం తన ప్రాణాలను అర్పించిన గొప్ప త్యాగవీరుడు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. ప్రత్యేకంగా కాశ్మీర్ సమస్యపై దేశాన్ని ఒక్కటిగా నిలబెట్టే దిశగా ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. బీజేపీ కార్యకర్తలు, యువత ఆయన సిద్ధాంతాలను అనుసరించి దేశ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి, అని అన్నారు. అనంతరం ఇన్చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ డాక్టర్‌ముఖర్జీ రాజకీయంలో సేవా దృక్పథాన్ని ప్రతిష్టాపించిన మహానుభావుడన్నారు. ఈ రోజు ఆయన స్మృతి వేళ, మనకు ఆయన ఆశయాలు జ్ఞాపకం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కేంద్రం ద్వారా వచ్చిన ఆరోగ్య, అభివృద్ధి పథకాలు ఆయనే చూపిన మార్గంలో నడుస్తున్నాయన్నది గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ, అంబటి సతీష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, సాకే ఓబులేష్, శ్యామ్ రావు, డోలా రాజారెడ్డి, జింక రామాంజనేయులు, నబి రసూల్, పోతుకుంట రాజు, శారదా, మహాలక్ష్మి, నాగరత్నమ్మ, మహిళా కార్యకర్తలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





**అమరావతిలోని సచివాలయ ఆవరణలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. పలువురు ఉన్నతాధికారుల సమక్షంలో మంత్రి అభిప్రాయాలు వెల్లడించారు.**

## ఉపపోరులో పట్టునిలబెట్టుకున్న ఆప్..

# కేరళలో ఎల్డీఎఫ్‌కు షాక్!




న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా ఐదు అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) పట్టు నిలుపుకుంది. సోమవారం వెల్లడయిన ఉప ఎన్నికల ఫలితాల్లో గుజరాత్‌లో అప్ ఒక స్థానాన్ని కైవసం చేసుకొని సత్తా చాటింది. విశావదర్ సీటు నుంచి బీజేపీ అభ్యర్థి కిరీట్ పటల్‌పై ఆప్ నేత గోపాల్ ఇటాలియా 17వేల పైచిలుకు ఓట్ల తేడాతో విజయం సాధించారు. గుజరాత్‌లో బీజేపీకి పూర్తి ఆధిపత్యం ఉన్నప్పటికీ.. 2007 నుంచి విశావదర్ స్థానాన్ని గెలుచుకోలేకపోతోంది. అయితే, గత ఎన్నికల్లో ఈ సీటులో ఆప్ కైవసం చేసుకున్నప్పటికీ.. ఎమ్మెల్యే భూపేంద్ర భయానీ రాజీనామా చేసి బీజేపీలో చేరారు. దీంతో ఆ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో మళ్లీ ఆప్ విజయం సాధించింది. అలాగే, గుజరాత్లో కాడి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రాజేంద్ర చావ్డా విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి రమేశ్ చావ్డాపై జయకేతనం ఎగురవేశారు.

పంజాబ్ లోని లుథియానా వెస్ట్ సీటుకు జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఆప్ విజయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ అభ్యర్థి భరత్ భూషణ్ ఆషుపై ఆప్ అభ్యర్థి, రాజ్యసభ ఎంపీ సంజీవ్ అరోడా 10,637 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇక్కడ ఆప్ అభ్యర్థి అరోడాకు 35,179 రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి ఆషుకు 24,542 ఓట్లు, భాజపా అభ్యర్థి జివాన్ గుప్తాకు 20,323 ఓట్లు, అకాలీదళ్ అభ్యర్థికి కేవలం 8,203 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఇక్కడ ఆప్ ఎమ్మెల్యే గురుప్రీత్ బస్సీ గోగి మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది..

కేరళలో నిలంబర్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఎల్డీఎఫ్‌కు షాక్ తగిలింది. ఈ సీటులో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ అభ్యర్థి ఆర్యదాన్ షౌకత్ సీపీఎం అభ్యర్థిపై 11,077 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. షౌకత్ ప్రముఖ కాంగ్రెస్ నేత ఆర్యదాన్ ముహమ్మద్ తనయుడు. గత ఎన్నికల్లో ఎల్డీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన పీవీ అన్వర్ రాజీనామాతో ఈ సీటుకు ఉప ఎన్నిక అనివార్యమైంది.

మరోవైపు, పశ్చిమ బెంగాల్ లోని కాళీగంజ్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ విజయం సాధించింది. టీఎంసీ అభ్యర్థి అలీఫా అహ్మద్‌కు 32,308 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థికి కేవలం 13,144 ఓట్లు మాత్రమే వచ్చాయి. భాజపా అభ్యర్థి 11,987 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు. టీఎంసీ సిట్టింగ్ ఎమ్మెల్యే నసీరుద్దీన్ అహ్మద్ మృతితో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యం కాగా.. ఆయన కుమార్తె అలీఫా అహ్మద్ను దీదీ. బరిలో నిలిపారు.

# ఇరాన్‌లో భారత ఇంజనీర్ అదృశ్యం



పాట్నా: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి. అటు అమెరికా, ఇటు ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్ లో పరిస్థితులు భయానకంగా ఉన్నాయి. ఈ ఉద్రిక్తతల వేళ ఇరాన్ లో భారత్‌కు చెందిన ఓ ఇంజినీర్ అదృశ్యమయ్యారు. దీంతో తమకు సాయం చేయాలని అతడి కుటుంబం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

బీహార్ లోని సివాన్ ప్రాంతానికి చెందిన 25 ఏళ్ల సిరాజ్ అలీ అన్సారీ ఓ ప్రైవేటు కంపెనీలో క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్ గా పనిచేస్తున్నారు. కొన్ని రోజుల క్రితం అతడితో పాటు మరో 30-35 మందిని సదరు కంపెనీ నెల రోజుల వర్క్ వీసాపై ఇరాన్లోని అరాక్ ప్రాంతంలో ఓ ప్లాంట్ నిర్మాణం కోసం పంపించింది. దీంతో సిరాజ్ జూన్ 9న సౌదీ అరేబియా మీదుగా ఇరాన్ చేరుకున్నాడు. ఆ తర్వాత కొన్ని రోజులకే ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో దాడులు చేపట్టింది. ఇంజనీరు, ఇతర సిబ్బంది ఉన్న అరాక్ ప్రాంతంలోనూ ఇజ్రాయెల్ క్షిపణి దాడులు చేసింది. దీంతో సిరాజ్‌తో పాటు మిగతావారిని ఓ రిఫైనరీ ప్లాంట్ టౌన్‌షిప్‌కు తరలించారు. అయితే ఆ తర్వాత నుంచి తమ కుమారుడి ఆచూకీ తెలియరావడం లేదని సిరాజ్ తండ్రి హజ్రత్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. జూన్ 17న అతడితో చివరిసారిగా మాట్లాడానని. ఆ తర్వాత నుంచి ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తోందని తెలిపారు. తాను ఉంటున్న ప్రాంతానికి కేవలం కిలోమీటర్ దూరంలోనే పేలుడు సంభవించినట్లు సిరాజ్ తమతో చివరిసారిగా చెప్పినట్లు అతడి తండ్రి మీడియాకు వివరించారు. తమ కుమారుడి ఆచూకీ కోసం జిల్లా యంత్రాంగాన్ని ఆశ్రయించామని అన్నారు. అతడి ఆచూకీ గుర్తించి క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చేందుకు సాయం చేయాలని కేంద్ర విదేశాంగ శాఖను అభ్యర్థించారు.

ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలతో పశ్చిమాసియా రగులుతోన్న సంగతి తెలిసిందే. దీంతో ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయుల కోసం భారత్ 'ఆపరేషన్ సింధు' కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం మరో 285 మందిని స్వదేశానికి తీసుకొచ్చింది. అలా ఇప్పటివరకు ఇరాన్ నుంచి 1713 మంది భారతీయులను క్షేమంగా స్వదేశానికి తరలించింది.

# రైలులో సీటు మారలేదని ఆగ్రహం

## - ప్రయాణికుడిపై ఎమ్మెల్యే దాడి



ఝాన్సీ: వందే భారత్ రైలులో ఓ ఎమ్మెల్యే .. ప్రయాణికుడిపై దౌర్జన్యానికి పాల్పడ్డాడు. సీటు మార్చుకోలేదన్న కోపంతో తన అనుచరులతో కొట్టించాడు. ఎమ్మెల్యే అనుచరుల దాడిలో ఆ ప్రయాణికుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన ఢిల్లీ-భోపాల్ వందే భారత్ రైలులో ఆలస్యంగా సోమవారం వెలుగుచూసింది. సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ ఎమ్మెల్యే రాజీవ్ సింగ్ కొద్దిరోజుల క్రితం తన భార్య, కొడుకుతో కలిసి ఢిల్లీ-భోపాల్ వందే భారత్ రైలు ఎక్కాడు. అయితే, ఆ ఎమ్మెల్యేకు కంపార్ట్‌మెంట్ చివరన సీటు వచ్చింది. ఆయన భార్య, కొడుక్కు కంపార్ట్‌మెంట్ ముందు భాగంలో సీట్లు వచ్చాయి. భార్య, కొడుకు దగ్గర కూర్చోవాలని ఎమ్మెల్యే అనుకున్నాడు. వారి పక్క సీటులో ఉన్న వ్యక్తిని సీటు మారమని అడిగాడు. ఇందుకు అతడు ఒప్పుకోలేదు. దీంతో ఎమ్మెల్యే ఆగ్రహానికి గురయ్యాడు. తన అనుచరులకు ఫోన్‌లో విషయం చెప్పాడు. తరువాతి స్టేషన్‌లో ఎమ్మెల్యే అనుచరులు కంపార్ట్‌మెంట్‌లోకి వచ్చారు. సీటు మార్పునకు ఒప్పుకోని వ్యక్తితో గొడవ పెట్టుకున్నారు. తర్వాత విచక్షణా రహింతంగా అతడిపై దాడి చేసి కొట్టారు.

ఆ వ్యక్తిని చెప్పులతో కూడా కొట్టడం గమనార్హం. ఎమ్మెల్యే అనుచరుల దాడిలో ఆ వ్యక్తి ముక్కుకు దెబ్బ తగిలింది. రక్తం బొటబొటా కారింది. ఆ రక్తంతో చొక్కా మొత్తం తడిసిపోయింది. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. దాడి తర్వాత ఎమ్మెల్యేనే బాధితుడిపై రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎమ్మెల్యే తన ఫిర్యాదులో.. నేను నా భార్య, కొడుకుతో రైలులో ప్రయాణిస్తూ ఉన్నాను. అతడు నా భార్యతో తప్పుగా ప్రవర్తించాడు..అని పేర్కొన్నాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సీటు విషయంలోనే గొడవ జరిగినట్లు గుర్తించారు. సీసీటీవీ ఆధారంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# దేశంలోనే తొలి గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్

## - గుజరాత్‌లో ప్రారంభించిన అదానీ గ్రూప్



న్యూఢిల్లీ: గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌లో కీలక ముందడుగు పడింది. ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ భారత్‌లోనే తొలి ఆఫ్‌గ్రిడ్ 5 మెగావాట్ గ్రీన్ హైడ్రోజన్ పైలట్ ప్లాంట్‌ను గుజరాత్లోని కచ్‌లో ప్రారంభించింది. ఈ మేరకు కంపెనీ సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది. సోలార్, విండ్ వంటి పునరుత్పాదక వనరులను ఉపయోగించు కొని నీటిని ఎలక్ట్రోలైసిస్ ప్రక్రియ ద్వారా విభజించి హైడ్రోజన్ ఉత్పత్తి చేయడం ఈ ప్లాంట్ ముఖ్యఉద్దేశం. సొంత పునరు త్పాదక కేంద్రాలను అదానీ గ్రూప్ వినియోగించుకుంది.

హైడ్రోజన్ వాయువు విశ్వంలో అత్యంత తేలికైనది. స్వచ్ఛమైనది. ఇది మండినప్పుడు కేవలం నీటి ఆవిరిని ఉత్పత్తి చేస్తుంది. దేశీయ అవసరాలకు దిగుమతులపై ఆధారపడడం తగ్గించుకోవడంలో భాగంగా నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను కేంద్రం ప్రారంభించింది. ఈ నేపథ్యంలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ అనుబంధ అదానీ న్యూ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 5 మెగావాట్ల గ్రీన్ హైడ్రోజన్‌ప్లాంట్‌ను నెలకొల్పింది. దేశ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ లో దీనిని కీలక ముందడుగుగా అదానీ గ్రూప్ అభివర్ణించింది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి కేంద్రంగా నిలవాలన్న భారత సంకల్పానికి అదానీ గ్రూప్ తనవంతు తోడ్పాటు అందిస్తోందని పేర్కొంది. గుజరాత్లోని ముంద్రాలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్‌ను కూడా అదానీ గ్రూప్ ఏర్పాటుచేస్తోంది.

# ల్యాడింగ్ కాకుండానే వెనక్కి మళ్లిన ఎయిర్ ఇండియా విమానం



న్యూఢిల్లీ: ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు బయల్దేరి వెళ్లిన ఎయిరిండియా విమానం ల్యాండ్ అవ్వకుండానే వెనక్కి తిరిగి వచ్చేయడం చర్చనీయాంశంగా మారింది. జమ్మూ మీదుగా శ్రీనగర్ వెళ్లాల్సిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఐఎక్స్-2564 సోమవారం మధ్యాహ్నం జమ్మూలో ల్యాండ్ కాకుండానే తిరిగి ఢిల్లీకి వచ్చేసినట్లు అధికారులు వెల్లడించారు. అయితే, ఈ పరిస్థితికి దారితీసిన తక్షణ కారణాలు ఏంటనేది మాత్రం తెలియరాలేదని పేర్కొన్నారు. శ్రీనగర్ కన్నా ముందు ఈ విమానం జమ్మూలో ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే, పైలట్ జమ్మూ విమానాశ్రయం పైనే కాసేపు చక్కర్లు కొట్టి ల్యాండింగ్ చేయకుండా ఢిల్లీకి తిరిగి వచ్చేసినట్లు అధికారులు తెలిపారు. వాతావరణం, రన్‌వే క్లియర్‌గానే ఉన్నప్పటికీ.. పైలట్ ల్యాండింగ్ ప్రాంతాన్ని గుర్తించలేకపోయాడని పేర్కొన్నారు.

**విమానానికి బాంబు బెదిరింపు**

ఇంగ్లండ్ లోని బర్మింగ్‌హాం నుంచి ఢిల్లీ వస్తున్న ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు రావడంతో దారి మళ్లించారు. శనివారం ఈ ఘటన జరగగా ఆ విమానం సౌదీ అరేబియాలోని రియాద్‌లో సురక్షితంగా ల్యాండ్ అయినట్లు విమానయాన సంస్థ ప్రకటించింది. అక్కడి నుంచి ప్రయాణికు లను వారి గమ్యస్థానాలకు చేర్చడానికి ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించింది. మరోవైపు పశ్చిమాసియాలో ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా కొన్ని సర్వీసులు రద్దవుతున్నాయని లేదా ఆలస్యమవుతున్నాయని ఎయిరిండియా తెలిపింది.

# ఉక్రెయిన్‌పై భీకర దాడి

- 350 డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా
- అమెరికా మౌనంతో ప్రాణాలు కోల్పోతున్నామన్న జెలెన్‌స్కీ



కాల్పుల విరమణ కోసం ఒకవైపు మంతనాలు జరుగుతున్న వేళ ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగిస్తోంది. తాజాగా మాస్కో.. కీవ్‌పై 350కి పైగా డ్రోన్లు, 11 క్షిపణులతో విరుచుకుపడినట్టు ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. ఈ దాడిలో 10మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా.. అనేక నివాస భవనాలు, ఆస్పత్రులు, వాహనాలు ధ్వంసమైనట్టు పేర్కొన్నారు. భవనాల శిథిలాల కింద అనేక మంది ప్రజలు చిక్కుకున్నారని.. వారిని బయటకు తీసుకువచ్చేందుకు భద్రతా బలగాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామని.. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. కీవ్‌పై చేసిన దాడిలో రష్యన్ దళాలు ఉత్తర కొరియాకు చెందిన ఆయుధాలను ప్రయోగించాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. ఇదేవిధంగా కిమ్ మాస్కోకు ఆయుధాలను, సైన్యాన్ని పంపిస్తే యుద్ధ పరిస్థితులు మరింత తీవ్రమయ్యే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలు రష్యాపై ఒత్తిడి తేవాలనే తమ డిమాండ్‌ను సోమవారం యూకే పర్యటనకు వెళ్లిన తమ దేశ రక్షణ మంత్రి మరోసారి ప్రపంచ దేశాలకు వినిపించనున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ఈవారం హేగ్‌లో జరిగే నాటో శిఖరాగ్ర సమావేశానికి ముందు తాను లండన్‌లో ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్‌తో సమావేశం అవ్వనున్నట్టు తెలిపారు. రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించాలని జెలెన్‌స్కీ పశ్చిమ దేశాలను కోరారు. ప్రజలు నివాసముండే భవనాలే లక్ష్యంగా రష్యా దాడి చేసిందని, వాటిని ధ్వంసం చేసిందని ఆరోపించారు. మాస్కో యుద్ధాన్ని పొడిగిస్తోందని ప్రతిరోజు ఉక్రెయిన్ ప్రజల ప్రాణాలు తీస్తోందని వాపోయారు. అమెరికా మౌనంవల్ల తమ దేశంలో పెద్దఎత్తున ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఫోర్డోపై మళ్లీ దాడి



ఇరాన్‌లోని ముఖ్యమైన అణుకేంద్రాలు ఫోర్డో, నతాంజ్, ఇస్ఫాహన్‌పై అమెరికా దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే తాజాగా ఫోర్డోలోని భూగర్భ అణుశుద్ధి కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ మరోసారి క్షిపణులు, డ్రోన్లతో విరుచుకు పడినట్లు ఇరాన్ మీడియా వెల్లడించింది. అయితే ఈ దాడుల్లో ఎంత మేరకు నష్టం వాటిల్లిందనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని పలు ప్రాంతాల పైనా దాడులు జరుగుతు న్నట్టు తెలుస్తోంది. యురేనియంను త్వరగా శుద్ధి చేయగల సామర్థ్యం కలిగిన ఫోర్డో భూగర్భ అణుశుద్ధి కేంద్రాలు ఉపరి తలం దాదాపు 90మీటర్ల దిగువన ఉంటాయి. ఈ ప్లాంట్లను ధ్వంసం చేయడానికి కావాల్సిన బాంబులు ఇజ్రాయెల్ వద్ద లేవు. దీంతో ఇజ్రాయెల్-ఇరాన్ల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఆదివారం అమెరికా కూడా భాగమైంది. యూఎస్ తన వద్దవున్న శక్తివంతమైన బీ-2 స్పిరిట్ బాంబర్లను అణుకేంద్రాల పై ప్రయోగించి ధ్వంసం చేసింది. ఫోర్డో, నతాంజ్, ఇస్ఫాహన్ అణుకేంద్రాలపై ఇజ్రాయెల్ సైన్యంతో కలిసి ఈ దాడులు చేసినట్లు అమెరికా అధ్యక్షుడు ఆదివారం వెల్లడించారు.సోమవారం ఇరాన్ సాయుధ దళాల సంయుక్తసిబ్బంది అధిపతి జనరల్ అబ్దుల్ రహీం మౌసావి మాట్లాడుతూ.. ఇరాన్‌పై అమెరికా దాడులుచేసి తమ సైన్యం లక్ష్యాలను మరింతగా పెంచింద న్నారు. మధ్యప్రాచ్యంలో దాదాపు పదివేల అమెరికన్ దళాలున్నాయని.. వాటిలో చాలా వరకు స్వల్ప-శ్రేణి ఇరానియన్ క్షిపణుల పరిధిలోని ప్రదేశాల్లో ఉన్నాయని తెలిపారు. అణుస్థావరాలపై చేసిన దాడికి అగ్రరాజ్యం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## క్షిపణులతో రుచుకుపడిన ఇజ్రాయెల్

**ఐక్యరాజ్య సమితి నిఘా సంస్థ ఏమన్నదంటే..**

ఫోర్డోలోని అణుశుద్ధి కేంద్రాలపై అమెరికా చేసిన దాడులవల్ల ఇరాన్‌కు భూగర్భ కేంద్రంలో గణనీయ మైన నష్టం జరిగి ఉంటుందని ఐక్యరాజ్యసమితి నిఘా సంస్థ అధిపతి రాఫెల్ మారియానో వెల్లడించారు. అగ్రరాజ్య దాడితో ఇరాన్‌కు కోలుకోలేని దెబ్బ తగిలిం దన్నారు. ప్రస్తుత ఫోర్డో వద్ద జరిగిన నష్టాన్ని అంచనా వేసే స్థితిలో ఎవరూ లేరని పేర్కొన్నారు. అయితే అమెరికా దాడులు చేసే సమయానికే దేశంలోని శుద్ధి చేసిన యురేనియం మొత్తాన్ని ఓ రహస్య ప్రదేశానికి తరలించినట్లు ఇరాన్ చెబుతోంది. వీటిల్లో కొంత ఫోర్డో అణుకేంద్రం నుంచే తరలించినట్టు నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ఇరాన్‌లో వరుస ఉరి శిక్షలు

**ఇజ్రాయెల్‌కు గూఢచర్యం చేస్తున్నారని అభియోగాలు**

ఇజ్రాయెల్‌కు గూఢచర్యం చేస్తున్న వ్యక్తికి ఇరాన్ ఉరిశిక్ష అమలు చేసింది. ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ సర్వీస్ మొస్సాద్‌కు కీలక సమాచారం అందించిన ఘటనలో మొహమ్మద్ అమీన్ అనే వ్యక్తిని సోమవారం ఉరి తీసినట్లు ఇరాన్ న్యాయవ్యవస్థ పేర్కొంది. ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించిన అనంతరం.. సమాచారం లీక్ చేస్తున్న కారణాలతో ఇరాన్ ఇలా ఉరితీయడం ఇది మూడోసారి. మొస్సాద్ సహకారంతో మొహమ్మద్ అమీన్ ఓ సైబర్ నెట్వర్క్‌ను నడుపుతున్నాడని.. ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మీడియా ఆపరేషన్స్ చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు. అతడు పొరుగు దేశంలో ఇజ్రాయెల్ ఏజెంట్లతో భేటీ అయినట్లు ఆరోపించారు. ఇస్లామిక్ రిపబ్లిక్ సాయుధ దళాలకు వ్యతిరేకంగా సోషల్ మీడియాల్లో ప్రచారం చేయడం అతడికి అప్పగించిన పని అని పేర్కొన్నారు. ఇలాంటి గూఢచర్య ఆరోపణలతోనే గత వారం మాజిద్ మొసయేబి, ఇస్మాయిల్ ఫక్రీ అనే వ్యక్తులను ఇరాన్ ఉరితీసింది.ఈ ఘటనలపై ప్రపంచ మానవ హక్కుల సంఘాలు, పలు సంస్థలు తీవ్రంగా స్పందిస్తున్నాయి. ఇరాన్ న్యాయ ప్రక్రియలో పారదర్శకతను ప్రశ్నిస్తూ తీవ్ర విమర్శలు చేశాయి.

# 'రహస్య' చేతుల్లో.. ఖమేనీ భద్రత

ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరిట ఇరాన్‌పై ఇజ్రాయెల్ తన దాడులను మరింత తీవ్రతరం చేసింది. మరోవైపు.. అణుకేంద్రాలే లక్ష్యంగా అమెరికా సైతం విరుచుకుపడింది. ఈ పరిణామాలతో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఇప్పటికే సురక్షిత బంకర్లోకి చేరు కున్నట్లు తెలుస్తోంది. ఎవరికీ తెలి యని అత్యంత రహస్య, ఉన్నతస్థాయి విభాగం ఆయనకు భద్రత కల్పిస్తున్నట్టు సమాచా రం. సుప్రీం లీడర్ కనుసన్నల్లో నడిచే ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ సీనియ ర్ అధికారులకూ ఆ విభాగం గురించి తెలియదట. ఇజ్రాయెల్ నిఘావర్గాలు ఇప్పటికే తమ ప్రభుత్వంలోని వివిధ స్థాయిల్లోకి చొరబడినట్లు ఇరాన్ అనుమా నిస్తోంది. ఈ నేపథ్యంలోనే సుప్రీం లీడర్ భద్రత కోసం ఎవరికి తెలియని అత్యంత రహస్య యూనిట్‌ను రంగంలోకి దించిన ట్లు సమాచారం. ముందుగానే తనిఖీ చేసిన సిబ్బంది ఆయనకురక్షణగా ఉన్నట్లు టెహ్రాన్ వర్గాలను ఉటంకిస్తూ ఓ అంతర్జా తీయ వార్తాసంస్థ తెలిపింది. ఇటువంటి పరిస్థితుల్లో శత్రువులకు ఎలాంటి అవ కాశం లేకుండా ఉంచేందుకు.. ఎవరికీ తెలియని విభాగం ఆయన భద్రత బాధ్యతలు నిర్వహిస్తోంది. ఈ రహస్య యూనిట్ 24 గంటలూ విధుల్లో ఉంది" అని సంబంధిత వర్గాలు వెల్లడించినట్లు పేర్కొంది. సాధారణ పరిస్థితుల్లో ఖమేనీ.. సెంట్రల్ టెహ్రాన్‌లోని 'బీత్ రహ్బారి'గా పిలిచే అత్యంత సురక్షితమైన నివాసంలో ఉంటారు. అక్కడినుంచే విధులు నిర్వహి స్తారు. ప్రత్యేక సందర్భాల్లో తప్ప.. చాలా అరుదుగా బయటకు వస్తారు. ఇటీవల ఇజ్రాయెల్ ఖమేనీ నివాసంతోపాటు ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ఉండే మోని రియే ప్రాంతంలో వైమానిక దాడులు జరి పింది. అదేవిధంగా ఆయా దాడుల్లో అనేకమంది సీనియర్ సైనికాధికారులు, అణుశాస్త్రవేత్తలను మట్టుబెట్టింది. ఖమేనీ ని హతమార్చేస్తే యుద్ధం ముగుస్తుందని నెతన్యాహు ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఈ పరిణామాలతో ఆయన్ను సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తోంది. అమెరికా దాడుల అనంతరం భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు సమాచారం.



ఎటువంటి సిగ్నళ్లకు అందకుండా ఉండటానికి ఖమేనీ ఉన్న ప్రదేశంలో ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్లను పూర్తిగా నిలిపివేసినట్లు ఇరాన్ మీడియా వర్గాలు వెల్లడించాయి. భారీ భద్రత మధ్య అత్యంత సురక్షితమైన బంకర్లో ఆయన ఆశ్రయం పొందుతున్నట్లు సమాచారం. అత్యంత సన్నిహితులైన ముగ్గురు వ్యక్తులు ప్రస్తుత పరిస్థితులు, టెహ్రాన్ ప్రతిదాడుల గురించి ఆయనతో చర్చలు జరుపుతున్న ట్టు తెలుస్తోంది. ఖమేనీ తన వారసులుగా ముగ్గురిని ఎంపిక చేసినట్లు న్యూయార్క్ టైమ్స్ ఓ కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. ఐఆర్‌జీసీలోని కీలక పదవుల కు నియమించాల్సిన కమాండర్ల పేర్లను కూడా ప్రకటించినట్లు పేర్కొంది.

# ఒమన్‌లో ఇక ఆదాయంపై పన్ను

## గల్ఫ్ దేశాల్లో తొలి దేశం ఇదే..

గల్ఫ్ దేశాల్లో ఒకటైన ఒమన్ ప్రత్యామ్నాయ ఆదాయమార్గాల గురించి అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా ఆదా యంపై పన్ను వేయాలనుకుంటోంది. 2028నుంచి అమల్లోకి తీసుకురావా లని చూస్తోంది. ఏడాదికి 42వేల రియాల్స్ (1.09 లక్ష డాలర్లు) కంటే ఎక్కువ సంపాదించే వారికి 5 శాతం చొప్పున పన్నువేయాలని ఒమన్ భావిస్తోంది. పన్ను పరిధిలోకి వచ్చే వారి సంఖ్య 1 శాతంగా ఉండొచ్చని అంచనా వేస్తోంది. ఇది అమల్లోకి వస్తే ఆదాయంపై పన్ను వేస్తున్న తొలి గల్ఫ్ దేశంగా ఒమన్ నిలవనుంది.

గల్ఫ్ దేశాలకు ముడిచమురే ప్రధాన ఆదాయ వనరు. గల్ఫ్ కోపరేషన్ కౌన్సిల్లోని ఆరు దేశాలూ ఆర్థికంగా పరిపుష్టిగా ఉన్నాయి.ఈఏడాది మాత్రం సౌదీ అరేబియా, బహ్రెయిన్ దేశాలు ద్రవ్యలోటు ఎదుర్కొనే అవకాశం ఉందన్న అంచనాలు ఉన్నాయి.అయితే, అంతర్జాతీయంగా శిలాజ ఇంధనాలకు డిమాండ్ తగ్గుతున్నందున దీర్ఘకాలంలో ఆదాయపు పన్నువంటి సంస్కరణలు వంటివి తీసుకురావాల్సిన అవశ్యకత ఉంటుందని ఐఎంఎఫ్ పేర్కొంటోంది. ఈ నేపథ్యంలో చమురుపై ఆధార పడటాన్ని తగ్గించుకోవాలని ఒమన్ భావిస్తోంది. తద్వారా వచ్చే ఆదాయాన్ని సంక్షేమానికి వెచ్చించాలనుకుంటున్నట్లు ఒమన్ ఆర్థికమంత్రి బిన్ మహ్మద్ అల్ సక్రి తాజాగా పేర్కొన్నారు. జీసీసీలోని ఇతర దేశాలకు ఒమన్ తీసుకున్న నిర్ణయం ఆదర్శం కావొచ్చని ఆర్థిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఆయా దేశాలు కూడా క్రమంగా ఆదాయపు పన్ను వైపు మళ్లే అవకాశం ఉంటుం దని భావిస్తున్నారు. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో ఆదాయంపై పన్ను ఉండదన్న కారణంతోనే ఇతర దేశాల్లోని సంపన్న వర్గాలకు చెందిన వారు ఇక్కడ నివాసం ఏర్పరచుకోవడం గమనార్హం.

# ఇక బౌలర్లపైనే భారం

- ఇంగ్లండ్ లక్ష్యం 371..ప్రస్తుతం 21/0
- నేడు తొలిటెస్ట్‌కు చివరిరోజు
- రెండో ఇన్నింగ్స్‌లో రాహుల్, పంత్ సెంచరీలు
- 364 పరుగులకు ఇండియా ఆలౌట్

లీడ్స్: భారత్–ఇంగ్లండ్ జట్ల మధ్య లీడ్స్‌లో జరుగుతున్న మొదటి టెస్ట్ రసవత్తరంగా మారింది. నాలుగో రోజు సోమవారం రెండో ఇన్నింగ్స్‌లో 364 పరుగులకు ఆలౌట్ అయిన భారత్, తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ఆరు పరుగులు కలుపుకొని ఇంగ్లండ్ ముందు 371 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో ఆరు ఓవర్లలో వికెట్లేమీ నష్టపోకుండా 21 పరుగులు చేసింది. జాక్ క్రాలీ 12, బెన్ డకెట్ 9 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. మంగళవారం మ్యాచ్‌కు చివరి రోజు. భారత్ గెలవాలంటే 10 వికెట్లు తీయాలి. ఇంగ్లండ్ విజయం సాధించాలంటే ఇంకా 350 పరుగులు చేయాలి. ఒకరోజు పూర్తి ఆట ఉండటంతో మ్యాచ్ ఫలితం తేలే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. బౌలర్లు సమష్టిగా రాణించడంపైనే టీమిండియా విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి.

అంతకుముందు 90/2 తో నాలుగోరోజు బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 96 ఓవర్లలో 364 పరుగులకు ఆలౌటయింది. ఫస్ట్



ఇన్నింగ్స్‌లో ఆరు పరుగుల ఆధిక్యంతో కలిపి మొత్తం 370 పరుగుల ఆధిక్యం సాధించింది. నాలుగో రోజులో తొలి సెషన్లో ఒక వికెట్ కోల్పోయి 63 పరుగులే చేసిన భారత్.. లంచ్ బ్రేక్ అనంతరం జోరు పెంచింది. కేఎల్ రాహుల్, రిషభ్‌పంత్ శతకాలు సాధించారు. నాలుగో వికెట్‌కు రాహుల్, పంత్ 195 పరుగులు భాగస్వామ్యం (282 బంతుల్లో) నెలకొల్పారు. రాహుల్ 274 బంతుల్లో 137 (18 ఫోర్లు) చేసి బ్రైడెన్ కార్స్ బౌలింగ్‌లో బౌల్డ్ అయ్యాడు. పంత్ 140 బంతుల్లో 118 (15 ఫోర్లు, 3 సిక్సులు) చేసి షోయబ్ బషీర్ బౌలింగ్‌లో జాక్ క్రాలీ క్యాచ్ పట్టగా పెవిలియన్ చేరాడు. తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో, కెప్టెన్ శుభమన్ గిల్ 8 పరుగులలకే అవుటయ్యాడు.

తొలి ఇన్నింగ్స్‌లో మాదిరిగానే చివర్లో భారత్ త్వరత్వరగా వికెట్లు చేజార్చుకుంది. కేఎల్ రాహుల్ 85వ ఓవర్లో ఐదో వికెట్‌గా వెనుదిరిగిన తరువాత మరో 11 ఓవర్లలోనే భారత్ చివరి ఐదు వికెట్లు కోల్పోయింది. కరుణ్ నాయర్ మరోసారి నిరాశ పర్చి 20 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యాడు. చివర్లో రవీంద్ర జడేజా కొద్దిగా బ్యాట్ ఝుళిపించి 25 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. శార్దూల్ ఠాకూర్ 4 పరుగులు మాత్రమేచేశాడు.చివరి ముగ్గురు బ్యాటర్లు సిరాజ్, బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ డౌకౌటయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడెన్ కార్స్,టంగ్ మూడేసివికెట్లు తీయగా, షోయబ్ బషీర్ 2, క్రిస్ వోక్స్, బెన్ స్టోక్స్ చెరో వికెట్ తీశారు.

### ఇంగ్లాండ్లో తొలి భారత బ్యాటర్‌గా పంత్

తొలి ఇన్నింగ్స్‌లో 146 బంతుల్లో సెంచరీ చేసిన పంత్.. రెండో ఇన్నింగ్స్‌లో 130 బంతుల్లోనే మూడంకెల స్కోరు అందుకున్నాడు.ఈ క్రమంలోనే ఇంగ్లాండ్‌లో ఒకే టెస్టులో రెండు ఇన్నింగ్స్‌లో సెంచరీ చేసిన తొలి భారత ఆటగాడిగా పంత్ రికార్డు సృష్టించాడు. అంతేకాదు ఒకే మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో శతకం బాదిన రెండో వికెట్ కీపర్‌గా నిలిచాడు. అంతకు ముందు ఆండీ ఫ్లవర్ (జింబాబ్వే).. 2001లో సౌతాఫ్రికాపై (142, 199) ఈ ఫీట్ సాధించాడు..



### మొదటి టెస్ట్‌లో రెండో సెంచరీ..
### వెరైటీగా పంత్ సంబరాలు

లీడ్స్: లీడ్స్‌లో ఇంగ్లాండ్ తో జరుగుతున్న తొలి టెస్టులో రెండో సెంచరీ నమోదు చేసిన సందర్భంగా భారత వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ చేసిన సెంచరీ సెలబ్రేషన్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ఇదే టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో శతకం సాధించిన తర్వాత పంత్ సోమర్‌సాల్ట్ చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీతర్వాత కూడా అలానే చేస్తాడేమో అనుకున్నారంతా. గ్లవ్, హెల్మెట్ తీసి రెడీ అయ్యేలా కనిపించాడు.మైదానంలో ఉన్న దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ కూడా ఇదే కోరాడు. కానీ పంత్ అలాచేయలేదు. చూపుడు వేలు, బొటన వేలిని కలిపి సున్నాలా చేసి అందులోంచి చూస్తూ సెంచరీ సెలబ్రేషన్ చేశాడు.

ఇదేదో సరదాగా చేసింది కాదు. స్పోర్ట్స్‌లో ఈతరహా సెలబ్రేషన్ చాలా ఫేమస్. దీనిని 'డెలీ అలీ సెలబ్రేషన్' అంటారు. ఇంగ్లండ్‌కు చెందిన ప్రముఖ సాకర్ ప్లేయర్ డెలీ అలీ ఏడేళ్ల క్రితం చేసుకున్న గోల్ ఉత్సవం అది. టోటెన్‌హామ్ హాట్‌స్పర్ సాకర్ జట్టుకు చెందిన డెలీ ఆగస్టు, 2018లో న్యూక్యాజిల్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో గోల్ చేశాక ఈస్పెషల్ సెలబ్రేషన్ చేసుకున్నాడు. దీనికి ఓకే అని అర్ధ మట. అప్పట్లో ఈ సంబరం పెద్ద సెన్సేషన్ అయింది. చాలామంది అలా వేలిని మడిచి కళ్ల ముందు పెట్టుకుని చూడటాన్ని బాగా ట్రెండ్ చేశారు. సోషల్ మీడియాలో ఫొటోలు,వీడియోలను షేర్ చేశారు. ఆ తర్వాత ఈ ట్రెండ్ తగ్గు ముఖం పట్టి ఇప్పుడు పెద్దగా కనిపించడం లేదు. అయితే ఇప్పుడు రిషబ్ పంత్ మళ్లీ ఆ సెలబ్రే షన్ చేయడంతో మరోసారి 'డెలీ అలీ' ఉత్సవం బయటకు వచ్చింది.

## ఇంగ్లండ్‌తో తాజా సిరీస్‌లో..
# మరిన్ని టెస్టుల్లో బుమ్రా ఆడే ఆవకాశం

లీడ్స్: ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల తాజా సిరీస్‌లో టీమిండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ముందు అనుకున్న దానికంటే ఎక్కువ మ్యాచ్‌లే ఆడే అవకాశం కనిపిస్తోంది. ఇంగ్లాండ్‌తో లీడ్స్‌లో జరుగుతున్న మొదటి టెస్ట్ మూడో రోజు అనంతరం బుమ్రా చేసిన వ్యాఖ్యలను బట్టి అతడు మూడు కంటే ఎక్కువ టెస్టులు ఆడతాడనే అభిప్రాయం కలుగుతోంది. మొదటి టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో బుమ్రా 83 పరుగులు ఇచ్చి అయిదు వికెట్లు తీసుకున్నాడు. మిగతా బౌలర్లు మాత్రం మరో 5 వికెట్లు తీయడానికి 382 పరుగులు సమర్పించుకున్నారు. తన అద్భుత ప్రదర్శన అనంతరం బుమ్రా మాట్లాడిన వీడియోను బీసీసీఐ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసింది. ఇంగ్లండ్‌లో వాతావరణం బాగుందని బుమ్రా ఆ వీడియోలో చెప్పాడు. ఇక్కడ వాతావరణం చాలా బాగుంది. భారత్‌లో కన్నా ఇక్కడ కాస్త చల్లగా ఉంది. నేను ఉత్సాహంగా ఉన్నాను. కాబట్టి అంతా మంచే



జరుగుతుందని ఆశిస్తున్నా అని బుమ్రా మాట్లాడాడు. దీంతో ఈ సిరీస్‌లో బుమ్రా మొదట అనుకున్న దానికంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడే అవకాశముందని అభిమానులు ఓ అంచనాకు వస్తున్నారు.

### ఫీల్డర్లకు మద్దతుగా..

ఇక్కడ వాతావరణం చల్లగా ఉండటం వల్ల ఫీల్డర్లు క్యాచ్‌లు అందుకోవడానికి కాస్త ఇబ్బంది పడుతున్నారని బుమ్రా చలి వల్ల ఎదురవుతున్న ఇబ్బందుల గురించి కూడా ప్రస్తావించాడు. మొదటి టెస్ట్‌లో ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో టీమ్ ఇండియా ఫీల్డర్లు పలు క్యాచ్‌లు డ్రాప్ చేశారు. దీనిపై కూడా బుమ్రా స్పందించాడు. క్యాచ్‌లు డ్రాప్ అయ్యాయని ఏడుస్తూ కూర్చోలేం కదా! అక్కడే ఆగిపోకుండా.. ఆటలో ముందుకు సాగిపోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మాలో చాలామంది కొత్తగా జట్టులోకి వచ్చారు. కాబట్టి ఇక్కడి పరిస్థితులకు అలవాటు పడటానికి కాస్త సమయం పడుతుంది. కావాలని ఎవరూ క్యాచ్‌లు డ్రాప్ చేయరు కదా. క్రికెట్లో ఇలాంటివి సహజం, వాటి నుంచి వారు నేర్చుకుంటారు. నేను బాధతో బంతిని తన్ని లేదా ఆగ్రహం వ్యక్తం చేసి వారి మీద మరింతగా ఒత్తిడి పెంచాలనుకోవడం లేదని బుమ్రా భారత ఫీల్డర్లకు మద్దతుగా నిలిచాడు.

అలాగే తాను కెప్టెన్సీ ఎందుకు తీసుకోలేదన్న విషయంపైనా అతడు స్పందించాడు. కెప్టెన్సీలో పెద్దగా ఏమీ లేదు. నా శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోవాలనుకుంటున్నాను. నాకు శస్త్రచికిత్స చేసిన డాక్టర్లతో మాట్లాడి, వారి సూచన మేరకే.. ఆలోచించి ఈ నిర్ణయానికి వచ్చా.


కెప్టెన్సీ తీసుకుంటే నేను ప్రతి మ్యాచ్‌లోనూ ఆడాల్సి ఉంటుంది. అలా చేయకుంటే అది న్యాయం కాదు. జట్టును నిరాశపరచడం నాకు ఇష్టం లేదు. టీమ్ ఇండియాకు ఓ ఆటగాడిగానే సేవలు అందించాలనుకుంటున్నాను. మ్యాచ్‌లు గెలవడం కంటే ఇంకేదీ పెద్ద విషయం కాదని బుమ్రా అన్నాడు.

## పంత్‌పై ఐసీసీ చర్యలు తీసుకునే ప్రమాదం?

లీడ్స్: భారత వికెట్ కీపర్ రిషభ్ పంత్‌పై ఐసీసీ ఆంక్షలు విధించే అవకాశం కనిపిస్తోంది. లీడ్స్‌లోని హెడింగ్లీ వేదికగా ఇంగ్లాండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ మూడో రోజు ఆదివారం టీమ్ ఇండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్ మైదానంలోని అంపైర్ పాల్ రీఫెల్ తో ఘాటుగా మాట్లాడాడు. తర్వాత



బంతిని మైదానంలోకి విసిరి ముందుకు నడిచాడు. ఈ చర్యతో పంత్.. ఐసీసీ నుంచి ఆంక్షలు ఎదుర్కొనే ప్రమాదం ఉన్నట్లు తెలుస్తోంది. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 61వ ఓవర్లో .. మహమ్మద్ సిరాజ్ వేసిన బంతిని హ్యారీ బ్రూక్ బౌండరీ బాదాడు. ఆ తర్వాత బంతి పరిస్థితిపై రిషబ్ పంత్ అసంతృప్తి చెందాడు. దీంతో బాల్‌ను పరిశీలించమని అంపైర్ పాల్ రీఫెల్ వద్దకు తీసుకువెళ్లాడు. అంపైర్ దానిని బాల్ గేజ్ ద్వారా పరీక్షించి అంతా బాగుందని చెప్పాడు. దీంతో వికెట్ కీపర్ పంత్ అసంతృప్తి వ్యక్తంచేశాడు. బంతిని మైదానంలోకి విసిరేసి వెళ్లిపోయాడు, పంత్ ఇలా చేయడం అనవసరం అని వ్యాఖ్యాత మార్క్ బౌచర్ అన్నాడు. ఈ చర్యతో పంత్ రెండు ప్రవర్తనా నియామవళి ఉల్లంఘనలకు పాల్పడినట్లుగా ఐసీసీ తేల్చే అవకాశం ఉంది. ఆన్‌ఫీల్డ్ అంపైర్ నిర్ణయంపై భిన్నాభిప్రాయం వ్యక్తంచేయడం, అలాగే మ్యాచ్ సమయంలో ఆటగాడు, సహాయక సిబ్బంది, అంపైర్, మ్యాచ్ రిఫరీ మీద బంతి, నీళ్ల సీసా, ఏదైనా వస్తువును విసిరివేయడాన్ని ఐసీసీ నేరంగా పరిగణించే ఛాన్స్ ఉందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



## క్షమాపణలు మాత్రమే
# చెప్పగలను

తన దర్శకత్వంలో వచ్చిన 'థగ్ లైఫ్' ప్రేక్షకుల అంచనాలను అందుకోలేక పోయిందన్నారు దర్శకుడు మణిరత్నం. ఈ విషయంలో ఆడియన్స్‌కు క్షమాపణలు చెప్పారు. ప్రేక్షకులు మరో క్లాసిక్‌ను ఆశించారన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో 'థగ్ లైఫ్' ఫలితంపై స్పందించారు. "మా ఇద్దరి నుంచి మరో 'నాయకుడు'ను ఆశించిన వారికి నేను చెప్పగలిగేది ఒక్కటే. మమ్మల్ని క్షమించండి. ఆ సినిమాకంటే తక్కువ దాన్ని చేయడం మా ఉద్దేశం కాదు. అలాంటి ఆలోచన మాకెప్పుడూ లేదు. అలా ఎలా చేయాలనుకుంటాం. మేం పూర్తిగా భిన్నమైనదాన్ని అందించాలనుకున్నాం. ఎక్కువ అంచనా వేయడంతో మేం అనుకోని ఫలితాన్ని అందుకున్నాం. మేము అందించిన దానికంటే ఆడియన్స్ భిన్నంగా కోరుకున్నారని అర్థం చేసుకున్నా" అని మణిరత్నం అన్నారు. ప్రస్తుతం ఆయన తన తర్వాత సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. ఒక పవర్ఫుల్ స్క్రిప్ట్ తెచ్చేందుకు సిద్ధమయ్యారు. దీనికి సంబంధించిన పనులు కూడా ప్రారంభించారు. కమల్‌హాసన్ -మణిరత్నం ఈ కాంబినేషన్‌కు ఎంతో ప్రత్యేకత ఉంది. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'నాయకుడు' అప్పట్లో సంచలనం సృష్టించింది. దాదాపు 37 ఏళ్ల తర్వాత వీరిద్దరి కాంబోలో తెరకెక్కిన చిత్రమే 'థగ్ లైఫ్'. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. జూన్ 5న విడుదలైన ఈ సినిమా వాటిని అందుకోవడంలో విఫలమైంది.

## బ్లో అప్



నేహా శెట్టి

## స్పెషల్ లుక్‌లో
# కనిపిస్తాడా?


హీరో సూర్య -వెంకీ అట్లూరి దర్శకత్వంలో సినిమా రాబోతుంది. సూర్య పాత్రలో రెండు కోణాలుంటాయని, పైగా సూర్య నెగిటివ్ షేడ్స్‌లో కనిపిస్తాడని.. సూర్యపాత్ర కోసం వెంకీ అట్లూరి ప్రత్యేకమైన లుక్‌ను కూడా డిజైన్ చేస్తున్నాడని ఇప్పటివరకూ వినిపిస్తోన్న టాక్. ప్రస్తుతం యాక్షన్ సీక్వెన్స్‌ను షూట్ చేస్తున్నారట. మరోపక్క సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ ఈ ప్రాజెక్టుకోసం వెంకీతో కలిసి మ్యూజిక్ సిట్టింగులు కూడా మొదలుపెట్టాడట. ఈ సినిమాకు హీరోయిన్‌గా ముందు భాగ్యశ్రీ భోర్సేను అనుకున్నారు. తర్వాత ఆ ప్లేస్‌లో గ్లామరస్ బ్యూటీ 'కాయదు లోహర్'ను తీసుకుంటున్నట్టు వినిపిస్తోం



ది.సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై సూర్య దేవర నాగవంశీ ఈ సినిమాని నిర్మిస్తున్నాడు. మరి ఈ సినిమా ఏరేంజ్‌లో విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

# స్పిరిట్‌లోకి తమిళ హీరో?

ప్రభాస్ స్టార్ లైనప్‌లో భారీ అంచనాలున్న సినిమా 'స్పిరిట్'. సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో వస్తున్న సినిమా ఓ పవర్ ఫుల్ కాప్ స్టోరీ అంటున్నారు. అయితే, సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది? ఎప్పుడు రిలీజ్ కానుంది? అన్నది ఫ్యాన్స్‌కి ఇంకా సస్పెన్సే. ఈ ప్రాజెక్టు గురించి మరో క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ప్రాజెక్టులో స్పెషల్ రోల్‌ను డిజైన్ చేస్తున్నారని, ఆ పాత్రను తమిళ హీరోతో చేయించే ఆలోచనలో మేకర్స్ ఉన్నారట. మరి ఆ తమిళ హీరో ఎవరనేది చూడాలి. ఇక ఈ మూవీలో త్రిప్తి దిమ్రిని తీసుకున్న విషయం




తెలిసిందే. కాగా మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్‌తో సందీప్‌రెడ్డి మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా పూర్తి చేశాడు. టి-సిరీస్ మరియు భద్రకాళి పిక్చర్స్ భారీస్థాయిలో నిర్మిస్తోన్న ఈ ప్రాజెక్టు.. సందీప్‌రెడ్డి వంగా నుంచి ఖాయంగా మరో వెరైటీ సినిమా అన్న అంచనాలున్నాయి.

# అప్పుడే చెప్పలేనంటున్న విజయ్



కోలీవుడ్ అగ్రకథానాయకుడు విజయ్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'జన నాయగన్'. ఇది ఆయన చివరి సినిమా అని.. ఈ చిత్రం తర్వాత పూర్తిగా రాజకీయాల్లో బిజీ అవుతారన్న ప్రచారం జరుగుతోంది. ఇదే ప్రశ్న విజయ్‌ను నటి మమితా బైజు ఓ సందర్భంలో అడిగినట్లు తెలిపారు. దానికి ఆయన ఆసక్తికర సమాధానమిచ్చారన్నారు. అలాగే 'జన నాయగన్'లో ఆయనతో కలిసి నటించడంపైనా మాట్లాడారు. "జన నాయగన్' షూటింగ్ సమయంలో ఇదే మీ చివరి సినిమానా? అని విజయ్‌ని అడిగా. 'ఆ విషయం ఇప్పుడే చెప్పలేను. అది 2026 ఎన్నికలపై ఆధారపడి ఉంటుంది' అని అన్నారు. సినిమా షూటింగ్ అంతా సరదాగా గడిచింది. చిత్రీకరణ చివరి రోజు నాతోపాటు అందరూ ఎమోషన్ అయ్యారు. విజయ్ కూడా భావోద్వేగానికి గురయ్యారు.అందుకే టీమ్‌తో కలిసి ఫొటోలు కూడా దిగలేకపోయారు' అని మమితా చెప్పారు. ఇందులో తన పాత్ర గురించి మాత్రం ఇప్పుడే చెప్పనని స్క్రీన్‌పై చూడాలని ఆమె కోరారు. హెచ్.వినోద్ దర్శకత్వంలో విజయ్ నటిస్తోన్న 'జన నాయగన్' వచ్చే ఏడాది జనవరి 9న ప్రేక్షకుల ముందుకురానుంది.

ఈ సినిమా ప్రారం భించనప్పటి నుంచి ఇది విజయ్ లాస్ట్ మూవీ అని ప్రచారం సాగడంతో దీనిపై ఆసక్తి నెలకొంది. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా సిద్ధమవుతోన్న సినిమాలో పూజా హెగ్డే కథానాయిక. విజయ్ పుట్టినరోజు సందర్భంగా 'ది ఫస్ట్ రోర్' అంటూ విడుదల చేసిన వీడియోకు మంచి స్పందన వచ్చింది. ఇందులో విజయ్ పోలీస్ లుక్‌లో పవర్ఫుల్‌గా కనిపించారు.

# ఇంటర్వెల్ సీక్వెన్స్.. గూస్‌బంప్సేనట

ప్రశాంత్ నీల్-ఎన్టీఆర్ కాంబోలో రాబోతున్న డ్రాగన్ సినిమాపై రోజుకొక రూమర్ వినిపిస్తోంది. లేటెస్ట్ బజ్ ప్రకారం, సినిమా ఇంటర్వెల్ సీక్వెన్స్ అదిరిపోతోందట. మార్షల్ ఆర్ట్స్ నేపథ్యంలో యాక్షన్ సీక్వెన్స్ ఉంటుందని..ఎన్టీఆర్ కెరీర్‌లోనే ఈ సీక్వెన్స్ హైలెట్ కానుందన్న టాక్ వినిపిస్తోంది. 'డ్రాగన్'సినిమాని ఎన్టీఆర్ కెరీర్‌లోనే అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా చేస్తానని ఇప్పటికే ప్రశాంత్ నీల్ ప్రామిస్ కూడా చేసేశాడు. అందుకే, సినిమా స్క్రిప్ట్ కోసం ప్రశాంత్ నీల్ చాలా టైమ్ తీసుకున్నాడు కూడా. ఇప్పటివరకూ ప్రశాంత్ నీల్ తీసిన అన్ని సినిమాల్లోకల్లా బెస్ట్‌సినిమా ఇదేఅవుతుందన్న అంచనాలూ లేకపోలేదు. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి సినిమాని నిర్మిస్తున్నాయి. రవి బస్రూర్ సంగీత దర్శకుడు.

## తెరవెనుక లైఫే ఇష్టం

మాస్ పాటతో మురిపించేందుకు సిద్ధమంటోంది మాళవిక మోహనన్. ఈ మాట ఇతర కథానాయికలు చెప్పడం వేరు, మాళవిక చెప్పడం వేరు. సామాజిక మాధ్యమాల్లో ఆమె పంచుకునే ఫొటోలు కుర్రకారుని ఎంతగానో ఆకర్షిస్తుంటాయి. మోడలింగ్ రంగంనుంచి వచ్చిన ఈమె ఫ్యాషన్‌కి కేరాఫ్‌గా నిలుస్తోంది. ఘాటుఘాటుగా ఫొటోలకి పోజులిస్తూ ఊరిస్తుంటుంది. అలాంటి మాళవిక మాస్ పాటలో కనిపిస్తానంటే కుర్రకారు ఆత్రుతగా ఎదురు చూడకుండా ఉంటారా? ప్రభాస్‌తో కలిసి నటిస్తున్న 'రాజాసాబ్ సినిమాలోనే మాస్ పాటతో సందడి చేస్తానని ఇటీవల చెప్పిందీమె. అన్నట్టు ఈమెకి తెలుగులో ఇదే తొలి చిత్రం. అందంతో కట్టిపడేస్తున్న ఈమె అనుకోకుండానే కెమెరా ముందుకొచ్చిందట. తెరముందు కనిపించడం కంటే, నాకు తెరవెనక ప్రపంచమే ఇష్టమని... అన్నీ అనుకున్నట్టు జరిగి ఉంటే తాను దర్శకురాలినో లేదంటే ఛాయాగ్రాహకురాలినో అయ్యేదాన్నని చెబుతోంది. ఓ దశలో ఎడిటింగ్ విభాగంలోకి వెళ్లాలని కూడా అనుకుందట. ఈమె తండ్రి కెయు మోహనన్ ప్రముఖ ఛాయాగ్రాహకుడు. తండ్రి అడుగుజాడల్లో నడవాలనుకున్న మాళవికని, ఆమె అందమే కెమెరా ముందుకు తీసుకొచ్చింది.



# నేనూ ఓటీటీకి రెడీ

తాను కూడా ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమేనన్నారు అగ్ర కథానాయకుడు చిరంజీవి. తాజాగా జరిగిన 'కుబేర' సక్సెస్ మీట్‌లో తన స్పీచ్‌తో అందరినీ ఉత్సాహపరిచిన ఆయన.. నాగార్జునపై ప్రశంసల వర్షం కురిపించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. నాగ్ తనకు ఎన్నో విషయాల్లో స్ఫూర్తినిస్తుంటారని చెప్పారు. "నాగార్జున ఎన్నో విషయాల్లో నాలో స్ఫూర్తినింపుతుంటారు. ఆరోగ్యం, నడవడిక, ఆలోచనలు, స్థితప్రజ్ఞత.. ఇలా ఎన్నో విషయాలు ఆయనలో నాకు నచ్చుతాయి. ఏంజరిగినా ఎంతో ప్రశాంతంగా ఉంటాడు. నేను కూడా భవిష్యత్తులో ఏమైనా అవసరం వచ్చి ఓటీటీలో సినిమాలు చేయాల్సి వచ్చినా రెడీ.. దానికి ఇప్పటినుంచే మానసికంగా సిద్ధంగా ఉండాలి. ఈ విషయంలోనూ నాగార్జున తీసుకున్న నిర్ణయం నాకు స్ఫూర్తి. ఓకే అన్నాను కదా అని రేపు ఉదయాన్నే స్క్రిప్టు తీసుకొని వచ్చేయకండి" అంటూ సరదాగా చెప్పారు చిరంజీవి. ప్రస్తుతం ఈ కామెంట్స్ వైరల్‌గా మారాయి. త్వరలోనే ఆయన్ను ఓటీటీలో కూడా చూడొచ్చని అభిమానులు భావిస్తున్నారు. ఇప్పటికే సీనియర్ హీరోలంతా ఏదోరకంగా ఓటీటీ ప్రేక్షకులకు దగ్గరైన విషయం తెలిసిందే. పలు కార్యక్రమాలకు బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ ఆకట్టుకుంటున్నారు. వెంకటేశ్ 'రానా నాయుడు'తో అలరించారు. ఇక చిరు కూడా ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తున్నారని గతేడాది వార్తలు వచ్చాయి. ఓటీటీలో తెరకెక్కే ప్రాజెక్టుకు కథే బలం. అందుకే బలమైన కథ కోసం వెతుకుతున్నారని.. కొంతమంది రచయితలకు చిరంజీవి తన వయసుకు తగిన బలమైన కథ రాయాలని సూచించినట్టు కూడా అప్పట్లో వార్తలు వచ్చాయి. తాజాగా ఈ ఓటీటీ కామెంట్స్‌పై మరోసారి ఈ విషయం తెర పైకి వచ్చింది.